బాబును మళ్ళీ రప్పిద్దాం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 92 పేజీలు: 12 వెల: 6.50




జరుగు జగన్ జరుగు జగన్

జూన్ 4 నుంచి

ఖాళీ చెయ్యి కుర్చీ

బాబు సూపర్ 6

యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు/ నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి


స్కూలుకి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000

ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం

ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ప్రతి మహిళకి నెలకు రూ.1,500



సర్వజనుల సంక్షేమం కోసం

బాబును మళ్ళీ రప్పిద్దాం

Issued by Telugu Desam Party

02-5pg2exHMNWJQER.qxd:02-5pg2exHMNWJQER.qxd 01/01/01 8:22 AM Page 1





బుధవారం ధుబ్రిజిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ

# కీలక బాధ్యత కలెక్టర్లదే

>> డైన ఎన్నికల కోడ్ పరిమితులు అతిక్రమిస్తే చర్యలు తీసుకునే దిశలో ఎన్నికల అధికారులు వ్యవహరించాలన్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గంలోన 182 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించే బాధ్యత జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలదేనన్నారు. సున్నిత గ్రామాలుండే గ్రామాలపై దృష్టి పెట్టాలన్నారు. రీ పోలింగ్‌కు అవకాశం లేకుండా అత్యంత పటిష్టంగా చర్యలుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోను ఎన్నికల కోడ్‌ను రాజకీయ పక్షాలు అతిక్రమించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ ప్రతినిధులు రూ.50వేలకు మించి నగదు కలిగి ఉంటే వెంటనే జప్తుచేయాలన్నారు. ఈ విషయంలో వ్యాపారులు, సాధారణ పౌరులకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇందుకు రాష్ట్రమంతటా ఒకే విధానం అనుసరించేలా త్వరలోనే ప్రామాణిక నిర్వహణ పద్ధతి(ఎస్ఓపీ)ని అందుబాటులోకి తెస్తామని పునరుద్ఘాటించారు. గ్రామాల్లో ఓటర్లు ఆకర్షించే దిశలో జరిగే మద్యం, నగదు, ఇతర ఉచితాల పంపిణీపై నిఘా ఉండాలన్నారు.

# జగన్‌కు 'పొలిటికల్ హాలిడే'

>> యాక్ట ద్వారా జగన్ ప్రజల ఆస్తులు దోచేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. రేవు తాకట్టు పెట్టాలంటే తన దగ్గర పేపర్‌లు ఎక్కడివి అని ప్రశ్నించారు. ఒకడి మోచేతి కింద అంబలి తాగే బ్రతుకులు మనవి కావన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గంజాయి పండించే ఉన్మాదులను ఉక్కు పాదంతో అణచివేస్తానని హెచ్చరించారు. జోగేశ్వరరావును జనసేన పార్టీ అభ్యర్థిగా చూడండని పేర్కొన్నారు. ఆయన పని చేయకపోతే తన చొక్కా పట్టుకుని నిలదీయండని తాను సమాధానం చెబుతానని పేర్కొన్నారు. ద్రాక్షారామ దేవస్థానం నుండి భూములు పొంది కాపులకు కల్యాణ మండపం కడతానని రెండు దశాబ్దాలైనా కట్టకుండా ఎందుకు అన్యాయం చేశారో తోట ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాపు కులం పేరు చెప్పుకుని తోట త్రిమూర్తులు తన ఆస్తులు పెంచుకున్నారే తప్ప ఆ సామాజిక వర్గంకు చేసింది శూన్యమని విమర్శించారు. వేగుళ్ళ లీలా కృష్ణ మాట్లాడుతూ తమ కోరిక ప్రకారం గతంలో రైతు సమస్యలపై మండపేట నియోజకవర్గానికి పవన్ కల్యాణ్ రెండుసార్లు విచ్చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు అడిగిన వెంటనే మండపేట వారాహి విజయభేరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వేగుళ్ళ అజయ్ బాబు పవన్‌ను సత్కరించారు. వేదికపై మండపేట మున్సిపల్ మాజీ చైర్పర్సన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వి.సాయికుమార్‌బాబు, కొత్తపేట జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# పేదల పక్షాన ఉన్నా

>> ముఖ్యమంత్రులుగా అవకాశం ఇచ్చామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజవర్గల్లో సామాజిక నాయ్యం పాటిస్తు 100 స్థానాల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటిలను బరిలో నిలిపిందని గుర్తు చేసారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం వైఎస్సార్సీ ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలు నమ్మారని అందుకే తమకు పట్టం కట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీ పక్షాన నిలబడి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సిఎం జగన్ ప్రజలను కోరారు. ఏలూరు ప్రలకు అందుబాటులో ఉంటు అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే అళ్ల నాని, ఎంపి అభ్యర్థి కారుమూరి సునీల్‌లను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి సునీల్ యాదవ్, దెందులూరి ఎమ్మెల్యే కోట్టారు అబ్బాయిచౌదరి, నూజివీడు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్‌రావు, ఏలూరు నగర మేయర్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కన్ను

>> యలు వికలాంగులకు 6000 రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు అందజేస్తామని ప్రతి ఒక్క తల్లికి అమ్మఒడి అందజేస్తామని ఆయన అన్నారు.

రాక్షస పాలనను సాగనంపి సంక్షేమ పాలన ప్రజలు ఎన్నుకోవాలని తెలుగుదేశంపార్టీ ,జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించా లని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్సీ ఐదేళ్ల పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు మరికొద్ది రోజుల్లో స్వర్ణయుగం రానుందని అన్నారు.

సామాన్యులు మొదలుకొని వ్యాపారుల వరకు అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపాలని చీరాల నియోజకవర్గంలో ఎమ్ఎమ్ కొండయ్యని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదే విధంగా ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ని ప్రజలు ఆదరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పార్టీ నాయకులు పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రతలు

>> జిల్లాలో ఇప్పటి వరకు విజయవాడ. జగ్గయ్యపేట, నందిగామలో అత్యధిక ఉష్ణోగ్రతలు మే నెలలో నమోదవుతాయి. ఈ ఏడాది మే అడుగుపెట్టే సరికే ఈ మూడు ప్రాంతాల్లో సగటు ఉష్ణోగ్రత దగ్గర. దగ్గర 45.8 ఉంది. ఏప్రిల్‌లో 46 డిగ్రీలు నమోదు కావడమే అరుదనుకుంటే కర్నూలు జిల్లా జి. సింగవరంలో గరిష్ఠంగా 46.4 డిగ్రీలు, నంద్యాల జిల్లా గోస్పాడులో 46.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు, గుంటూరు. కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, భీమవరం, రాజమండ్రి నగరాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం 34 మండలాల్లో తీవ్ర వడగాలులు, 216 మండలాల్లో వడగాలులు వీచే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. 15 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. 67 మండలాల్లో తీవ్ర వడగాలులు, 83 మండలాల్లో వడగాలులు వీచాయి. ఎండలకు జనం ఇంట్లో ఉన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డీహైడ్రేషన్, విపరీత మైన తలపోటు, నిద్రలేమి. జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎసిలు, కూలర్లు కూడా ఉపశమనం ఇవ్వడంలేదని ప్రజలు అంటున్నారు.

# బుద్ధి చెప్పండి

>> కవర్గంలోని అన్నిమండలాలకు కాలువకు నీరందించాలలనే ఏర్పాటు చేశారు. అయితే నేడు బ్రహ్మంసాగర్‌కు నీటి నిల్వలు ఉంచడమే గగనంగా మారిందని, ఇక రైతాంగానికి ఏమి నీరందిస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ఒక్కటి కూడా నెరవేర్చుకోలేని స్థితిలో జగన్ ఉన్నారనని, బిజెపితో కుమ్మక్కై తనపై ఉన్న కేసులను నీరుగార్చేవిధంగా ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా అనే మాట లేకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఎపికి ప్రత్యేక హోదా వస్తుందని ఈ ప్రాంత నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రజలు గమనించాలని జిల్లాలోని రాజకీయ పరిణామాలు రాష్ట్రస్థాయిని శాసించేలా ఉన్నాయని ఇక్కడ ఓటమి జరిగితే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు.



బుధవారం పశ్చిమబెంగాల్‌లోని మాల్డా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సిఎం మమతా బెనర్జీ

# జనసేనకు నిరాశ

>> టిక్కెట్టు కేటాయించమని హైకోర్టుకు ఇసి తరపు న్యాయవాదులు వివరించారు. గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఇలా చేస్తామని ఎన్నికల కమిషన్ పేర్కొంది. దీంతో ఈ కేసును ముగిస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. ఇది కొంత వరకు జనసేనకు ఊరటను ఇచ్చినా మిగిలిన నియోజకవర్గాల్లోను గాజు గ్లాసును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించవద్దన్న అభ్యర్థనను హైకోర్టు త్రోసిపుచ్చడంతో నిరాశకు గురైంది.

## కేన్సర్ బాధితుడికి జాక్‌పాట్ లాటరీలో 10వేల కోట్లు !

**లావోస్,మే 1:** కేన్సర్‌తో బాధపడుతున్న ఓ వ్యక్తి జాక్‌పాట్ కొట్టేశాడు. లాటరీలో ఏకంగా రూ.10వేల కోట్లకు పైగా గెలుచుకున్నాడు. క్యాన్సర్‌తో పోరాడుతున్న ఓ వ్యక్తి అదృష్టం వరించింది. పవర్ బాల్ లాటరీ గేమ్‌లోభారీ జాక్‌పాట్‌ను సొంతం చేసుకున్నాడు. ఏకంగా 1.3 బిలియన్ డాలర్లను గెలుచుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. లావోస్‌కు చెందిన 46 ఏళ్ల చెంగ్‌సైఫాన్ కొన్నాళ్ల క్రితం అమెరికాకు వలస వచ్చారు. ఆయన కొన్నేళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఎనిమిదేళ్లుగా కీమోథెరపీ చేయించుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పవర్‌బాల్ లాటరీ చెంగ్ టిక్కెట్లు కొనుగోలు చేశారు. ఇటీవల నిర్వహించిన ఈ డ్రాలో ఒక్క టిక్కెట్ మొత్తం ఐదు నంబర్లు (22, 27, 44, 52,69)తో సరిపోలిందని .. దీని విలు 1.3 బిలియయన్ డాలర్లు (రూ. 10వేల 842కోట్లకు పైగా) అని లాటరీ నిర్వాహకులు వెల్లడించారు. టాక్స్ భాగంలో 422 మిలియన్లు తగ్గించి మిగిలిన మొత్తాన్ని అతనికి చెల్లిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 02-05-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
నవమి రా. 1.54, ధనిష్ఠ రా. 1.48,
వర్జ్యం ఉ.6.56-8.27
దు.ఉ.10.05-10.26, మ.3.12-4.03
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యుల సలహాలు తీసుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా చివరికి విజయం సాధిస్తారు. స్వల్ప ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** కుటుంబ సభ్యుల సహాయం అందుకుంటారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** ఋణ వత్తిడులు తొలగి ప్రశాంతత పొందుతారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**సింహం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**కన్య :**కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**తుల :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. తగాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి.

**మకరం :** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పనులలో జాప్యం జరిగినా విజయం సాధిస్తారు.

**కుంభం :** బంధువుల ద్వారా శుభవార్తలు వింటారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితాన్ని సాధిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 479594
2nd Prize Rs.7000/- 74700
3rd Prize Rs.3500/-
05269 29311 50228 62890 68129
69567 78549 88617 91071 94454
4th Prize Rs.200/-
0076 0163 0282 2468 3238 4096 5661
5790 8826 9183
5th Prize Rs.100/-
1390 1491 1801 2135 4281 5918 6329
7755 8570 9435
6th Prize Rs.50/-
0102 1941 3743 5303 6312 7532 9155
0218 2019 3829 5434 6317 7539 9156
0397 2129 3906 5445 6405 7582 9186
0636 2143 4013 5460 6420 7592 9209
1043 2149 4152 5469 6479 7826 9419
1126 2172 4283 5510 6552 8100 9527
1235 2218 4504 5629 6688 8118 9621
1371 2561 4517 5784 6800 8270 9689
1375 2936 4615 5844 6812 8727 9781
1410 2948 4728 5923 6867 8794 9934
1514 3088 4778 5933 7116 8893
1578 3202 4786 6044 7227 9051
1703 3258 4897 6070 7341 9086
1799 3523 4968 6087 7484 9113
1814 3618 5030 6183 7485 9147

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 154938
2nd Prize Rs.7000/- 11890
3rd Prize Rs.3500/-
10361 20590 37456 38788 44743
67527 69373 82019 82792 94748
4th Prize Rs.200/-
0945 2087 4042 4454 6375 6387 7074
7819 8385 8402
5th Prize Rs.100/-
0129 0820 2356 3410 5563 6311 6901
7350 8052 8582
6th Prize Rs.50/-
0007 1969 2984 4852 6575 7615 8827
0023 1988 3078 5512 6631 7652 9020
0267 2187 3272 5789 6774 7716 9109
0281 2227 3327 5880 7024 7887 9110
0333 2348 3381 5969 7039 7905 9203
0477 2371 3590 6002 7093 7945 9453
0638 2389 3605 6123 7109 8139 9529
0724 2441 3965 6224 7152 8387 9543
0900 2465 4091 6269 7197 8409 9960
1015 2535 4191 6291 7296 8434 9965
1069 2540 4238 6339 7344 8487
1113 2617 4243 6412 7497 8547
1447 2626 4711 6486 7532 8620
1851 2699 4784 6499 7603 8645
1934 2758 4848 6534 7607 8783

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 488371
2nd Prize Rs.7000/- 65961
3rd Prize Rs.3500/-
11126 23537 23735 36037 37274
51262 61822 63123 89141 98057
4th Prize Rs.200/-
0009 0980 2012 2993 4919 5824 6792
6886 7556 9821
5th Prize Rs.100/-
0018 2371 4503 4867 5843 6288 7421
8124 9902 9959
6th Prize Rs.50/-
0114 1493 3039 4556 6286 7514 8726
0163 1681 3114 4562 6345 7815 8849
0167 1716 3130 4580 6379 7874 9055
0227 1790 3257 4645 6518 7966 9092
0498 1966 3280 4819 6848 7978 9171
0507 2110 3407 4823 6859 8065 9306
0602 2174 3448 5279 6949 8090 9681
0621 2207 3630 5296 6985 8123 9735
0636 2269 3675 5373 7029 8131 9806
0795 2276 3898 5614 7081 8160 9936
1069 2386 4049 5743 7269 8328
1089 2653 4061 5812 7345 8330
1152 2656 4128 5905 7347 8570
1307 2679 4247 5947 7398 8623
1455 3007 4282 6115 7496 8659

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 825659
2nd Prize Rs.7000/- 50099
3rd Prize Rs.3500/-
13841 22902 30568 33336 37492
45062 71925 87338 93465 96201
4th Prize Rs.200/-
0147 0343 3810 4765 5064 6549 8619
9399 9862 9981
5th Prize Rs.100/-
0029 2499 2665 7236 7719 7767 8234
8664 8944 9357
6th Prize Rs.50/-
0115 1312 2769 3571 5228 7121 9332
0172 1373 2795 3611 5237 7131 9379
0242 1397 2836 3973 5249 7232 9485
0253 1441 2903 4231 5483 7276 9495
0340 1532 3117 4365 5548 7531 9513
0559 1553 3150 4377 5872 7609 9544
0589 1875 3177 4397 5909 7635 9652
0596 1876 3237 4436 6260 7759 9953
0665 1928 3271 4644 6434 7856 9954
0694 2032 3310 4660 6529 8365 9985
0695 2063 3332 4917 6544 8496
0697 2317 3425 5070 6636 8549
0761 2341 3440 5096 6711 8746
1072 2662 3501 5099 6881 9089
1131 2666 3525 5224 7056 9233

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 354716
2nd Prize Rs.7000/- 43720
3rd Prize Rs.3500/-
17349 24157 37672 52582 68012
71871 73235 81336 86280 99848
4th Prize Rs.200/-
2276 3550 4081 4374 5226 5512 5825
6201 6600 8771
5th Prize Rs.100/-
0061 0698 0836 1497 2076 3999 5046
5133 7332 7402
6th Prize Rs.50/-
0003 1068 2442 3678 5721 6858 8923
0055 1082 2457 3790 5765 7162 8957
0068 1260 2690 3868 5790 7472 8970
0076 1471 2870 4189 5813 7706 9083
0093 1489 2899 4313 5816 7824 9243
0171 1573 2911 4650 5947 7987 9391
0328 1855 3186 4807 6126 7989 9587
0561 1924 3213 4820 6232 8054 9692
0573 2073 3322 4839 6240 8069 9715
0605 2242 3409 5094 6244 8250 9733
0794 2245 3441 5444 6256 8365
0826 2302 3469 5543 6392 8405
0889 2369 3491 5656 6487 8443
0960 2392 3575 5677 6693 8592
0994 2399 3576 5713 6847 8607

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 948999
2nd Prize Rs.7000/- 18677
3rd Prize Rs.3500/-
03459 10576 41959 57276 58765
61975 74326 77245 79189 94104
4th Prize Rs.200/-
0205 1787 3961 4667 5985 6578 7297
8247 8252 8691
5th Prize Rs.100/-
2293 3307 3360 4258 4627 5519 7364
7601 8648 9089
6th Prize Rs.50/-
0076 1785 3364 4565 6972 7889 9071
0163 1987 3393 4605 7006 8109 9083
0417 1998 3565 4639 7013 8123 9123
0459 2054 3599 4722 7049 8179 9255
0869 2419 3654 4977 7095 8235 9266
0909 2456 3708 5178 7123 8305 9413
1036 2542 3776 5266 7310 8568 9550
1129 2561 3822 5498 7362 8604 9607
1291 2625 3860 5783 7434 8643 9791
1385 2823 3927 6097 7489 8680 9903
1413 2913 4014 6278 7605 8777
1443 2947 4209 6481 7681 8800
1639 2984 4392 6633 7682 8880
1695 3030 4448 6710 7754 8884
1746 3114 4547 6833 7789 9017

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 312523
2nd Prize Rs.7000/- 63623
3rd Prize Rs.3500/-
04523 12805 14919 24365 24899
32331 48627 59972 84301 98070
4th Prize Rs.200/-
0819 1518 1638 4205 4869 5134 5916
6583 7275 7724
5th Prize Rs.100/-
0387 0830 1457 1760 2018 5350 5792
6047 8501 8594
6th Prize Rs.50/-
0025 1622 3080 3998 5456 7308 8917
0077 1628 3190 4021 5555 7343 9033
0257 1781 3241 4164 5621 7505 9050
0329 1843 3279 4354 5624 7512 9062
0365 1969 3415 4393 5900 7639 9118
0488 2082 3557 4422 6200 7774 9337
0594 2293 3626 4548 6446 7928 9476
0657 2355 3641 4681 6751 8144 9542
0821 2505 3661 4730 6752 8250 9691
0879 2557 3704 4865 6760 8367 9944
0955 2885 3732 5178 7011 8408
1036 2887 3829 5181 7025 8585
1056 2985 3847 5242 7081 8680
1388 3048 3897 5364 7200 8742
1587 3050 3944 5432 7304 8782

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 761771
2nd Prize Rs.7000/- 89875
3rd Prize Rs.3500/-
06735 21863 26559 48419 52140
56682 58377 64819 76638 79307
4th Prize Rs.200/-
1454 2819 3516 3686 5081 6718 6891
7055 8637 9379
5th Prize Rs.100/-
0569 1264 1991 2007 3504 4707 6536
7345 8273 9120
6th Prize Rs.50/-
0419 1881 3404 4665 6119 7615 9230
0446 1905 3418 4808 6192 7725 9378
0709 2022 3534 4811 6262 7802 9383
0741 2073 3538 4882 6481 7839 9468
0758 2091 3565 4894 6494 7933 9687
0859 2275 3634 4975 6573 7967 9738
0884 2324 3645 5110 6635 8126 9789
0903 2494 3656 5196 6789 8195 9801
0910 2523 3870 5212 6911 8307 9825
1077 2538 3871 5250 7017 8420 9841
1289 2627 3973 5278 7049 8526
1298 2875 4205 5400 7185 8600
1313 3292 4210 6000 7291 8842
1407 3295 4346 6021 7339 8883
1432 3372 4489 6100 7370 9214

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 234918
2nd Prize Rs.7000/- 76519
3rd Prize Rs.3500/-
08385 14921 17288 21943 22897
29734 44065 69768 77242 82261
4th Prize Rs.200/-
0515 0712 1049 3464 5850 6236 7848
7938 7991 9046
5th Prize Rs.100/-
0334 1193 4706 5328 6065 6726 7148
7149 7707 9146
6th Prize Rs.50/-
0251 1554 2681 4145 6568 7742 9540
0285 1582 2749 4278 6594 7757 9573
0451 1643 2776 4400 6616 7871 9646
0484 1823 2880 4428 6754 8172 9776
0555 1825 2930 4500 6881 8271 9799
0614 1843 2965 4552 6883 8293 9869
0673 1977 3015 4585 6886 8364 9870
0699 1996 3300 4799 6947 8414 9906
0802 2020 3332 4955 7373 8639 9971
0943 2147 3533 5686 7384 8677 9972
0971 2326 3585 5923 7466 8908
1074 2436 3741 6153 7473 8949
1229 2464 3862 6186 7503 9357
1285 2657 3998 6448 7604 9472
1410 2662 4133 6511 7649 9492

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 338476
2nd Prize Rs.7000/- 49862
3rd Prize Rs.3500/-
20608 24780 27896 43252 48795
59031 65825 70313 70843 92408
4th Prize Rs.200/-
1881 2713 3638 3695 3872 5288 6289
6516 6965 9145
5th Prize Rs.100/-
2669 2922 4919 5700 5718 5982 6252
6332 6467 8249
6th Prize Rs.50/-
0061 1781 2996 4328 6100 7586 9152
0149 1837 3100 4355 6263 7649 9235
0221 1856 3216 4399 6358 7707 9336
0349 2004 3274 4888 6384 7797 9647
0680 2029 3598 4957 6537 7930 9705
0937 2177 3739 4985 6544 7992 9725
0944 2184 3756 5236 6554 8124 9804
0966 2223 3821 5360 6686 8296 9874
1049 2306 3825 5615 6697 8419 9890
1331 2502 4047 5653 6727 8438 9911
1368 2559 4100 5733 7243 8472
1502 2899 4146 5866 7250 8580
1508 2936 4189 5896 7331 8753
1557 2947 4202 6063 7467 8867
1652 2991 4309 6082 7533 9118

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:01/05/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 449989
2nd Prize Rs.7000/- 96483
3rd Prize Rs.3500/-
17490 28575 29805 36593 36870
46467 61362 72132 88447 97487
4th Prize Rs.200/-
0325 1344 1938 3824 3984 5711 6380
6606 6720 9710
5th Prize Rs.100/-
0791 1637 2351 2514 2633 3683 3686
5535 6679 7508
6th Prize Rs.50/-
0055 1853 2683 4175 5640 6856 8553
0336 1913 2883 4228 5751 6899 8630
0382 1983 2931 4241 5754 7016 8925
0525 2010 3027 4323 5825 7101 9186
0561 2068 3068 4343 5935 7286 9344
0684 2074 3086 4478 6157 7315 9391
0782 2204 3250 4484 6159 7392 9797
0875 2358 3366 4961 6175 7491 9807
0883 2376 3389 5045 6233 7649 9852
0898 2411 3577 5055 6510 8008 9981
1140 2500 3682 5091 6635 8240
1142 2520 3790 5116 6704 8448
1182 2551 3807 5130 6705 8454
1565 2595 4026 5244 6710 8462
1644 2599 4065 5451 6798 8481

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 761824
2nd Prize Rs.7000/- 18596
3rd Prize Rs.3500/-
11576 25976 29637 34888 47289
57483 73691 86705 94561 95739
4th Prize Rs.200/-
0492 0928 1836 1848 2464 3032 8568
8982 9555 9689
5th Prize Rs.100/-
0244 0314 5141 5227 6023 6291 6726
8628 9220 9875
6th Prize Rs.50/-
0008 1629 2799 4136 5507 7287 8527
0040 1663 2819 4408 5605 7362 8578
0136 1754 2928 4531 5663 7381 8586
0194 1817 2940 4645 5689 7513 8675
0461 1862 2941 4673 6076 7565 8685
0592 1881 3176 4801 6085 7849 8790
0626 1931 3793 4824 6434 8036 8891
0992 2155 3832 5000 6475 8065 9142
0999 2162 3840 5013 6670 8087 9804
1142 2399 3873 5047 6844 8136 9870
1299 2430 3912 5063 6879 8143
1358 2493 3976 5450 6940 8186
1379 2555 4000 5454 7005 8252
1413 2653 4037 5466 7202 8254
1503 2705 4054 5498 7272 8443

# దిశ ఎన్‌కౌంటర్ కేసు సిర్పూర్కర్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు స్టే

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ హత్యాచార ఘటన, అనంతరం జరిగిన నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ ఉదంతంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌ను తప్పుపడుతూ ఇందుకు కారకులైన పోలీసులతో పాటు వారికి సహకరించిన నాటి షాద్ నగర్ తహసీల్దార్‌పై చర్యలకు ఆదేశించిన జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు సింగిల్ బెంచ్ బుధవారం స్టే విధించింది. 2019 నవబంర్ 27వ తేదీ సాయ ంత్రం ఏడున్నర గంటల సమయంలో శంషాబాద్ టౌన్‌లో నివసించే వెటర్నరీ వైద్యురాలు దిశ గచ్చిబౌలి నుంచి ఓఆర్‌ఆర్ మీదుగా శంషాబాద్ సమీపంలో గల తొండు పల్లి చెక్‌పోస్టుకు వచ్చి అంతకు ముందు అక్కడ వున్న తన ద్విచక్ర వాహనాన్ని తీసుకునేందుకు వెళ్లగా ఒక పథకం ప్రకారం మహమ్మద్ ఆరిఫ్, జొల్లు శివ, జొల్లు న వీన్, చింతకుంట చెన్నకేశవులు అనే నలుగురు (వీరంతా లారీ డ్రైవర్ కం క్లీనర్లు) కిడ్నాప్ చేసి పక్కనే గల నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి సామూహికంగా అత్యా చారం చేసి, ఆనక హత్య చేయడం తెలిసిందే. అనంతరం హతురాలి శవాన్ని నలుగురు నిందితులు అంతకు ముందు తాము వెంట తెచ్చుకున్న లారీలో షాద్‌నగర్ స మీపంలోని చటాన్‌పల్లి వద్ద బ్రిడ్జి కింద పడవేసి పెట్రోల్ పోసి కాల్చి వేయడం విదితమే. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై అప్పట్లో వేటు పడింది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపగా దీనిపై వెంటనే రంగంలో దిగిన పోలీసులు నలుగురు నిందితులను 24 గంటల వ్యవధిలోనే వారి సొంత ఊరు మహబూబ్‌నగర్‌లో అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని తరువాత నలుగురు నిందితులను ఘటనా స్థలంలో విచారించేందుకు 2019 డిసెంబర్ ఆరవ తేదీన చటాన్‌పల్లిలో దిశను కాల్చి చంపిన స్థలానికి తీసుకువెళ్లగా అక్కడ నిందితులు పోలీసులతో గొడవకు దిగడం, ఆయుధాలను లాక్కుని దాడికి యత్నించడంతో వెంటనే తేరుకున్న పో లీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు నిందితులు అక్కడికక్కడే హతమయ్యారు. కాగా దిశ హత్యాచార ఘటన ఎంత సంచలనం రేపిందో ఈ ఘాతుకా నికి పాల్పడ్డ నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ అంతకు మించిన సంచలనం రేపింది. అప్పట్లో ఈ ఎన్‌కౌంటర్ దేశ వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా నిలిచింది. అప్పట్లో సైబ రాబాద్ కమిషనర్‌గా ప్రస్తుత ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వున్నారు. అప్పట్లో సజ్జన్నార్ సహా పోలీసుల ఫోటోలకు ప్రజలు పూలు వేసి, పాలాభిషేకం చేశారు. కాగా ఈ ఎ న్‌కౌంటర్‌పై హక్కుల సంఘాలు కోర్టును ఆశ్రయించడంతో దీనిపై విచారించేందుకు ప్రభుత్వం సుప్రీం కోర్టు రిటైర్డు జస్టిస్ సిర్పూర్కర్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసింది.

# కూటమి మేనిఫెస్టో

>> వైఎస్సార్సీ ప్రభుత్వం అనవసర ఖర్చులను పెట్టిందన్నారు. ఉదాహరణకు అక్కరలేని అడ్వైజర్లు ఎంతో మంది ఉన్నారన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే ఇలాంటి వేస్ట్ ఖర్చులను తగ్గించి ఇలాంటి అడ్వైజర్లను తొలగిస్తామన్నారు. రెవెన్యూ రేషియో చాలా తక్కువగా ఉందని, జగన్‌రరెడ్డి జె గ్యాంగ్ దోపిడీతో ట్యాక్స్ రెవెన్యూ అంతా తగ్గిపోయిందన్నారు.. దాన్ని దారిలోకి తీసుకొస్తామని యనమల తెలిపారు. ఓన్ ట్యాక్స్ రెవెన్యూ కూడ పెద్దగా లేదన్నారు. ట్యాక్స్ జిఎస్డీపి రేసియోలో ఎపి ప్రభుత్వం చాలా తక్కువ స్థాయిలో ఉందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ట్యాక్స్‌లు పెంచకుండా, ఓన్ ట్యాక్స్ రెవెన్యూ పెంచుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

టిడిపి ప్రభుత్వంలో ఎకనామిక్ గ్రోత్ రేట్ డబుల్ డిజిట్‌లో ఉంటే. వైకాపా దాన్ని సింగిల్ డిజిట్‌కు తెచ్చిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ డబుల్ డిజిట్‌కు జిఎస్డీపిని తీసుకొస్తామన్నారు.. సంక్షేమంతోపాటు అభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని కూటమి మేనిఫెస్టోను తయారు చేసిందన్నారు. కూటమి మేనిఫెస్టోతోనే అన్నివర్గాలకు మేలు జరుగుతుందని యనమల పేర్కొన్నారు.

# వాజ్‌పేయ్ హయాంలోనే రిజర్వేషన్లు తీయడానికి ప్లాన్

**రాజ్యాంగం మార్చేందుకు 2000లోనే బిజెపి కుట్ర మొదలైంది**

**2002లోనే జస్టిస్ వెంకటాచలమయ్య కమిషన్ నివేదిక ఇచ్చింది**

**బిజెపి ఆలోచనలను బయటపెట్టిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే1:** అబద్దాల యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ మోడీ, రిజిస్ట్రార్ అమిత్‌షా అంటూ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆర్‌ఎస్‌ఎస్ మూల సిద్దాంతమని, ఆ సిద్దాంతాలను అమలు చేయడానికే బిజెపిని ఏర్పాటు చేశారని అన్నారు. కోరుట్ల కాంగ్రెస్ సభలో సంచలన వ్యాఖ్యలు చేసిన అనంతరం హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి బిజెపి కుట్రలను బయటపెట్టారు. కేంద్రం చేస్తున్న దాడులను మీరందరూ చూశారని, ఆర్‌ఎస్‌ఎస్ మూల సిద్దాంతాలపై నిర్దిష్టమైన ఆరోపణ చేస్తున్నానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనేదే బిజెపి అజెండానని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల రద్దుపై చర్చ జరగకుండా బిజెపి శాయశక్తులా ప్రయత్నించిందని తెలిపారు. రిజర్వేషన్ల రద్దుపై చర్చించినందుకే తనపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. గాంధీభవన్‌కు వచ్చి కాంగ్రెస్ నేతలకు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. మోదీ, అమిత్‌షా పోలీసులతో నను బెదరించాలని చూస్తే అది జరగదు, అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలని సిఎం హెచ్చరించారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కెఆర్ నారాయణన్ ప్రసంగించారని, రాష్ట్రపతి ప్రసంగ సారాంశంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రిజర్వేషన్ల రద్దు గురించి ఆధారాలతో సహా నేను వాదిస్తున్నాని అన్నారు. తమ వాదనలపై సరైన వివరణ ఇచ్చుకోవాల్సిన బాధ్యత మోదీ, అమిత్‌షాకు ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సిబిఐ, ఢిల్లీ పోలీసులను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. బిజెపి కుట్రను తిప్పి కొట్టడానికి తాను కచ్చితంగా పోరాడుతానని హెచ్చరించారు. రిజర్వేషన్ల అంశంపై గతంలో మీ మంత్రులు చేసిన వ్యాఖ్యలు చూడకుండా మాట్లాడుతున్నారని ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలను తప్పుపట్టారు. నాటి ప్రధాని వాజ్‌పేయ్ హయాంలోనే రిజర్వేషన్లు తీయడానికి ప్లాన్ జరిగిందని, 2024 ఎన్నికల్లో మీ సీక్రెట్ అజెండాను నేను బయట పెట్టానని, రాజ్యాంగాన్ని మార్చేందుకు 2000 సంవత్సరంలో వాజ్‌పేయి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారంటూ అప్పటి గెజిట్ కాపీని మీడియాకు విడుదల చేశారు.

మీ ముందు లొంగిపోతానని ఈ ఢిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ సిఎంగా రిజర్వేషన్లను కాపాడాలని, నాకు ఇచ్చిన హోదా దళిత, గిరిజన, బీసఈ3లు ఇచ్చిందే, వారి కోసం కొట్లాడుతానన్నారు. రాజ్యాంగంపై సమీక్షించాలని వాజ్‌పేయి ప్రభుత్వం గెజిట్ ఇచ్చారని, రాజ్యాంగాన్ని మార్చడానికి జస్టిస్ వెంకటాచలమయ్య కమిషన్‌ను వేశారని వివరించారు. రాజ్యాంగాన్ని ఏ విధంగా సవరించాలని 2002లో వెంకటాచలమయ్య కమిషన్ స్పష్టమైన నివేదిక ఇచ్చిందని, అయితే 2002లో ఇచ్చిన నివేదిక అందుబాటులో లేదని, దానిని సీక్రెట్‌గా పెట్టారని పేర్కొన్నారు. బిజెపిని తిరస్కరించి 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో రాజ్యాంగాన్ని మార్చే అవకాశం బిజెపికి లేకుండా పోయిందని, రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. ఆర్‌ఆర్‌ఎస్ సిద్దాంతకర్త ఎన్జీ వైద్యం 2015లో రిజర్వేషన్లు అవసరం లేదని, క్యాస్ట్ పరమైన రిజర్వేషన్లు రద్దు చేయాలని రాశారని పేర్కొన్నారని గుర్తు చేశారు. దళితులకు సమానత్వం, హక్కులు లేని హిందూ సమాజం మేలని మాధవ్ సదాశివ్ గోల్వాల్కర్ రాశారని వివరించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 92 పేజీలు: 12 వెల: 6.50

నిజాలు త్వరలో తెలుస్తాయి: ప్రజ్వల్ రేవణ్ణ


ఢిల్లీలో 100 స్కూళ్లకు బాంబు బెదిరింపులు



సర్వజనుల సంక్షేమం కోసం
బాబును మళ్లీ రప్పిద్దాం

Issued by Telugu Desam Party

## ప్రజల ఆస్తులపై జగన్ కన్ను



బుధవారం చీరాల ప్రజాగళంలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

### జగన్ పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ కరవు

### టిడిపి సర్కార్ చేనేతలను ఆదుకుంటుంది

### చీరాల 'ప్రజాగళం' సభలో చంద్రబాబు

**చీరాల ,మే 1,ప్రభాతవార్త :** ప్రజల ఆస్తులపై జగన్ ప్రభుత్వం కన్ను వేసిందని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజలను మోసం చేస్తుదని జగన్ ప్రభుత్వం ఉచ్చుల్లో ప్రజలు పడవద్దని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. చీరాలలో జరిగిన ప్రజాగళంలో ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులను లాగేసుకునే పనిలో జగన్ ప్రభుత్వం ఉందని జగన్ ప్రభుత్వంలో ప్రజలకే రక్షణ లేదు అనుకుంటే వారి ఆస్తులకు కూడా రక్షణ లేదని ప్రజల ఆస్తులపై కన్నేసి కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి అని ఇటువంటి నాయకుడిని మనం ఇంటికి పంపించాలని దానికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. మన ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వం అధికారంలోకివస్తే పెన్షన్ 4000 రూపా >>2

# పేదల పక్షాన ఉన్నా

- మరో రెండు వారాల్లోనే కురుక్షేత్రం
- పేదల కోసం మాట్లాడుతుంటే పెత్తందారులకు కోపం వస్తోంది
- ఏలూరు బహిరంగ సభలో సిఎం జగన్

**ప్రభాతవార్త-ఏలూరు:** మరో రెండు వారాల్లో కురుక్షేత్రం జరుగుతుంది. ఎన్నికల్లో ఎమ్మెల్యేలు ఎంపీలకు ఎన్నుకునేందకు జరుగుతున్న యుద్ధం కాదు.ఇది మీ ఇంటి పెదవాడి భవిష్యత్ నిర్ణయించేది అని గుర్తుపెట్టుకోండి మీ జగనన్నకు ఓటు ఓటేస్తే ప్రసుత్తం ఉన్న పథకాలన్నీ కొనసాగిస్తూ మరో రెండు అడుగులు ముందుకు వేస్తాం.అదే చంద్రబాబుకు ఓటు వేస్తే నేను అమలు చేస్తున్న పథకాలన్నీ ముగింపు పలుకుతారు.పేదల కోసం మాట్లాడుతుంటే పెత్తందారీ అయిన చంద్రబాబుకు,దత్తపుత్రుడికి, వదినమ్మకు బాధగా ఉండి తట్టుకోలేకపోతున్నారు.ఈ రోజు జరుగుతుంది కులాల మధ్య క్లాస్ వార్ యుద్ధం చేస్తున్నారు.ఈ యుద్ధంలో పేదలు ఒక వైపు ఉంటే పెత్తందారులు ఒక వైపు వుండి యుద్ధం చేస్తున్నారు.ఈ యుద్ధంలో జగన్ పేదల పక్షం అని తలెత్తుకుని చెబుతున్నానంటూ సిఎం జగన్ మెహనరెడ్డి ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏలూరు నగరంలో ఫైర్‌స్టేషన్ సెంటర్లో ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 1.44కోట్ల మందికి తెల్ల కార్డులు ఉన్నాయని వీరందరికీ వైఎస్సార్సీ ప్రభుత్వం సంక్షేమ పథకాలుఅందిస్తున్నామన్నారు. వార్షిక ఆదాయం రూ.5లక్షల ఉన్నవారికి ఆరోగ్యశ్రీ వర్తింపచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 95శాతం మందికి అరోగ్యశ్రీ కార్డులు అందజేసామన్నారు.జగనన్న విద్యాదీవేన, వసతి దీవెన.అమ్మఒడి పథకం కింద 45లక్షల మందికి ప్రతి ఏడాది చదువుకు సోమ్ములు అందజేస్తున్నామన్నారు.రాష్ట్రంలో 1.05కోట్ల మందికి పోదుపు సంఘాల్లోఉన్నారని వీరందరికి ఆర్థికపరిపుష్టికి రుణాలు అందిసున్నామన్నారు. రాష్ట్రంలో 55లక్షల మంది రైతులకు రైతుభరోసా అందించామని అంతేకాకుండా ప్రభుత్వమే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి గిట్టుబాటుధర అందించడంతో పాలు పగటిపూట తొమ్మిది గంటల పాటు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో 31లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేశామని వీరిలో 22 లక్షల మంది ఇప్పటికి ఇల్లు నిర్మించుకోన్నారు.

రాష్ట్రంలో కోటి మందికి పైగా అక్క చెల్లమ్మలకు చేయూత,కాపు నేస్తం పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నామన్నారు. వీరందరూ పేదలు జాబితాలోకి రారా అంటూ తాను చంద్రబాబును ప్రశ్నిస్తున్నానన్నారు.రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ జరగని చూడని విధంగా గ త 59 నెలల్లో వైఎస్సార్సీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అములు చేసిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేసి నాడు-నేడు కింద ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఇంగ్లీష్ మీడియం బొధన ప్రారంభించి సిబిఎస్‌సి సిలబస్ ప్రవేశనపెట్టివిద్యార్థులకు ఉత్తమమైన విద్యాబోధన అందిస్తూ వారి భవిష్యత్‌కు బంగారుబాటలు వేసామన్నారు.చిన్న వ్యాపారస్తులను చేయి పట్టుకోని అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని అన్నారు.2.31లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని.వీరులో 80శాతం పైబడి ఎస్‌సి, ఎస్‌టి,బిసి,మైనారిటిలు ఉన్నారనే విషయం ప్రజలు గమనించాలని అన్నారు. 68శాతం మంత్రివర్గంలో ఎస్‌సి, బిసి, ఎస్‌టి. మైనారిటిలకు అవకాశంకల్పించామని వీరిలో ఐదుగురుకి ఉప >>2




బుధవారం ఏలూరు బహిరంగసభలో మాట్లాడుతున్న సిఎం జగన్

# ఇక జగన్‌కు 'పొలిటికల్ హాలిడే'

### గోదావరి జిల్లాల్లో కూటమిదే హవా

### అన్ని సామాజిక వర్గాలకు తగిన న్యాయం

### టైటిల్ డీడ్ చట్టం కూటమి ప్రభుత్వం రాగానే రద్దు: పవన్



బుధవరాం మండపేటలో మాట్లాడుతున్న పవన్

**_ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 1, ప్రభాతవార్త :** జగన్ రెడ్డి రాజకీయ జీవితానికి ప్రజలు హాలిడే ప్రకటించాలని జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కోనసీమ రైతాంగం గిట్టుబాటు ధర రాక కన్నీరు మున్నిరై పంట విరామం ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ఈ ప్రభుత్వం రైతులను ఆదుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. ఇందుకు ప్రతిగా రైతాంగం, ప్రజలు, కార్మిక కర్షక వర్గాలు ఏకమై జగన్‌కు పొలిటికల్ హాలిడే (రాజకీయ విరామం ) ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భారీ ఓటమిని జగన్ చవి చూసేలా ప్రజలు వజ్రాయుధంగా మారాలని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాలోని అన్ని స్థానాల్లో కూటమి హవా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మేడే సందర్భంగా కార్మిక కర్షక వర్గాని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. మండపేట కల్వపువ్వు సెంటర్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జరిగిన వారాహి విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సభలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ, కూటమి పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, కొత్త పేట రామచంద్రపురం టిడిపి అభ్యర్థులు బండారు సత్యానందరావు, వాసంశెట్టి సుభాష్, అనపర్తి బిజెపి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గంజాయికి గిట్టుబాటు ధర ఉందని ధాన్యంకు లేదని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తానేమి సరదాకి టిడిపితో జత కట్టలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసమే జత కట్టానని పేర్కొన్నారు. ప్రకృతి వనరులను దోచేయాలని చూస్తే వారిని పాతాళానికి తొక్కేస్తానని హెచ్చరించారు.

జగన్ రాజ్యం ఇసుక దోపిడీకి అన్ని శాఖలు సహకరిస్తున్నాయని ఆరోపించారు. బీసీలపై కేసులు పెడితే అది పవన్ కల్యాణ్‌పై చేసినట్టే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బాగుండాలని పేర్కొన్నారు. అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. యువత భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మండపేట జనసేనదేనని చెప్పడానికే తాను మండపేట వచ్చానని పేర్కొన్నారు. జోగేశ్వర రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, లాండ్ గ్రాబింగ్ >>2



## గాజుగ్లాసు గుర్తుపై జనసేనకు నిరాశ

### కేసు విచారణను ముగించిన హైకోర్టు

**విజయవాడ,మే1, ప్రభాతవార్తప్రతినిధి:** గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టును ఆశ్రయించిన జనసేనకు నిరాశ ఎదురైంది.ఈ కేసు విచారణను ముగిస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. జనసేన పార్టీకి ఎన్నికల సంఘం గాజు గ్లాసు గుర్తును కామన్ సింబల్‌గాకేటాయించింది.ఈ సింబల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఫ్రీసింబల్‌గా ప్రకటించడంతో జనసేన పోటీ చేయని నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులకు ఈగుర్తును కేటాయించింది. దీంతో ఆపార్టీ మంగళవారం హైకోర్టును ఆశ్రయిం చింది. దీనిపై 24గంటల్లో నివేదికను ఇస్తామని ఎన్నికల కమిషన్ హైకోర్టుకు తెలిపింది.దాంతో హైకోర్టు విచారణను నేటికి వాయిదా వేసింది. నేటివిచారణ ఎన్నికలకమీషన్ తరపున న్యాయ వాదులు జనసేన కాకినాడ, మచిలీపట్టణం పార్లమెంటుస్థానాలకు పోటీ చేస్తోందని వివరిం చారు.ఈపార్లమెంటు స్థానాల పరిధిలోని అసెంబ్లీ సిగ్మెంటలోని ఇతర అభ్యర్థులకు గాజు గ్లాసు >>2

# ఎన్నికల నిర్వహణలో కీలక బాధ్యత కలెక్టర్లదే

### ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులు, 85ఏళ్ల దాటిన వృద్ధులు.దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించిన దృష్ట్యా వారిని రాజకీయ నాయకులు,ఇతరులు ప్రభావితం చేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇంటి వద్ద సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటు వేసే అంశానికి సంబంధించి ఎవ్వరైనా సంబంధిత విధులతో సంబంధంలేని వారు గుత్తకోయగా ఓట్లు సేకరించేందుకు ప్రయత్నించిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించి అనేక సాంకేతికంశాలపై, ఓటు వేసే విధానంపై దృష్టి పెట్టామన్నారు,తాము తరచు ప్రస్తావిస్తున్నట్లు గ్రామాల్లో శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగించే శక్తులు, అనుమానితులను, గతంలో కేసులు ఉన్నవారిని బైండ్ చేస్తున్నామన్నారు.ఆ దిశలో పోలీసులకు ఆదేశాలు ఉన్నాయన్నారు.

క్షేత్రస్థాయి నుంచి ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బంది ఏర్పాట్లు ఉండాలని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా రాష్ట్రంలోని అన్ని స్థాయిల ఎలక్షన్ ఆఫీసర్లు, సిబ్బందిని ఆదేశిస్తూ ఉత్తర్వులు పంపామన్నారు. ఆయా రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలు,కార్యాలయాల నిర్వహణపై సమగ్ర సమాచారం ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సున్నిత పరిస్థితులుండే అవకాశాలు ఉంటుంది కాబట్టి ఆ దిశలో పకడ్బంది చర్యలుండాలన్నారు. స్థానిక సంస్థల చట్టాలను అనుసరించి వీటిని అనుమతులున్నాయా?, ఎన్నికల ప్రచారం తదితం అంశాలకు సంబంధించి నిబంధనావళిని అనుసరించి అనుమతి ఉన్నది లేని తెలుసుకోవాలన్నారు. ఆయా నాయకులు ప్రచార కార్యక్రమాలు,ర్యాలీల సందర్భంలో వీడియో రికార్డింగ్, ఫోటోలు వంటి అంశాలు సేకరించాలన్నారు. ఎక్క >>2

## ప్రజామోద యోగ్యంగా కూటమి మేనిఫెస్టో

### పరిశ్రమలు, వ్యవసాయాభివృద్ధికి దోహదం: టిడిపి సీనియర్ నేత యనమల

**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి మేనిఫెస్టో ప్రజా ఆమోదయోగ్యంగా ఉందని ప్రజలే చెబుతున్నారని, కూటమి మేనిఫెస్టోపై వైస్సార్సీ తప్ప మిగిలిన రాజకీయ పార్టీన్నీ మెచ్చుకున్నాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.. బుధవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని వినాశనం చేసిందన్నారు. వినాశనం నుంచి ఉన్నత స్థితికి తీసుకెళ్లటానికి ప్రజా మేనిఫెస్టోను రూపొందించినట్టు తెలిపారు.

ఈ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికే రూ.14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, ఈ మేనిఫెస్టోను ఎలా అమలు చేస్తారన్న అనుమానాలు కొంత మంది వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దాన్ని నివృత్తి చేయటం కూటమి బాధ్యత అని అన్నారు... ఉన్న న్యాచరల్ రిసోర్సెస్‌ను ఉపయోగించుకుంటే ప్రభుత్వానికి చాలా ఆదాయం చేకూరుతుందని తెలిపారు. ఉన్న వనరులను వినియోగించుకుని ప్రైవేట్ పరం అవుతున్న ఆదాయన్ని ప్రభుత్వ ఖజానాకు మళ్లించటం ద్వారా ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నారు. దీంట్లో వైఎస్సార్సీ పూర్తిగా విఫలమైందని అన్నారు.. మైన్స్‌ను దుర్వినియోగం చేశారని, మద్యంలో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. పక్కదాని పడుతున్న సొమ్మును ప్రభుత్వానికి మళ్లిస్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుందన్నారు. డిబిటి ఇస్తున్నామి చెబుతూ >>2

# హంతకులకు బుద్ధి చెప్పండి



బుధవారం బద్వేలు సభలో మాట్లాడుతున్న షర్మిల

### అవినాష్‌ను ఓడించడమే నా లక్ష్యం

### మహిళలను చులకనగా చూస్తున్న సిఎం

### బద్వేల్ సభలో పిసిసి చీఫ్ షర్మిల

**బద్వేలు, మే 1 ప్రభాతవార్త :** ఈ ఎన్నికలలో వైఎస్. అవినాష్‌రెడ్డిని ఓడిందచమే లక్ష్యంగా పనిచేస్తానని పిసిసి అధ్యక్షురాలు, కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి షర్మిలా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బద్వేలులో బుధవారం నాలుగు రోడ్ల కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హంతకుడిగా ఉన్న అవినాష్‌రెడ్డిని వెనకేసుకుని అభ్యర్థిగా ప్రకటించడమే కాకుండా తనను గెలిపించాలని చెప్పడం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఎంతవరకు సమంజసమన్నారు.ఈ ఎన్నికలలో అవినాష్‌రెడ్డిపై పోరాటం చేస్తానని అతనిని ఓడించేందుకు ప్రతి గ్రామం, నియోజకవర్గం తిరిగి ప్రచారం చేస్తానని కడప అభ్యర్థిగా పోటీచేస్తున్న నేపథ్యంలో ప్రజల ఆదరణ ఉంటుందని కోరుకుంటున్నానన్నారు. ముద్దాయిగా ఉన్న అవినాష్‌రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా జగన్ ముఖ్యమంత్రి హోదాలో అడ్డుకుంటూ కాపాడుతున్నారని ఆరోపించారు. వివేకా హత్యకేసులో కోట్ల రూపాయలు చేతులు మారాయని, హంతకులను చట్టసభలకు ప్రజలు పంపవద్దని విజ్ఞప్తిచేశారు. వివేకానందరెడ్డిని హత్య చేసినట్లు పూర్తి ఆధారాలు ఉన్నప్పటికీ వ్యవస్థలను జగన్ తారుమారు చేసి పక్కదోవ పట్టించారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ రాష్ట్రాభివృద్ధికి ఎంత కృషిచేశారో తెలపాలన్నారు.

ఎక్కడ చూసినా అభివృద్ధి లేదని బ్రహ్మంసాగర్, సోమశిల ఎత్తిపోతల పథకాల ద్వారా నీరందించి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడతానని ఇచ్చిన హామీ ఏమైందన్నారు. ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి బ్రహ్మంసాగర్ ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలనే సంకల్పంతో కోట్ల రూపాయల నిధులు విడుదలచేసి నియోజ >>2



## 47°లకు చేరువలో ఉష్ణోగ్రతలు

### తీవ్రమైన వడగాడ్పులు

**విజయవాడ, మే 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రోజుకో రికార్డు సృష్టిస్తున్నాయి.మే నెల అడుగుపెట్టడంతో ఎండల తీవ్రత అధికమైంది. అనుహ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలో సగటు ఉష్ణోగ్రతలు దగ్గర,దగ్గర 47 డిగ్రీలకు చేరుకున్నాయి. నంద్యాల, కడప,అల్లూరి,ఎన్టీఆర్,కృష్ణాజిల్లాల్లో సగటు ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు స్థిరంగా ఉంటున్నాయి. విజయవాడలో నేడు అత్యధికంగా 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు సమాచారం. వేసవి తరుణంలో ఎన్టీఆర్ >>2

ఒక దేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ, పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే అది చీద దేశంగానే ఉంటుంది.

-రిచర్డ్ ఆల్డింగ్టన్

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

అందరూ శాఖాహారులే కానీ గంపకింద కోడి మాయమైనట్టు ఉంది రైతుల పరిస్థితి. వీరూ వారు అని తేడా లేకుండానే అందరు నాయకులు, రాజకీయ పార్టీలు అంతా రైతుల సంక్షేమం గురించి మాట్లాడేవారే. అధికారంలో ఉన్నవారైతే మరొక అడుగు ముందుకు వేసి తమది రైతుల ప్రభుత్వమేనని, రైతుల సంక్షేమమే తమధ్యేయమని కొందరు చెప్పుకుంటే మరికొందరు రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేస్తామని వాగ్దానాలు కురిపించేవారే. ఇప్పుడేకాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇదేమాట చెబుతున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా గ్రామాల్లో ఉండి రైతు కుటుంబాల్లో జన్మించి నాయకులుగా ఎదిగినవారు సైతం అలామాట్లాడి శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పదవుల్లోకి వచ్చిన తర్వాత రైతులను, గ్రామాలను విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్నికల ప్రణాళికల్లో కూడా రైతుల గురించి చేసే వాగ్దానాలు వింటుంటే, చూస్తుంటే అసలు రైతులకిక స్వర్గమేననిపిస్తున్నది. కానీ అధికారంలోకి రాగానే మరచిపోవడమో, మాటమార్చడమో ఆనవాయితీ అయింది. ఎన్నికల ముందు ఈ నాయకులు చెప్తున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలుసు. అంతేకాదు తాము వేదికలు ఎక్కి ఇస్తున్న హామీలు అధికారంలోకి వస్తే పూర్తిగా అమలు చేయలేమని నాయకులకు సైతం తెలుసు. ఎన్నికల్లో పరాజయం పాలై ప్రతిపక్షంలో కూర్చుంటే పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు తాము అధికారంలోకి వచ్చి ఉంటే రైతులకు ఎంతో చేసి ఉండేవారమని చెప్పుకునేందుకు ఇవి పనికి వస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు అదే తరహాలో ఉన్నాయి. మిగిలిన వాటి విషయం ఎలా ఉన్నా తెలంగాణలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందుకు సహకరించదని వారికి తెలియందికాదు. ఇప్పటికే అప్పుల ఊబిలో రాష్ట్రం కూరుకుపోయి జీతభత్యాలు ఇవ్వడానికి వెతుక్కోవలసిన పరిస్థితి. ఏది ఏమైనా ఆగస్టు పదిహేను నాటికి రుణమాఫీ కార్యక్రమం చేస్తామని ముఖ్యమంత్రి సభాముఖంగా ప్రకటిస్తున్నారు. కానీ రైతుల్లో నమ్మకం కలగకపోవడంతో స్థానిక దేవుళ్లపై ప్రమాణం చేసి సభా వేదిక నుంచి స్పష్టం చేస్తున్నారు. దీనిపై ప్రతిపక్షాలు, పాలకపక్షాల మధ్య వాదోపవాదాలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు జరుగుతున్నాయి. రైతులు మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఇప్పుడే కాదు గతంలో తమను ఎవరు ఎంతకాలం మోసం చేసినా రైతులు తమలో తాము కుమిలిపోవడం తప్ప నోరు విప్పరు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్లుగా భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాగా నష్టం కలిగించినవారిపై ఆగ్రహాంతెచుకుంటుంది. అలాంటివారిపై ప్రతీకార చర్యలు తీసుకోలేని నిస్సహాయక పరిస్థితి ఏర్పడితే మళ్లీ ఈ రోదనే శరణ్యం. దేశవ్యాప్తంగానే కాదు తెలుగు రాష్ట్రాల్లో కూడా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్నిఅయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కోవడానికి కొంతమేరకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే తుఫాన్‌లు, కరవులు, అకాలవర్షాల నష్టాలను కొంతవరకు మోయగలుగుతున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్నమోసాలను భరించలేకపోతున్నారు. అలాని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. విత్తనాల నుండి రైతుల కష్టాలు ఆరంభమవుతున్నాయి. నకిలీ, నాసిరకంతో మోసపోయి పెట్టిన పెట్టుబడి కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక లేక తమను మోసం చేసిన వారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని రైతులపై ఎన్నో కేసులు పెట్టారు. ఇటు పోలీసులు, దళారుల భయంతో నిస్సహాయక స్థితిలో మౌనవేదన గురవుతున్నారు. రబీ సీజన్ పూర్తయింది. రేపు మే 25 నుంచి రోహిణికార్తెతో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్నది. ఇప్పటికే రైతులు సాగు సమాయత్తమవుతున్నారు. ఇప్పుడు వారికి కావలసింది నాణ్యమైన విత్తనాలు. ప్రతియేడాది ఈ నాణ్యమైన విత్తనాల సరఫరాలో పాలకులు విఫలమవుతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ చట్టం ప్రయోగించడానికి వెనుకాడమని పాలకులు ఎన్ని మాటలు చెప్తున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈసారి కూడాతెలుగు రాష్ట్రాల్లో ఈ నకిలీ, నాసిరకం విత్తన వ్యాపారులు పెద్ద ఎత్తున వీటిని సరఫరా చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నాసిరకం విత్తనాలను నిల్వ చేసినట్లు చెప్తున్నారు. ప్రతి యేడాది భారీ ఎత్తున పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. కొందరిని జైళ్లకు కూడా పంపుతున్నారు. కానీ ఈ నకిలీ, నాసిరకం వ్యాపారం ఆగడంలేదు. ఇక సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇంకొక పక్క యేడాది పొడువునా కుటుంబానికి అయ్యే ఖర్చులను వ్యవసాయం మీదనే రాబట్టుకోవాలి. పిల్లల చదువులు, మందులు, పండుగలు తదితర ఖర్చులన్నీ వ్యవసాయం మీదనే ఆధారపడాల్సిందే. ఫలితంగా అధికశాతం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. క్రమంగా వ్యవసాయానికి దూరమయ్యేవారి సంఖ్య పెరిగిపోతున్నది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.



డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.

గోల్డ్‌స్మిత్



బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కాదు.

ఆండర్సన్

## ప్రజావాక్కు



### ఎన్నికల గుర్తు అయోమయానికి గురి

జరగబోయే శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు కేటాయించడం మూలంగా అమాయక ఓటర్లు అయోమయానికి గురయ్యే ప్రమాదముంది. 175 లో కేవలం 21 స్థానాల్లో మాత్రమే ఎన్నికల సంఘం ఆమోదం పొందిన జనసేన పార్టీ గాజుగ్లాసు గుర్తుపై పోటీ చేయడం విదితమే. తెలుగుదేశం, బిజెపితో కలిసి జనసేన కూటమిగా బరిలో నిలిచింది. మిగిలిన స్థానాల్లో అక్కడక్కడ గ్లాసు గుర్తు కేటాయించడం ఆయా ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులకు పడవలసిన ఓటు గ్లాసుకు పడడం మూలంగా భారీ నష్టం జరిగే ప్రమాదముంది. గతంలోఇటువంటి పొరపాటు మూలంగా విజయం సాధించవలసిన అభ్యర్థులు కొన్ని ఓట్ల తేడాతో అపజయం ఎరుగని విజేతలకూ తలరాతలు మార్చిన సంఘటనలు కోకొల్లలు. జరగబోవు ప్రమాదాన్ని ఎన్నికలసంఘం పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్ ఈవిఎమ్‌లలో జనసేన పోటీచేయని నియోజకవర్గాల్లో గ్లాసు గుర్తు తొలగించి ఓటర్ల అయోమయానికి తెరదించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### పెరుగుతున్న అసమానతలు

దేశంలో పేదరికం కంటే బలమైన ప్రమాదకరమైన సమస్య అసమానతల రూపంలో పొంచి ఉన్నది. దేశంలో ఒక శాతం జనాభా దగ్గర 40శాతం సంపద ఉన్నదన్న కఠోర వాస్తవం వెలుగుచూస్తుంది. అంతమాత్రమే కాదు దేశంలో ఒకశాతం జనాభా చేతిలో 22శాతం ఆదాయం పోగుపడడం విచారం కలిగించే అంశమేమరి. ప్రభుత్వం చెపుతున్న సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం ఏమి అయినట్టు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భారతదేశం ఆర్థికవృద్ధి కుంటుపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

### సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

చాలాచోట్ల రహదారులు దెబ్బతినడంతో వాహనాలు నడపడం కష్టతరమవుతోంది. అధికారులు మెయిన్ రోడ్లపైన చూపే శ్రద్ధ, కాలనీలు, బస్తీలపైన పెట్టకపోవడంతో రహదారులన్నీ అస్తవ్యస్తంగా తయారైనాయి. ఇటువంటి పరిస్థితుల్లో సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ఎంత ప్రమాదకరమో వాహనదారులు ఆలోచించాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడకూడదు.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళం

### రాజకీయాల్లో సినిమా హీరోలు

సినిమాల్లో నటించి కోట్లకు కోట్లు సంపాదిస్తారు. స్థిర, చరాస్తులు సమకూర్చుకుంటారు. సినిమాలు బోర్ కొట్టడం, సంపాదించినది చాలానుకోవడం వంటి కారణాలతో రాజకీయాల్లోకి వస్తున్నారు. తమకు అధికారదాహం, పదవీ వ్యామోహం వంటివి లేవనిపార్టీలు పెట్టేముందు హీరోలుచెబుతుంటారు. అయితే వారికి ఉన్నవే అవి ఇంకా చెప్పాలంటే రాజకీయ నాయకుల కన్న వీరికి అధికార దాహం, పదవీ వ్యామోహం ఎక్కువగా ఉంటాయి. వీరి కన్ను ముఖ్యమంత్రి పదవి మీదే ఉంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### చిట్‌ఫండ్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్ ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని, ప్రతినెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిటీదారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అదనపు రైళ్లను నడపాలి

భారతదేశంలోని రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థ అతిపెద్దది. నిత్యం వేలమందికిపైగా ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ప్రతిరోజు కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం రైల్వే వ్యవస్థకువస్తోంది. అయితే ఇప్పుడున్న అన్ని రైళ్లలో సాధారణ బోగీలు చాలా తక్కువగా ఉంటున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి వీటిసంఖ్యను కేంద్రప్రభుత్వం పెంచడంలేదు. అందువల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అమృత్ భారత్, వందే భారత్, నమో భారత్ రైళ్లు ఈ దశాబ్దం చివరి నాటికి ఆధునిక రైల్వే వ్యవస్థకు సింబల్‌గా మారుతుందని ప్రధాని చెప్పారు. ప్రయాణికుల రద్దీదృష్ట్యా ఇప్పుడున్నటువంటి రైళ్లను కూడా ఆధునీకరించి, అదనపు రైళ్లను నడపాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# దక్షిణాదిపై ఎవరిది పైచేయి?

**ఈ లోక్‌సభ ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల్లో మెజార్టీ లోక్‌సభ స్థానాలు ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం తర్వాతే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. అలాగే ఈ రాష్ట్రాలలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికం తగ్గటమే కాదు దేశ జీడీపీలో ఈ రాష్ట్రాల వాటానే అధికం. కాబట్టి దక్షిణాది ఒక రాజకీయ కేంద్రంగా మారిన తరుణంలో దక్షిణాదిలో బలపడాలని కాంగ్రెస్ బిజెపిలు ఆశిస్తున్నాయి. కాబట్టి జాతీయ పార్టీల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయి అనేది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.**



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికలలో దక్షిణాదిలో ఉన్న కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి లాంటి ఆరు రాష్ట్రాలలో ఉన్న 130 లోక్‌సభ స్థానాలలో తమ బలాన్ని పెంచుకోవాలని జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మరొకవైపు బలమైన ప్రాంతీయ పార్టీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలలో రాజకీయం భిన్నంగా కనిపిస్తుంది. కేరళ, కర్ణాటక, తెలంగాణ జాతీయ పార్టీలు అధికారంలో ఉంటేతమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలో మాత్రం ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాల నుండి జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీలే అత్యధిక లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాయి. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో దక్షిణాదిలో తమ బలాన్ని నిలుపుకోవడానికి ప్రాంతీయ పార్టీలు పూర్వవైభవాన్ని సాధించడానికి కాంగ్రెస్, బలం పెంచుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఎవరు పై చేయి సాధిస్తారనే చర్చ రాజకీయవర్గాలలో విస్తృతంగా జరుగుతుంది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత బలమైన పార్టీగా ఎదిగిన బిజెపి దక్షిణాది రాజకీయం కొరకుడు పడటం లేదనే చెప్పాలి. ఉత్తరాదిలో, పశ్చిమ రాష్ట్రాలలో, ఈశాన్య రాష్ట్రాలలో విస్తరించినంత వేగంగా బిజెపి దక్షిణాదిలో విస్తరించ లేకపోతుంది. 400 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాలనే లక్ష్యాన్ని బిజెపి చేరుకోవాలంటే బిజెపి దక్షిణాదిలో తన బలాన్నిపెంచుకోవాలి. దక్షిణాదిలో పాండిచ్చేరితో సహా ఆరు రాష్ట్రాలలో ఉన్న130లోక్‌సభ స్థానాలలో 2019 లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలు మాత్రమే బిజెపి గెలువగలిగింది. ఈ 29 లోక్‌సభ స్థానాలలో కూడా ఒక్క కర్ణాటక నుండే 25 లోక్‌సభ స్థానాలలో గెలిస్తే తెలంగాణ నుండి నాలుగు లోక్‌సభ స్థానాలలో మాత్రమే భారతీయ జనతాపార్టీ విజయం సాధించింది. మిగతా నాలుగు రాష్ట్రాలలో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలో బిజెపికి ప్రాతినిథ్యమే లేదు. తమిళనాడులో ఎన్డీయే కూటమి నుండి ఏఐడీఎంకె వైదొలిగినా టిఎంసి, పిఎంకె, ఎండిఎంకే, ఏఎంఎంకే, ఏడిఎంకే లాంటి స్థానిక పార్టీలతో పొత్తుపెట్టుకుని అన్నామలై నాయకత్వంలో ద్రవిడ పార్టీలకు దీటుగా బిజెపికూడా ఎదిగింది. కాబట్టి తమిళనాడులో బిజెపి కూటమి దక్షిణాదిలో పది లోక్‌సభ స్థానాలు వస్తాయని ఆ పార్టీ అంచనా వేస్తుంది. అలాగే కేరళలో కూడా బిజెపికి రెండు మూడు లోక్‌సభ స్థానాలలో గెలిచే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా బిజెపి లోక్‌సభ ఎన్నికలలో గెలుపు సాధించడం కోసం టిడిపితో పొత్తు పెట్టుకుని ముందుకు వెళుతుంది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి లోక్‌సభ స్థానాలను గెలవగలిగితే బిజెపికి దక్షిణాదిపై పట్టుచిక్కినట్లే కానీ కర్ణాటక శాసనభకు జరిగిన ఎన్నికలలో బిజెపి ఓడిపోవడం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈసారి బిజెపి తన బలాన్ని పెంచుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు వెళుతుంది. కాబట్టి కర్ణాటకలో బిజెపి తన పట్టు నిలబెట్టుకోవడానికి ఒక్క లింగ ఓట్ల కోసం జెడిఎస్‌తో పొత్తు, లింగాయత్ ఓట్లకోసం బివై విజయేంద్రను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి కర్ణాటకలో తన పట్టు నిలబెట్టుకునే ప్రయత్నాలు చేస్తుంది. కానీ



కేరళలో తమిళనాడులో బిజెపి తన బలాన్ని పెంచుకోవటం అంత ఆషామాషి విషయం కాదు. కర్ణాటకలో తన బలాన్ని నిలబెట్టుకోవడానికి జేడిఎస్‌తో ఆంధ్రప్రదేశ్ లోక్‌సభస్థానాలు గెలవడానికి టిడిపితో బిజెపి పొత్తుపెట్టుకుంది అలాగే తమిళనాడులో దరిదాపు ఏడు చిన్నపార్టీలతో పొత్తుపెట్టుకుని దక్షిణాదిలో తన బలాన్ని పెంచుకోవాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది. ఒకనాడు దక్షిణాది రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా బలమైన రాజకీయ కేంద్రాలుగా ఉండేవి. కానీ దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీ ఆవిర్భావం తర్వాత బిజెపి బలం పెంచుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని కోల్పోయిందనే చెప్పాలి. 2004, 2009లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దక్షిణాది రాష్ట్రాల బలమే కారణం. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి గెలిచిన లోక్‌సభ స్థానాలే కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చాయి అనే విషయాన్ని గమనించాలి. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా బలహీనపడిందని చెప్పాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కేవలం28లోక్‌సభ స్థానాలకు మాత్రమే విజయం సాధించింది. వీటిలో ఒక్క కేరళ నుండే 15 స్థానాలను కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. మరొక 8 స్థానాలలో తమిళనాడులో డిఎంకెతో పొత్తుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ గెలవగలిగింది. 25 లోక్‌సభ స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఒక్క లోక్‌సభ స్థానాన్నికూడా గెలవలేకపోయింది. అయితే కాంగ్రెస్‌పార్టీ కర్ణాటకలో తెలంగాణలో అధికారంలోకి రావడం వలన ఈసారి జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో తమబలాన్ని పెంచుకోగలమనికాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తుంది. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో గత లోక్‌సభ ఎన్నికలలో ఒకేఒక్క లోక్‌సభ స్థానాన్ని గెలిచింది. కానీఈ లోక్‌సభ ఎన్నికలలో మెజార్టీ లోక్‌సభ స్థానాలలో గెలిస్తే దక్షిణాదిలో కాంగ్రెస్ బలం ఖచ్చితంగా పెరుగుతుందనటంలో సందేహం లేదు. ఇక్కడ బిజెపికి కాంగ్రెస్‌కి స్పష్టమైన తేడా గమనించాలి. బిజెపి అధికారంలో ఉన్న గుజరాత్ లాంటి రాష్ట్రంలో 26లోక్‌సభ స్థానాలు ఉంటే అన్ని లోక్‌సభ స్థానాలలో విజయం సాధిస్తుంటే కాంగ్రెస్ పార్టీమాత్రం తాను అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఉన్న 28 లోక్‌సభ స్థానాలలో ఒకటి రెండు స్థానాలకు మాత్రమే పరిమితమైతే కాంగ్రెస్ పార్టీ బిజెపిపై ఎలా పైచేయిసాధిస్తుంది. కాంగ్రెస్ పార్టీ దక్షిణాదిలో పూర్వవైభవం సాధించాలంటే తాను అధికారంలో ఉన్న కర్ణాటకలో, తెలంగాణలో మెజార్టీ లోక్‌సభ స్థానాలలో గెలవడంతోపాటు కేరళలో తన పట్టుని నిలుపుకోవాలి. దక్షిణాదిలో ఉన్న ఆరు రాష్ట్రాలలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి లాంటి మూడు రాష్ట్రాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, డీఎంకే, ఎన్ఆర్ కాంగ్రెస్ లాంటి ప్రాంతీయ పార్టీలే అధికారంలో ఉన్నాయి. ఇటీవల వరకు ఒక దశాబ్దం పాటు తెలంగాణలో కూడా ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ అధికారంలో ఉంది. 2019లోక్ సభ ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలలో దరిదాపు 70లోక్‌సభ స్థానాలలో ప్రాంతీయ పార్టీలు విజయం సాధించాయి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి లాంటి పార్టీలు కూడా గెలుపుకోసం ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నాయంటే దక్షిణాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల బలాన్ని అంచనా వేయవచ్చు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో బలమైన ప్రాంతీయ పార్టీలు గెలుపు ఓటములను ప్రభావితం చేస్తున్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల్లో మెజార్టీ లోక్‌సభ స్థానాలు ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం తర్వాతే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. అలాగే ఈ రాష్ట్రాలలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికం తగ్గటమే కాదు దేశ జీడీపీలో ఈ రాష్ట్రాల వాటానే అధికం. కాబట్టి దక్షిణాది ఒక రాజకీయ కేంద్రంగా మారిన తరుణంలో దక్షిణాదిలో బలపడాలని కాంగ్రెస్ బిజెపిలు ఆశిస్తున్నాయి. కాబట్టి జాతీయ పార్టీ ల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయి అనేది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. ●

# ద్వైపాక్షిక యుద్ధాలను ఆపలేని యుఎన్‌ఒ

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

ఎంతో శక్తివంతమైన ఏకైక రాజ్యం ఆయా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలను ఆపలేకపోతుందనే చెప్పాలి. 1945 రెండవ ప్రపంచ యుద్ధం ముగిశాక మరో అంతటి యుద్ధం జరగలేదు. దానితో ఆయుధాల ఉత్పత్తిదారులు, ఆయుధాల స్మగ్లర్స్ పలు దేశాలకు ఆయుధాలను సరఫరా చేయడానికి తమ వద్ద ఉన్న ఆయుధాలను అమ్ముకొనుటకు ఎంతో ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. అగ్రరాజ్యహోదాను కోల్పోయిన సోవియెట్ రష్యా, తనతోనున్న కమ్యూనిస్టు గ్రూపు దేశాలను నియంత్రణలో ఉంచి కలిసికట్టుగా ఉంచుటకు రష్యా ప్రావిన్స్ వాటి మీద దాడులు చేసి అయినా అందరిన్న ఐక్యం చేయడానికి పెద్దన్న పాత్రను పోషించుతూ క్రిమియా మీద స్లోవెకియా మీద యుద్ధం గత శతాబ్దంలోను 2021లోను క్రిమియా వలె ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి నేటివరకు యుద్ధం రష్యా చేస్తుంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాల ఆయుధ ఉత్పత్తిదారులు, ఆయుధాల ఎగుమతిదారులు, స్మగ్లర్లు కలిసి ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఫిబ్రవరి 2022 నుండి సరఫరా చేస్తున్నాయి. చివరకు అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్సు, జర్మనీ, ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌కు అమ్ముకుంటున్నాయి. ఉక్రెయిన్‌ను ఐరోపా యూనియన్‌లో సభ్యత్వాన్ని పొందుటకు అమెరికా అనుమతితో పొందుటకు ప్రయత్నించింది. అది తెలుసుకొన్న సోవియెట్ రష్యా పెద్దన్న పాత్రను పోషించాలని ఎంచుతూ ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్‌లో సభ్యత్వాన్ని తీసుకోవద్దని రష్యా కోరింది. దానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ మాటను తోసి పుచ్చి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఇయులో సభ్యత్వం పొందుటకు నిర్ణయించాడు. దానితో రష్యా అధ్యక్షుడు



పుతిన్ ఆగ్రహించి ఉక్రెయిన్‌ని అదుపు చేయడానికి యుద్ధాన్ని ప్రకటించారు. ఉక్రెయిన్ ఎదురు తిరిగి రష్యాతో యుద్ధం మొదలు పెట్టింది. వారంరోజుల్లో ఉక్రెయిన్‌ను లొంగ తీసుకోవచ్చని రష్యా భావించింది. కాని ఉక్రెయిన్‌కు అమెరికా, ఇయు దేశాలు పూర్తి స్థాయిలో మద్దతును ఇవ్వడమే కాక కోట్ల డాలర్లతో ఖరీదైన ఆయుధాలు, యుద్ధ విమానాలను, మిస్సైళ్లను ఉక్రెయిన్‌కు సరఫరా చేశాయి. చేస్తున్నాయి. ఆధునిక టెక్నాలజీ కాలంలో ఆయుధాలను కలిగిన దేశాల మీద అమెరికా ప్రత్యక్ష యుద్ధాలలో చొరబడటం లేదు. అంతేగాక ప్రాంతీయంగా అమెరికా సమిష్టి దళాలను ఆయా ప్రాంతాల నుండి తొలగించుకొంది. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాలంలో జరిగింది. ఏకైక అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు బిడెన్ సంయమనం పాటించి ప్రత్యక్షయుద్ధానికి దిగకుండా మూడో ప్రపంచ యుద్ధం రాకుండా నియంత్రించుకొంటుంది. కాని అమెరికాఅటు రష్యా, ఇటు చైనాను తనకు పోటీకి ఎదగకుండా జాగ్రత్త పడుతుంది. మరో ద్వైపాక్షిక యుద్ధం అక్టోబరు 2023న హమాస్ ఉగ్రవాదులు సడెన్‌గా ఇజ్రాయెల్‌పై అటాక్ చేయడం 250 మందిని చంపివేయడం, 1650 మంది ఇజ్రా యేలీయులను బందీలుగా పట్టుకోవడంతో ఇజ్రాయెల్ ఉలిక్కిపడి మేల్కొని హమాస్ పాలస్తీనీయులపై యుద్ధం ప్రకటించింది. ఆనాటి నుండి నేటి వరకు ఇజ్రాయెల్, హమాస్‌పై యుద్ధం చేస్తూనే ఉంది. ఈ యుద్ధంపై ఐక్యరాజ్యసమితి, సెక్యూరిటీ కౌన్సిల్, రెడ్‌క్రాస్, డబ్ల్యుహెచ్‌ఒ, ఆహారసంస్థఎఫ్ఎఒలు యుద్ధ బాధితులకు సహాయపడుతూ సామాన్య పౌరులు, పిల్లలు, మహిళలను కాపాడుతూ యుద్ధాన్ని నిరోధించాలని కోరుతున్నాయి తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇక ఏకైక అగ్రరాజ్యం కూడా ఈ యుద్ధాలను ఆపలేకపోతున్నది. వీటిని వెంటనే ఆపాలని ప్రపంచ దేశాలు కోరుతున్నాయి. ●

# ప్రతిష్టను దిగజారుస్తున్న విద్వేష ప్రసంగాలు

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

దేశంలో మొదటి విడత పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి అనుకూలంగా ఆశించిన ఫలితాలను వచ్చే అవకాశం లేదని ఆయనకు ఉన్న ఇంటెలిజెన్స్ సమాచార వ్యవస్థ ద్వారా కబురందింది. దానితో ఆయన మానసిక సమతుల్యతను కోల్పోయారు. మోడీ తాను ఈ దేశ ప్రధానమంత్రిననే విషయాన్ని మరచి, తన వ్యక్తిగత స్థాయి, దేశగౌరవాన్ని మంటగలపి అదుపుతప్పి పచ్చిఅసత్యాలతో, అసంబద్ధంగా రాజస్థాన్ ఎన్నికల సభలో ప్రసంగించారు. అకారణంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో లేని మాటలు, మాజీప్రధాని మన్మోహన్ సింగ్ అనని మాటలను అన్నట్లుగా ఆయన ప్రసంగంలోని మాటలను అసందర్భంగా వక్రీకరించి అసహనంతో, ఆవేశంగా ప్రసంగించారు. క్షణాల్లో ప్రపంచ మీడియా మోడీని, ఆయన సంకుచిత మతత్వ విద్వేష రాజకీయాలను ఎండగడుతూ పలు వ్యాఖ్యానాలు, కథనాలతో దుమ్మెతిపోసింది. ఎప్పుడో 2006 నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ 'దేశ వనరుల మీద తొలి హక్కుదారులు ముస్లింలకేనని' చెప్పాడని ఆయన ఉపన్యాసాన్ని వక్రీకరించి ప్రస్తావించాడు. ఈ దేశంలో ముస్లింలు, 'వారు ఇతర దేశాల నుండి వలస వచ్చిన చొరబాటుదారులు అని ముద్రవేశారు. కాంగ్రెస్ అధికారానికివస్తే హిందూ మహిళల పుస్తెలతోసహా, హిందువుల ఆస్తులన్నీ స్వాధీనం చేసుకొని ముస్లింలకూ, అధిక సంతానం గల చొరబాటుదారులకే పంచుతుందని' తన ఎన్నికల ప్రణాళికలో రాసుకుందని కాంగ్రెస్‌ను ఆడిపోసుకున్నారు. హిందువులు కష్టపడి సంపాదించుకున్న సొమ్మును చొరబాటుదారులు అయిన ముస్లింలకు పంచుతారని, అలా ఇవ్వాలా? మీరు దానికి అంగీకరిస్తారా? అంటూ హిందువులు, ముస్లింల మధ్య మతచిచ్చు పెట్టే విధంగా ప్రధాని నరేంద్రమోడీ రాజస్థాన్ బన్స్‌వారా ఎన్నికల సభలో ఆరోపించారు. పైగా ప్రస్తుత కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇదే విషయాన్ని ప్రస్తావించిందని మరో అబద్ధాన్ని మోడీ గట్టిగా వాదించారు. కానీ మన్మోహన్ సింగ్ లాంటి గౌరవప్రదమైన వ్యక్తి మాటలను వక్రీకరించి మోడీ అలా అబద్ధాలు మాట్లాడి ఉండాల్సింది కాదు అని బిజెపి, ఆర్‌ఎస్సెస్ అభిమానులే కొందరు బహిరంగంగా అంటున్నారు. అసలింతకు మోడీ అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చింది? లోగుట్టు పెరుమాళ్లకెరుక అన్న చందాన లోక్‌సభ ఎన్నికల్లో పరిస్థితి దిగజారిన స్థితి గురించి మోడీకి పీపుల్స్ పల్స్ రేట్ తెలియవచ్చింది. తన అంచనాలు గతి తప్పిన స్థితిలో అసత్యాల ప్రేలాపనలు వచ్చాయి. ప్రతిసారి ఎన్నికలలో ఏదో ఒక జిమ్మిక్కులతో ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడం ఆయనకున్న అలవాటే. ఈ ఎన్నికల్లో కూడా అలాంటి ట్రిక్‌నే ఎంచుకున్నాడు. అందుకే హిందూ, ముస్లిం మతస్తులను ఏదో నెపంమోపి చీలిస్తే తప్ప ఈసారి ఎన్నికలలో బయటపడలేమనే భయం పట్టుకుందేమో? అందుకే ఈ అబద్ధాల ప్రచారానికి ఒడిగట్టారు. మోడీ చెప్పిన అంశాల్లో నిజాలను వక్రీకరించే ప్రయత్నం కాస్తా బెడిసి కొట్టింది. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర ఉండి కేంద్రంలోనూ, అధిక రాష్ట్రాలలోనూ పరిపాలన చేసింది కాంగ్రెస్ పార్టీనే కదా? అప్పుడు ఏ మహిళల మెడలో బంగారం తీసుకొని, ఏ ముస్లిం స్త్రీలకు ఎన్నడు కాంగ్రెస్ ఇచ్చింది? చొరబాటుదారులు ఎవరు? ఎవరి సంపద గుంజుకొని ఎవరికి పంచింది? అధిక సంతానం కనేది కేవలం ముస్లింలేనా? వెనుకటి రోజుల్లో అధిక సంతానం వారూ వీరు అనే తేడా లేకుండా కనేవారు. సంతానం భగవంతుడు ఇచ్చేవరం. మనం కృత్రిమంగా సంతానం కనకుండా ఆపుకుంటే పాపం అనే భీతి ప్రజలకు ఉండేది. ఫ్యామిలీ ప్లానింగ్ పథకం అమలులోకి వచ్చేంత వరకు బర్త్ కంట్రోల్ ఉండేది కాదు. ఇద్దరులేక ముగ్గురు చాలు నినాదం ప్రభుత్వం ఇచ్చింది. ఆ తరువాత 'ఒక్కరూ లేక ఇద్దరు చాలు' నినాదంగా బలపడింది. ప్రభుత్వ ఉద్యోగుల పరిమితి కుటుంబాన్ని కలిగిఉంటే ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కుటుంబ నియంత్రణ చేయించుకున్నందుకు బహుమతులు, ఉద్యోగులు అయితే సెలవులు ఇచ్చేవారు. ఇవన్నీ మరచి మొదటి విడత పోలింగ్ చూసి బంబేలు పడిపోయి, రానున్న ఎన్నికల ఫలితాలు తనను అధికారానికి ఎక్కడదూరం చేస్తాయో అన్న ఫోబియాలో అర్థం, పర్థం లేకుండా ఒకదానిపై మరొకటి అసత్యాలను చెబుతూ రాజస్థాన్‌లో ఎన్నికల సభలో మాట్లాడిన ప్రతీమాట అసత్యమేనని ప్రపంచ మీడియా క్షణాల్లో వైరల్ చేసింది. గతంలో రాహుల్ గాంధీ విదేశాల్లో మోడీ విధానాల గురించి మాట్లాడి దేశ పరువు తీశారని విమర్శించిన బిజెపి ఇప్పుడు నరేంద్రమోడీ దేశంలో ఉండే చేసిన వ్యాఖ్యలు దేశపరువును ప్రశ్నార్థకం చేసినందున ఏం సమాధానం చెబుతుంది. ఫ్రాన్స్ 24 టీవీ, వెబ్‌సైట్ ఆశ్చర్యం కలిగించని అసహ్యకర ప్రసంగం అన్న శీర్షికతో వార్తను ప్రసారం చేసింది. ఆ ప్రసంగం తరువాత మోడీ మీద చర్య తీసుకోవాలని పదిహేడు వేలమంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు పంపిన వినతి పత్రాల మీద సంతకాలు చేసినట్లు పేర్కొన్నది. గత పది సంవత్సరాలుగా భారత్‌లో ఎన్నికలను పరిశీలిస్తున్న వారికి మోడీ ప్రసంగం ఆశ్చర్యం కలిగించలేదని, తన పార్టీ పునాదిని పెంచుకొనేందుకు ఎంతకైనా దిగజారి విద్వేష ప్రసంగాలు చేయడంలో జయప్రదమైనట్లు పేర్కొన్నది. తాజాగా చేసిన అసహ్యకర ప్రసంగం గత పదిసంవత్సరాలలో చేసిన ప్రచారానికి అనుగుణంగా ఉందని, ప్రపంచ వేదికల మీద చెప్పే మాటలకు పూర్తి విరుద్ధంగా స్వదేశంలో ప్రసంగాలు చేస్తున్నట్లు ఒక విశ్లేషకుడు చెప్పిన మాటలను ఉటంకించింది. మోడీ ప్రసంగాల గురించి అంతర్జాతీయ మీడియా ఇచ్చిన వార్తను ప్రపంచ పత్రికలన్నీ ప్రచురించాయి. టీవీలలో చెప్పారు. మనదేశంలోని ముస్లింలు, హిందువులందరి జన్యువులు ఒకటేనని ఆర్‌ఎస్ఎస్ నేతలు గతంలో సెలవిచ్చారు. వసుధైక కుటుంబమని చెబుతారు. కుట్రతో విభజించారని అఖండ భారత్‌ను ఏర్పాటు చేస్తామని చెబుతారు. మరి నరేంద్రమోడీ ముస్లింలను చొరబాటుదారులని ఎలా వర్ణించారు? సాధారణ పరిస్థితుల్లో అక్రమంగా వచ్చిన వారిని అలావర్ణిస్తారు. అంతర్యుద్ధాలు, ఇతర విపత్తులు తలెత్తినప్పుడు వచ్చేవారిని చొరబాటుదారులు అంటారు. శ్రీలంకలో ఉగ్రవాదుల దాడులు, ప్రభుత్వ ప్రతిదాడులు సమయంలో అనేక మంది అక్కడి తమిళులు మనదేశానికి ఆశ్రితులుగా వచ్చారు. ఆ మాటకు వస్తే మన పూర్వీకులందరూ ఆఫ్రికా, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినవారే, రాజులు, రాజ్యాలు, సరిహద్దులు లేనప్పుడు జీవనపోరులో ఎక్కడో ఒకచోట స్థిరపడ్డారు. అంటే మోడీ భాష్యంప్రకారం అందరూ చొరబాటుదారులే కదా. ఈ విద్వేష ప్రసంగాలతో తన వ్యక్తిగత ఇమేజ్‌తోపాటు భారతదేశ ఇమేజిని కూడా దెబ్బతీయడం ఏమాత్రం మంచిదికాదు. ●

# గుంటూరు వార్త

## 'పేదరికం లేని ముస్లిం సమాజ స్థాపనే చంద్రబాబు,పవన్ లక్ష్యం'

చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త: రాష్ట్రంలో పేదరికం లేని ముస్లిం,మైనార్టి సమాజాన్ని సాధించడమే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల లక్ష్యమని శాసనమండలి మాజీ చైర్మన్ యండి షరీఫ్, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్, కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావులు తెలిపారు. ఓటమి భయంలో కూరుకుపోయి అడ్డగోలుగా వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎట్టి పరిస్థితులలో నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని గుర్రాలచావిడి నుంచి తూర్పు దళితవాడ మీదుగా రహమత్‌నగర్, మద్దినగర్, సుభాని నగర్‌లలోప్రచార రథంతో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ తెలుగుదేశం



స్థాపించిన దగ్గరనుండి తాను ఆ పార్టీలోనే ఉన్నానంటే కారణం ఆ పార్టీ లౌకిక విధానాలు, మత సామరస్యానికి చేస్తున్న కృషే అని అన్నారు. ఎన్‌టిఆర్‌గాని, చంద్రబాబుగాని ఆ విధంగా పరిపాలన సాగించారని షరీఫ్ తెలిపారు. ముస్లింలలో పేదరికం, నిరుద్యోగం తగ్గించాలనే చంద్రబాబు పదేపదే చెపుతూఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ముస్లింల పిల్లలను బాగా చదివించి ప్రయోజకులుగా



చేయాలని, సంపాదన పెంచాలని దృడ సంకల్పంతో ఉన్న వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో ముస్లింలకు 50ఏళ్లకే రూ 4వేల ఫించన్‌తో పాటు మరెన్నో సంక్షేమపథకాలు ప్రకటించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి మాట్లాడుతూ టిడిపి,జనసేన,బిజెపి పొత్తు గురించి కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, ముస్లిం మైనార్టీలను, క్రైస్తవులను డైవర్ట్ చేసేందుకు విషప్రచారాలు, కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, ముస్లింలను పేదరికం కష్టాలనుంచి దూరం చేయడమే చంద్రబాబు, వపన్‌కళ్యాణ్‌ల కల అని తెలిపారు. ఎన్‌ఆర్‌సి, సిఏఏ చట్టబద్ధత బిల్లులకు ఎందుకు మద్దతు ఇచ్చారో వైసిపి నాయకులు స్పష్టంగా చెప్పాలని డిమాండ్‌చేశారు. మహ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ కేంద్రంలో జగన్ లాలూచి పడటానికి కేసులే కారణమని అయన సోదరిమణులే చెపుతున్నారని తెలిపారు. చిన్నాన్న హత్యకేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని కాపాడటానికి కేంద్రం ముందు మోకరిల్లుతున్నావని స్వయంగా ఆయన చెల్లినే అడిగిందన్నారు. ఆయన ఓట్లకోసం ఎంతవరకైనా దిగజారుతారని ఎద్దేవా చేశారు. 150 సీట్లలో కూటమి అభ్యర్థులు గెలిచి చంద్రబాబు జూన్4వతేది తరువాత మంచి ముహూర్తం చూసుకొని ముఖ్యమంత్రిగా ప్రయాణస్వీకారం చేస్తారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## పలు ఆలయాల భూముల కౌలు వేలం

కంచికచర్ల మే 1 ప్రభాతవార్త: కంచికచర్ల మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి సీతారామస్వామి ఆలయాలలో ఈనెల 6వ తేది భూముల కౌలు వేలం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో ఎస్ శ్రీనివాసరావు మీడియాకు బుధవారం తెలిపారు. దేవాదాయ నిబంధన కనుగుణంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి చెందిన య36.37 సెంట్లు కు, శ్రీ సీత రామ స్వామి ఆలయానికి చెందిన య26.47 సెంట్ల భూములకు ఉదయం 10 గంటలకు జరిగే కౌలు బహిరంగ వేలంలో ఆసక్తి గల రైతులు పాల్గొనాలని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలో ని శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందిన భూములకు ఈనెల 8వ తేదీ కౌటు బహిరంగ వేలం నిర్మహించినట్లు ఆలయ ఈవో బి గంగాధర్ తెలిపారు, దేవాదాయ శాఖ నిబంధనలు కనుగుణంగా ఆలయాలకు చెందిన య12.76 సెంట్ల భూములకు ఉదయం 10 గంటలకు జరిగే కౌటు బహిరంగ వేలంల ఆసక్తి గల రైతులు పాల్గొనాలని ఆలయ ఈవో గంగాధర్ తెలిపారు.

# అమరావతిని విధ్వంసం చేసిన జగన్

అమరావతి, మే1, ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి రాజధానిలో భాగమని, హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు తోడుగా సైబరాబాబాద్‌ను నిర్మించి ఒక మహా నగరానికి శ్రీకారం చుట్టానని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు.. సైకోజగన్‌రెడ్డి ఇక్కడ అధికారంలోకి రాకుండా ఉండే కంటే గుంటూరు ఎక్కడోఉండేదన్నారు. బుధవారం రాత్రి గుంటూరులో 'ప్రజాగళం'

**-ఓటు అడగటానికి వచ్చిన వైకాపా నేతలను నిలదీయండి**
**-ఒక్క మసీదుకు సాయంచేసిన సిఎం...**
**-జగన్ లాండ్ గ్రాబింగ్‌యాక్టు రద్దుపై రెండో సంతకం చేస్తాం**
**-గుంటూరు 'ప్రజాగళం' సభలో చంద్రబాబు**

సభలో చంద్రబాబు మాట్లాడారు. హైదరాబాద్ ఔటర్‌రింగ్‌రోడ్డు కేవలం 163 కి.మీ మాత్రమే అని, కానీ అమరావతి ఔటర్‌రింగ్‌రోడ్డు 180 కిమీ. అన్నారు. నా కలలను దుర్మార్గుడు నాశనంచేశారన్నారు. అమరావతిలో చాలా విలువైన భూమి ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులనే రాజదఆని నిర్మాణంలో భాగస్వామ్యం చేశామని, 29వేల మంది రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాల భూములిచ్చారని తెలిపారు. అమరావతిలో రూపాయి ఖర్చులేకుండా రాజధాని ప్రారంభించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అభివృద్ధి చేసిన తర్వాత వారికి వెయ్యి గజాలు ఇచ్చామని తెలిపారు. మిగిలింది 3500 చ.అ. రోడ్లు అమరావతి నిర్మాణానికి ఉపయోగించామని తెలిపారు. 2019లో మీ భూమి విలువ , ఇపుడు మీ భూమి విలువ ఎంత? అని అన్నారు. మీ భూమి విలువ తగ్గిందా;? పెరిగిందా? అని ప్రశ్నించారు.. మీ ఇంటి బాడుగలకు నేడు డిమాండ్ ఉందా? అని అనాననరు. మీ కొనుగోలు శక్తి పెరిగిందా? మీకు అమరావతి రాజధాని కావాలా? వద్దా ?అని



అన్నారు. రాజధాని కావాలంటే సైకోకు ఓటు వేయకూడదని అన్నారు. సైకోపై మీకు కోపం ఉంటే బయటకు రావాలని, ఇక్కడ ఇంకా వైకాపాలో తిరుగుతున్నారని అన్నారు.. వైకాపా కోసం ఓటు అడగటానికి వచ్చిన వాళ్లను మీరు ప్రశ్నించాలని అని అన్నారు. సైకోకారణంగా మా జీవితాలు నాశనం అయ్యాయని ప్రశ్నించాలని అన్నారు. అమరావతిని నాశనం చేసిన రోజేమీరు ప్రశ్నించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు..

2019 కంటే ఈ ఐదేళ్లలో మీ జీవన ప్రమాణాలు పెరిగాయా? అని అన్నారు. మీ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్నించారు.. రైతులకు గిట్టుబాటు ధర వచ్చిందా? అని అనాననరు. మరి జగన్‌కు ఎందుకు ఓటువేయాలని అన్నారు. బిజెపితో కలిశామని దుష్ప్రచారంచేస్తున్నారని, బిజెపితో 2014లోనే కలిశామన్నారు..

హైదరాబాద్‌లో ముస్లిం కోసం హజ్ హౌస్‌లు కట్టామని అపుడే ఉర్దూ యూనివర్సిటీని కట్టామన్నారు.

**జగన్‌రెడ్డి సైకోపాలనతో ఐదేళ్లు వృధా:**

ఇక మనకు టైం లేదని, 12 రోజులే ఉందన్నార. ఆ చిన్న పాప ఎల్లో శారీ కట్టుకుని, రెండు వేళ్లు చూపుతుందని, ఆ బిడ్డ తండ్రి నా పాప భవిష్యత్ మీదే చంద్రనన అని చెబుతున్నాడని



అనాననరు. ఇవన్నీ సఫలీకృతం కావలంటే మీరంతా మే 13న చరిత్ర తిరగరాయాలి అన్నారు. జగన్‌రెడ్డికి రాజకీయాలకు అర్హత లేదన్నారు.. గుంటూరులోవైకాపా ఎమ్మెల్యే ముస్తఫా గుట్కా వ్యాపారం చేస్తున్నారని, అవునా? కాదా? అని అనాననరు. సిటీలో దొరికే గంజాయి సరఫరా ఎవరుచేస్తున్నారు? ఎవరుదీనికి కారణం, జగన్‌రెడ్డి అనుచరులు ఈ వ్యాపారాలుచేస్తున్నారని అన్నారు. ఈ తెలివితేటలు అభివృద్ధిపై చూపితేబాగుండేదన్నారు. . ముస్లిం కాలేజీ వద్ద ఖాళీ స్థలాలు కబ్జా చేశారని, వక్ఫ్‌బోర్డు ఆస్తులను కబ్జా చేశారన్నారు. ఒక రోజు వస్తుంది.. దీనికంతటికీ పరిష్కారం జరిగే రోజు వస్తుందన్నారు. గుంటూరు డిప్యూటీ మేయర్ వైకాపాతో విసిగిపోయి టిడిపిలో చేరుతున్నారని అన్నారు.

# సత్తెనపల్లిలో ఎదురీదుతున్న 'అంబటి'!

అమరావతి, మే1, ప్రభాతవార్త ప్రతినిధి: పల్నాడు జిల్లాలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం బరిలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఎదురీదుతున్నారు. వాస్తవంగా డెల్టా ప్రాంతంలోని రేపల్లె ప్రాంతానికి చెందిన అంబటి రాంబాబు 2014 అసెంబ్లీ

**మంత్రిగా అంబటి వైకాపా నాయకులను ,కార్యర్తలను పట్టించుకోవటం లేదనే ఆరోపణలున్నాయి.ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం నాయకులను అంబటి పక్కనబెట్టి తన సామాజికవర్గం వారికే పెద్దపీట వేశారని, రెడ్డి వర్గీయులు ఆరోపించిన విషయం విదితమే.**

ఎన్నికల్లో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు (టిడిపి)పై పోటీ చేసి అంబటి ఓటమిపాలయ్యారు. . 2019లో వైకాపా హవాలో సుమారు 22 వేల మెజార్టీతో కోడెలపై అంబటి విజయం సాధించారు. రెండున్నరేళ్ళ తర్వాత మంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా అంబటి వైకాపా నాయకులను ,కార్యర్తలను పట్టించుకోవటం లేదనే ఆరోపణలున్నాయి.ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం నాయకులను అంబటి పక్కనబెట్టి తన సామాజికవర్గం వారికే పెద్దపీట వేశారని, రెడ్డి వర్గీయులు ఆరోపించిన విషయం విదితమే.అదేవిధంగా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లోనూ, పాత్రికేయుల సమావేశాల్లోనూ అంబటి ప్రతిపక్ష టిడిపి నాయకులను, ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్, వారి కుటుంబ సభ్యులను టార్గెట్ చేస్తూ పలు ఆరోపణలు, విమర్శలు చేయటం చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ స్పీకర్



**అసెంబ్లీ సమావేశాల్లోనూ, పాత్రికేయుల సమావేశాల్లోనూ అంబటి ప్రతిపక్ష టిడిపి నాయకులను, ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్, వారి కుటుంబ సభ్యులను టార్గెట్ చేస్తూ పలు ఆరోపణలు, విమర్శలు చేయటం చర్చనీయాంశమైంది.**

కోడెల, ఆయన కుటుంబ సభ్యులపై అనేక కేసులు నమోదైన నేపథ్యంలో మనస్థాపానికి గురైన కోడెల ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టిడిపికి కొరగాని కొయ్యగామారిన 'అంబటి'ని ఎలాగైనా ఓడించాలని చంద్రబాబు తన వ్యూహంలో భాగంగా , అపుడే బిజెపి నుంచి టిడిపిలో చేరిన రాష్ట్రమాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా నియమించారు. ఇటీవల కన్నా అభ్యర్థిత్వాన్ని పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ఇక్కడ ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరువురిమధ్య ఉత్కంఠ పోటీ

**-సహకరించని సొంత పార్టీ నేతలు, కార్యకర్తలు!**
**- నోటి దురుసుతెచ్చిన తంటా...దూరమైన శ్రేణులు!**
**- టిడిపిలోకి భారీగా వలసలు..**

అనివార్యమైంది. కన్నాకు రాజుపాలెం మండలం, నకరికల్లు మండలాల్లో మంచి పట్టుఉండటంతో ఇప్పటికే ఆ మండలాలపై పట్టు సాధించారు. సత్తెనపల్లి టిడిపి ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కన్నా తనదైన శైలిలో పావులు కదుపుతూ 'అంబటి'పై ప్రచారంలో పైచేయి సాధించారు.. కాగా మంత్రి 'అంబటి'కి వ్యతిరేక వర్గమైన తన సొంత పార్టీకి చెందిన కొందరు మాజీ ఎంపిపిలు, జడ్పీటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు టిడిపిలో చేరి ప్రత్యక్షంగా, పరోక్షంగా కన్నా కు సహకరించారు. ఈ నేపథ్యంలో సత్తెనపల్లిలో ఏవిధమైన అభివృద్ధికార్యక్రమాలు నిర్వహించని మంత్రి 'అంబటి' కంటే, కన్నా మేలని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. తాను గతంలో పెదకూరపాడు ఎమ్మెల్యేగా, మంత్రిగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన నేపథ్యంలో సత్తెనపల్లి నియోజకవర్గంలోకూడా కోడెల మాదిరి మార్క్ అభివృద్ధి చేస్తానని కన్నా ప్రజలకు హామినిస్తూ వచ్చారు . కాగా, మంత్రి అనుచరులు రేషన్ మాఫియా, గ్రావెల్ మాఫియా, మద్యం మాఫియా తదితర అవినీతి అక్రమాలు పాల్పడినప్పటికీ మంత్రి అంబటి చోద్యం చూశారే తప్ప, పట్టించుకోలేదని, ఏవిధమైన విచారణ జరిపించలేదనే ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నారు. అదేవిధంగా మహిళలను కించవరుస్తూ, సెల్ ఫోన్ సంభాషణలు, ఇతరత్రా సోషల్ మీడియాలో కథనాలు అంబటి గెలుపునకు ఒకింత ఇబ్బందిగా మారాయనే టాక్ విన్పిస్తోంది. అందరికీ తెలిసిందిగా, ఇటీవల సంక్రాంతి సంబరాల పేరుతో పట్టణానికి చెందిన వైకాపా నేత ద్వారా వ్యాపారులను బెదిరించి రూ.కోట్లు దండుకున్నారనే ఆరోపణలు కూడ ఉన్న విషయం విదితమే. నియోజవర్గ అభివృద్ధిని పక్కనపెట్టి మంత్రిఅంబటి వ్యవసాయ భూములు కొనుగోలు, పట్టణంలో పలు చోట్ల స్థలాల కొనుగోలు వంటి అక్రమాస్తులు కూడగొట్టారని చర్చ జరుగుతోంది. ఏదెలా ఉన్నా , ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు చెందిన అసమ్మతి వర్గం మంత్రి అంబటికి వ్యతిరేకంగా పనిచేసేందుకు వ్యూహాలు చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల్లో ఇప్పటికే ఎదురీదు తున్నారని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. మంత్రి అంబటి వ్యవహారశైలి సత్తెనపల్లి తోపాటు నరసరావుపేట పార్లమెంట్ వైకాపా అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌పై ప్రభావితం చూపనుందని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఆమరణ దీక్ష శిబిరాన్ని సందర్శించిన తాడిశెట్టి మురళీ

గుంటూరు విద్య,మే 1,ప్రభాతవార్త : వైసీపీ గుండాలు కొందరు వ్యక్తులు చేస్తున్న అరాచక పనులకు వ్యతిరేకంగా గుంటూరు రూరల్ మండలం,స్వర్ణ భారతినగర్,కృష్ణతులసీ నగర్‌లో ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కోపూరి లక్ష్మీ గత నాలుగు రోజుల నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తునా ్నరు.ఆమరణ నిరాహార దీక్ష 5వ రోజుకు చేరిన శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ



నాయకులు,మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ దీక్షా శిబిరాన్ని సందర్శించి లక్ష్మీ ని పరామరి ్శంచి ఓదారు ్ప అందించారు.ఈ సందర్భంగా లక్ష్మీ ఆయా అంశాలను మురళీకి వివరించారు.వైసీపీ గుండాలు,అనుచరుల అరాచకాలకు అంతులేకుండా పోయిందని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తునా ్నరని వివరించారు. తాడిశెట్టి మురళీ ఈ సందర్భంగా స్పందిస్తూ తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన మరుక్షణం వైసీపీ గుండాలపై తగిన చర్యలు గైకొని బాధితులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు.ఈ దీక్షలో జనం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కంభం ఆనంద్‌కుమార్, ఆలిండియా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ యునైటెడ్ ఫ్రంట్ నాయకురాలు నూతక్కి కృష్ణరేఖ,పిల్లి రాంబాబు, దళిత నాయకులు కంతేటి యలమందరావు,చెల్లా రత్నరాజు, బండి అమర్,కర్రి రోశయ్య,ఇంకా ఇతర మహిళలు దీక్షలో పాల్గొన్నారు.

## 'అవగాహన' లో 'మహాప్రస్థానం' గీతాలాపన

గుంటూరు కల ్చరల్,మే 1,ప్రభాతవార్త : ఆధునికాంధ్ర సాహిత్యంలో అభ్యుదయ యుగానికి నాందీ ప్రస్థావన చేసిన మహాకవి శ్రీశ్రీ కవిత ్వంలో నూతన శకానికి ఆద్యుడని,సాహితీ జగత్తులో ఆయన రచనలు అజరామరంగా నిలిచిపోతాయని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహాకవి శ్రీశ్రీ 114వ జయంతి కార్యక్రమంలో అరస జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ అనా ్నరు. ప్రముఖ కవి రావి రంగారావు మాట్లాడుతూ మహాప్రస్థానం, మరోప్రపంచం,



చరమరాత్రి,ఖడ్గసృష్టి,అనంతం లాంటి రచనలు శ్రీశ్రీ ప్రతిభకు,పాండిత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు.సభలో శ్రీశ్రీ మహాప్రస్థానం గీతాలను గూడవల్లి నాగేశ్వరరావు,నారాయణ ,మల్లేశ్వరరావు,పింగళి భాగ్యలక్ష్మీ,డాక్టర్ పి.వి.రామ్‌కుమార్ తదితరులు ఆలాపించారు.

## ములకలూరులో వైకాపా నేతల పర్యటన




నూజెండ్ల,మే1,ప్రభాతవార్త: మండలంలోని ములకలూరు గ్రామంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబసభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొల్లా కుటుంబసభ్యులు మణికుమారి, సర్పంచ్ కంచర్ల బాబు కోటేశ్వరమ్మ, మండల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## నాయీ బ్రాహ్మణుల గౌరవాన్ని టిడిపి కాపాడుతుంది..

గుంటూరు కల్చరల్,మే 1,ప్రభాతవార్త : చారిత్రక సామాజిక నేపథ్యం కలిగిన నాయీబ్రాహ్మణుల సమాజానికి గుర్తింపు గౌరవం గతంలో ఇచ్చింది తెలుగుదేశం పార్టీయేనని రాబోయే నూతన టిడిపి సారధ్యంలోని ఎన్డీఎ ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణులకు శాసనమండలి సభ్యత్వంతో పాటు నగర పాలక ఎన్నికల్లో సముచిత స్థానాలు కేటాయించేలా శ్రద్ధ తీసుకుంటాననిజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు గుంటూరు తూర్పు తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్ ్ధి షేక్ నజీర్ అహ్మద్ హామీ ఇచ్చారు.స్థానిక పాతగుంటూరు నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో టిడిపి పార్లమెంట్ అభ్యర్థి సతీమణి శ్రీరత్న,మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని,రాష్ట్ర నాయకులు చిట్టాబత్తిని చిట్టిబాబు,జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో పెద్దఎత్తున నాయీ బ్రాహ్మణ సోదరులు పాల్గొని తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు .పొలిటికల్ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునగాటి రాజారావు సభకు అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి వెంకట్ మాట్లాడారు

## భీమ్ భారత్ ఆధ్వర్యంలో మేడే

గుంటూరు విద్య,మే 1,ప్రభాతవార్త : సామాజిక ఆర్ ్ధిక సాంస్కృతిక అణచివేతకు,అవమానాలకు గురైన వారిని,దళిత బహుజన కార్మిక వర్గాలను చైతన్యపరచుటకు సామాజిక విప్లమూర్తులు మేఘాజీ లోఖాండే,డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ లను ఆదర్శంగా తీసుకోవాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో 138వ మే డే కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ 1884లో తొలిసారిగా భారత కార్మికవర్గ చరిత్రలో మేఘాజీ లోఖాండే నాయకత్వంలో ప్రధమ కార్మిక సంఘం మిల్ హాండ్స్



అసోసియేషన్ స్థాపన జరిగింది.బ్రాహ్మణ,బనియా పెట్టుబడి దారి అణచివేతకు వ్యతిరేకంగా దళిత బహుజన కార్మిక హక్కుల కోసం కార్మికోద ్యమం బ ్రాం ఁ త్ దే శ ం లో ప్రారంభమైంది.అదేవిధంగా అంబేడ్కర్ కార్మిక వర్గ స్టేట్ సోషలిజం,పెట్టుబడి దారీ విధానానికి ప్రత్యామ్నాయం అంబేడ్కర్ రూపొందించిన ఆచరణాత్మక సిద్ధాంతం స్టేట్ సోషలిజం,ప్రభుత్వం అన్ని పరిశ్రమలను,భూమిని జాతీయం చేసి తన ఆధీనంలో వాటిని నడపాలన్నదే అంబేడ్కర్ సిద్ధాంత ప్రతిపాదన.ప్రభుత్వం ఒక రాజ్య వ్యవస్థగా (స్టేట్) ప్రైవేట్ రంగ కార్మికుల బాధ్యత కూడా స్వీకరించాలి.ప్రభుత్వం కేవలం పబ్లిక్ రంగ కార్మికులకు పరిమితమై ఆలోచించే విధానాన్ని అంబేడ్కర్ వ్యతిరేకించాడు.తన విధానాలు,వివక్షతల ద్వారా రాజ్య వ్యవస్థ కార్మికుల్లో వర్గాలను ఎక్కువ తక్కువ బేధాలను సృష్టించే విధంగా ఉండకూడదు.దేశంలోని కార్మిక వర్గం అంతటికీ సామాజిక దృక్పధం ఉండాలన్నారు.దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు 44కోట్ల పైనే ఉన్నారు. కార్యక్రమంలో భీమ్ భారత్ జిల్లా నాయకులు సిహెచ్ అంకయ్య,మహిళా నాయకులు ఎస్‌కె బాజీ,మాతంగా భాగ్యరాజు,డి.రాధాకృష్ణ,తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఘనంగా పుచ్చలపల్లి జయంతి

గుంటూరు కల్చరల్,మే 1,ప్రభాతవార్త : పుచ్చలపల్లి సుందరయ్య తన నిజాయితీ, నిరాడంబరతతో త్యాగశీలతతో ప్రజాజీవితంలో ఒక నూతన ఒరవడిని సృష్టించి సమ సమాజస్థాపనకు,శ్రామిక లోకకళ్యాణానికి అంకిత భావంతో కృషిచేశారని అవగాహన సంస ్థ సభ్యులు నివాళులరి ్పంచారు కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ ప్రజాక్షేమమే పరమావధిగా ఉద్యమమే ఊపిరిగా ప్రజాసేవకు అంకితమై ఆడంబరాలకు,ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సుమారు 6దశాబ్ధాలకు పైగా రాజకీయ జీవితం గడిపిన కమ్యూనిస్టు గాంధీ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ తరుపున తొలి పార్లమెంట్ సభ్యునిగా,శాసన సభ్యునిగా ప్రజాభిమానం చూరగొన్నారని ప్రజసమస్యలపై కూలంకుషంగా అధ్యాయనం చేసి పార్లమెంట్‌కు,శాసనసభకు సుందరయ్య హాజరయ్యేవారన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ ్యులు గుప్తా,గోపాల కృష్ణారెడ్డి, జనార్ధనరావు,విశ్రాంత ఆర్టిసి అధికారి వి.ఎస్.ఎన్.మల్లేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

## కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు

చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త: ప్రజాప్రభుత్వం రాగానే రాష్ట్రంలోని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది అందరికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందిస్తామని మాజీమంత్రి, చిలకలూరిపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. వారి పెండింగ్ సమస్యలన్నీ కూడా త్వరితగిన పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. టిడిపి కార్యాలయంలో బుధవారం నర్సులు,



కాంపౌండర్ల అసోసియేషన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నర్సులు,కాంపౌండర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, విజ్ఞాన సంస్థల అధినేత లావు రత్తయ్యలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలలోకూటమి గెలుపుపై ఎవరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవలసిన అవసరం లేదని అన్నారు. చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ గెలుపు ఎప్పుడో ఖాయమైందని, భరీ మెజారిటీ సాధించేందుకే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. వివిధ సంఘాలు, అసోసియేషన్లు కూడా ఒక్క తాటిపై ఉండి తెలుగుదేశం కూటమికి మద్దతు ఇవ్వాలని ప్రత్తిపాటి కోరారు. వారంతా ఒక స్పష్టతతో ఉంటే తాను కూడా వారికోసం ఆలోచించి పనిచేస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. వారి న్యాయమైన కోర్కెలు తీర్చటానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు. వీరు లేకపోతే ఎంతోమంది ప్రాణాలు నిలిపే అత్యవసర సేవలు ప్రజలకు అందవని అన్నారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రాజారమేష్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ టి జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'కార్మిక వర్గాల జీవితాల్లో చీకట్లు నింపిన జగన్‌రెడ్డి'

చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త: రాష్ట్రంలోని శ్రామిక, కార్మిక వర్గాల జీవితాలలో చీకట్లు నింపిన నియంత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని మాజీమంత్రి, కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. అన్నంపెట్టే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కష్టంచేసే కార్మికులు పొట్టచేతబట్టుకొని వలస పోతుంటే ఇంకా ఈ రాష్ట్రం ఐదేండ్ల పాలనలో సాధించిన పురోగతి ఏమిటని



ప్రత్తిపాటి ప్రశ్నించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకలలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో ప్రత్తిపాటి పాల్గొని కేక్ కట్‌చేసి కార్మికులందరికి పంచి మేడే శుభాకాంక్షలు తెలియచేశారు. దేశానికి సంపద సృష్టించే కార్మికులు, కర్షకుల సంక్షేమమే లక్ష్యంగా రాబోయే తెలుగుదేశం కూటమి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని హామి ఇచ్చారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ప్రకటించిన మేనిఫెస్టోలో కూడా కార్మిక వర్గానికి సంబందించి అనేక సమస్యలపై పరిష్కారానికి భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. రాష్ట్రంలో అన్నివర్గాలను ఏ లోటు లేకుండా చూసుకునే భాద్యత చంద్రబాబుది అని ప్రత్తిపాటి మరోసారి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బోనం శ్రీనివాసరావు, సంఘ సభ్యులు, కార్మికులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'రాష్టానికి కావలసింది స్థిరమైన నాయకత్వం'

చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త: చిలకలూరిపేటకు, రాష్టానికి ఇప్పుడు కావలసింది స్థిరమైన నాయకత్వమని మాజీమంత్రి, కూటమి అభ్యర్థి తనయుడు ప్రత్తిపాటి శరత్ అన్నారు. చిలకలూరిపేటకు ప్రత్తిపాటి పుల్లారావు, రాష్టానికి చంద్రబాబు, పవన్, లోకేష్‌లు మాత్రమే ఆ నమ్మకాన్ని ఇవ్వగలరని అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెం గ్రామాలలో తన తండ్రి ప్రత్తిపాటికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్‌బాబుకు గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. ఈ సందర్భగా శరత్‌బాబు మాట్లాడుతూ నాయకులకు చెప్పిన మాయమాటలకు ఇక ఛాన్స్ ఇచ్చినా ఎంతగా విధ్వంసం, అవినీతి, ప్రజావ్యతిరేకపాలన సాగించవచ్చో ముఖ్యమంత్రిగా జగన్, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా,మంత్రిగా రజిని ప్రజలందరికి అనుభవంలోకి తెచ్చారని అన్నారు. అందుకే ఎవరూ అటువంటి పొరపాట్లు చేయవద్దని, చిలకలూరిపేటకు కొత్త బిచ్చగాళ్లమాదిరిగా హడావుడి చేస్తున్నవారిని అసలు పరిగణలోకి తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను స్థానికులకు అందించి వాటిగురించి వివరించారు. మే13వతేదీన జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట కూటమి యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలకు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా శరత్‌బాబు అభ్యర్థించారు.

## సాతులూరులో టిడిపి నేతల పర్యటన

నాదెండ్ల,మే1,ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామంలో టిడిపి నియోజకవర్గ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు,నరసరావుపేట యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తరుపున పార్టీ నాయకులు బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించి, ఆ పథకాలు ముద్రించిన కరపత్రాలను మహిళలకు అందజేశారు. సూపర్‌సిక్స్ పథకాల వల్ల ప్రతి ఇంటికి, ప్రతి మహిళకు, ప్రతి రైతుకు, యువతకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని వారు వివరించారు. మే13వతేదీన జరగనున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులైన ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట కూటమి యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలకు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, గ్రామ పార్టీ నాయకులు కోరారు.

## ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలో చేరిక

చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త: పట్టణంలోని 27వ వార్డుకు చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్దుమాల ప్రసన్నాంజనేయులు తన అనుచరులతో కలసి మాజీమంత్రి,



కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో పట్టణంలోని ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో బుధవారం పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ప్రత్తిపాటి ఆహ్వానించారు. మే13వతేదీన జరగనున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులైన ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట కూటమి యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలను గెలిపించడానికి తమ వంతు కృషిచేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 'బత్తినేని'కి అభినందన

చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త: పట్టణంలోని పురుషోత్తమపట్నం 31వ వార్డుకు చెందిన మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు ఇటీవల ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలో చేరారు. కాగా ఆతనికి పల్నాడుజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా జిల్లా పార్టీ అధ్యక్షులు నియమించారు. కాగా తన నియమకానికి కృషిచేసిన మాజీమంత్రి, కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలసి శ్రీనివాసరావు సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి బత్తినేనిని అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా బత్తినేని



మాట్లాడుతూ మే13వతేదీన జరగనున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులైన ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట కూటమి యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమపట్నంకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'టిడిపి, జనసేన, బిజెపి మేనిఫెస్టోతో జగన్‌పాలనకు చరమగీతం: బాలాజీ

చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి భరోసా ఇచ్చి, సంక్షేమం, అభివృద్ధిపాలన అందించే విధంగా టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పెంటేల బాలాజీ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ మేనిఫెస్టో కేవలం ఎన్నికల మేనిఫెస్టో కాదని, రాష్ట్రంలోని అన్నివర్గాలు, అన్నిప్రాంతాల ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు దర్పణంగా నిలిచిందని అభివర్ణించారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ రాష్ట్ర భవిష్యత్‌కు మేలుబాటలు వేసేందుకు రూపొందించిన దార్శనిక పత్రంగా ఉందని ప్రసంశించారు. అణగారిన వర్గాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ, వారి సామాజిక అభ్యున్నతికి భరోసా ఇచ్చేందుకు ఎంతో శ్రద్ధగా నిలిచిన కార్యచరణ ప్రణాళికను ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజానీకం .జేజేలు పలుకుతున్నాన్నారు. జగన్ పాలనకు ఈ మేనిఫెస్టో చరమగీతం పాడనున్నదని ఆయన వివరించారు. 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా యువతకు అనేక హామీలు ఇచ్చి వారిని మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చాక వారికి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో లక్షల ఎకరాల ప్రజల ఆస్తులను కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, కూటమి అధికారంలోకి రాగానే ఆ యాక్టును రద్దు చేస్తామని కూటమి అగ్రనాయకులు ప్రకటించడం శుభసూచకమని అన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కుట్రల కూటమికి ఓటమి తప్పదు: ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త : కుట్రలు చేస్తున్న కూటమికి ఓటమి తప్పదని.. ఖచ్చితంగా ప్రజలు బుద్ధి చెప్తారని...అభివృద్ధి, సంక్షేమం అందించిన వైకాపాదే విజయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని 34వ వార్డులోనూ, 7,8 వార్డుల పరిధిలోని ఇస్లాంపేట, వెంగళరెడ్డికాలనీలలో, కోటప్పకొండ రోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలు ఆదరిస్తున్న తీరు తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. నరసరావుపేటతో పాటు



రాష్ట్రంలోనూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ విజయాన్ని ప్రజలు ఇప్పటికే నిర్ణయించారని తెలిపారు. తెలుగుదేశంపార్టీకి ఎటువంటి విశ్వసనీయత లేదన్నారు.

## ఓటు అనే ఆయుధంతో వైకాపాను ఓడించండి : టిడిపి

నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త : ఓటు అనే ఆయుధంతో వైకాపాను ఓడించాలని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో, రొంపిచర్ల మండలంలోనూ విస్తృతంగా ఆయన పర్యటించారు. ఎన్నికలకు ముందు సిఎం జగన్ ప్రజలకు ముద్దులు పెట్టి అధికారంలోకి రాగానే ప్రజల నెత్తిపై భారాలు మోపాడని ఎద్దేవ చేశారు. ధరల బాదుడు, పన్ను పోటు తప్ప ప్రజలకు వైకాపా ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. ప్రజల ఆస్తులు, రైతుల భూములు కాజేసేందుకే టైటిల్ డీడ్ యాక్ట్‌ను ప్రభుత్వం అమలు చేయాలని కుట్ర చేస్తుందన్నారు. నియోజకవర్గంలో గ్రామ గ్రామాన తెలుగుదేశం ఎన్నికల ప్రచార కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఏపి ని కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలపై ఉందని, తమను పీడిస్తున్న అధికారపార్టీని ఓడించేందుకు తగిన సమయం ఆసన్నమైందని ఆ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



నకరికల్లు, మే 1 ప్రభాతవార్త : డాక్టర్ ఎం.వి.రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డాక్టర్ ఎల్.సృజన లు బుధవారం తెలియజేశారు. దేచవరం గ్రామంలో ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఉచిత వైద్య సేవలకు గ్రామ ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. మొత్తం 67 మందికి పైగా వైద్య పరీక్షలను చేయించుకున్నారు. వీరిలో శుక్లం ఉన్నవారు 23 మందిగా గుర్తించారు. మరో 28 మందికి కళ్ళజోళ్ళు అవసరమని వైద్యులు నిర్ధారించారు. భవనం రమణారెడ్డి వారి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యసేవలను అందించినట్లు హాస్పటల్ ఎం.డి. డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి తెలియజేశారు.

## మహాత్మా గుడి ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్యయాత్ర

నరసరావుపేట టౌన్, మే 1 ప్రభాతవార్త : మహాత్మా గుడి ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్యయాత్రను బుధవారం నిర్వహించారు. మే 13న జరగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పట్టణాలు, గ్రామాలలో తమ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని చైతన్యయాత్రలను నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక అభయాంజనేయస్వామి దేవస్థాన ప్రాంతంలో జరిగిన విశ్రాంత ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంట్యాక్స్ ఎం.భూపాల్‌రెడ్డి ఈ కార ్యక్రమాన్ని ప్రారంభించారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార ్యక్రమంలో సింగం యోగాంజనేయశర్మ, ఇ.ఎం.స్వామి, ఏపి మధుకుమార్, ఎం.శ్రీపాల్‌రెడ్డి, కృష్ణారావు, సి.హెచ్.రామిరెడ్డి, నర్సా రెడ్డి పాల్గొన్నారు.

## ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

నరసరావుపేట టౌన్, మే 1 ప్రభాతవార్త : ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ అధ్యక్షులు మౌలాలి, షేక్.కరిముల్లా, రియాజ్, ఆరిఫ్, మసూద్, ఖాదర్‌బాషా, పొదిలి ఖాజా తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీతో ఎంఐఎం ముందుకు వెళ్తుందన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఎన్డీయేతో పొత్తు పెట్టుకొని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తమ స్వార్థ రాజకీయాలను, కుట్రలను మరోసారి బయటపెట్టారన్నారు. బిజెపి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని ఎంఐఎం నాయకులు తెలిపారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

సత్తెనపల్లి, మే 1 ప్రభాతవార్త : ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. 138వ మే డే సందర్భంగా సత్తెనపల్లిలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే వేడుకలను బుధవారం నిర్వహించారు. ఏపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అమరావతి బస్టాండ్ సెంటర్‌లో సుభాని జెండాను ఆవిష్కరించారు. పిడబ్ల్యూడి వర్క్‌షాప్ నాయకులు కంభాల శ్రీనివాస్, సత్తెనపల్లి ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు రమణారెడ్డి, హయ్యర్ బస్సు యూనియన్ నాయకులు ఈసిరెడ్డి అంజిరెడ్డి మే డే వేడుకల్లో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నరిశేటి వేణుగోపాల్, ఇర్మియా, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## 'కన్నా'కు ఘనస్వాగతం

సత్తెనపల్లి, మే 1 ప్రభాతవార్త : మాజీమంత్రి, టిడిపి నియోజకర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. కొమెరపూడి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఆయనకు పాలాభిషేకం చేస్తూ స్వాగతం పలికారు. గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతన్నలకు ఏడాదికి రూ.20 వేలు, 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రక్షిత త్రాగునీరు, ఏడాదికి మూడు సిలెండర్లు తెలుగుదేశంపార్టీ హామీలు అని కన్నా తెలియజేశారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసేవన్నీ మోసాలన్నారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'కార్మికలోకం పొట్టకొట్టిన జగన్‌రెడ్డి'

వినుకొండ,మే1,ప్రభాతవార్త: జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలన కార్మికలోకం పొట్టకొట్టిందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. జీ.వీ మాట్లాడుతూ జగన్ విధానాల వల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. జీతాలు పెంచకుండా అదనపు పనిభారం మోపుతున్నారన్నారు. తెదేపా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## తెదేపాలో పలువురి చేరిక



వినుకొండ,మే1,ప్రభాతవార్త: బొల్లాపల్లి మండలం మేళ్ళవాగు, గండిగనుమల నుంచి 25 కుటుంబాలు వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు తెదేపా కండువాలు వేసి ఆహ్వానించారు. జరగనున్న ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించినున్నట్లు జీ.వీ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'అనితర సాధ్యుడు కాసు వెంగళరెడ్డి'



చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీ రాజకీయాలలో అనుకున్నది సాధించేవరకు పట్టువదలని విక్రమార్కుడిలా అహరహం శ్రమించి ఘనవిజయాలను సాధించిన అనితర సాధ్యుడు కాసు వెంగళరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి యం రాదాకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాసు వెంకగళరెడ్డి వర్దంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కాసు వెంగళరెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో జన్మించి రాష్ట్ర రాజకీయాలను తన కనుసన్నలతో శాసించిన రాజనీతిజ్ఞుడు కాసు వెంగళరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బేతంచర్ల రామకోటేశ్వరరావు, గోవిందు శంకర శ్రీనివాస్, ఉప్పుటూరి అనిల్‌కుమార్, ఇంటూరి భవాని, నసీరుద్దిన్, అన్నపురెడ్డి ఈశ్వర్, చిలకా నాగరాజు, కారుచోల స్వప్నకుమార్, షేక్ భాష, షేక్ మహ్మద్ రఫీ, పల్లెపోగురాజు, షేక్‌బాబు, మునీర్, మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాంబాబు, షేక్ ఖాసీం, సైదా, ఫక్రుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త : ల్యాండ్ టైటిల్ యాక్ట్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని, దీనిపై ఉద్దేశపూర్వకంగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన నేత పవన్‌కళ్యాణ్ బురదచల్లుతూ కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఫేక్ జీవోను బయటకు తీసుకువచ్చారని తెలిపారు. అన్ని సర్వేలు వైకాపా పార్టీకి అనుకూలంగా ఉండటంతో ఏం చేయాలో తెలియక ఇటువంటి మోసాలకు ప్రయత్నిస్తున్నారన్నారు. భూముల రీ సర్వే వలన లక్షల ఎకరాలు క్లియర్‌గా హద్దులు ఉండటంతో పాటు రైతులకు న్యాయం జరిగిందన్నారు. అమరావతి భూములు దోచుకుంది టిడిపియేనన్నారు. వైకాపా మేనిఫెస్టో అంటే ప్రజలకు ఒక నమ్మకం, విశ్వసనీయత అన్నారు.

## 'ప్రజల అభివృద్ధే లక్ష్యంగా టిడిపి అడుగులు'

నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త : ప్రజా అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం అడుగులు వేస్తుందని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం నియోజకవర్గంలో పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.



అదే విధంగా పట్టణంలోనూ డాక్టర్ అమూల్యతో పాటు డాక్టర్లు విజేత, డాక్టర్ కంకణంపాటి భారతీదేవి, డాక్టర్ హిమజ, డాక్టర్ హారికలు పర్యటించి డాక్టర్ అరవింద్‌బాబుకు మద్దతుగా 11వ వార్డులో ప్రచారం నిర్వహించారు. పార్టీలో చేరుతున్నవారితో వైఎస్సార్‌సీపీకి చెమటలు పడుతున్నాయని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ప్రచారంలో ప్రజలు తమకు పలుకుతున్న స్వాగతాలు, హారతులు తమ విజయానికి సంకేతాలుగా ఆయన తెలిపారు. అధికారపార్టీ నుండి తెలుగుదేశంలోకి వచ్చేవారి సంఖ్యలో రోజు రోజుకి వందలుగా పెరిగిపోతుందన్నారు. వైకాపా ఖాళీ కావడం ఖాయమవుతుందని తెలిపారు. అదే విధంగా ఆర్యవైశ్య నాయకులు నాగసరపు సుబ్బరాయగుప్తా, కపలవాయి విజయ్‌కుమార్‌లు పలు ప్రాంతాల్లో పర్యటించి తెలుగుదేశానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## శ్రీచక్ర సిమెంట్స్‌లో మేడే వేడుకలు



కారంపూడి, మే 1 ప్రభాతవార్త: శ్రీచక్ర సిమెంట్స్ ఫ్యాక్టరీలో మేడే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఫ్యాక్టరీ డీజీఎం కేవీఆర్ మూర్తి, అసిస్టెంట్ జనరల్ మేనేజరు పి.బాలమురళీకృష్ణ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని కార్మికులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచక్ర సిమెంట్స్ సలహాదారు రాజేంద్ర ప్రసాద్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బి.సత్యలింగమూర్తి, వివిధ శాఖల అధిపతులు, కార్మికులు పాల్గొన్నారు.

## 'పేదల తలరాతలు మార్చేలా పథకాలు'



కారంపూడి, మే 1 ప్రభాతవార్త: పేదల తలరాతలు మార్చే పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గంలోని పేద ప్రజలందరికీ పథకాలు అందించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆశీర్వదించి సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని రామకృష్ణారెడ్డి తల్లి రాములమ్మ, సోదరి జవ్వాజి నాగమణి అన్నారు. బుధవారం మండలంలోని పేటసన్నెగండ్ల, శ్రీచక్రసిమెంట్స్ ఫ్యాక్టరీ, లక్ష్మీపురం, మిరియాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ వారి కుటుంబాల ఆర్థిక అభ్యున్నతిని సాధిస్తున్నాయని అన్నారు. మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రామకృష్ణారెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని, అలాగే పార్లమెంటు అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించుకోవాలని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిన సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షేక్ షఫి, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం, కొమ్ము చంద్రశేఖర్, చిలుకూరి చంద్రశేఖర్, లక్ష్మీపురం సర్పంచ్ బాలసైదులు, వజ్రాల వెంకట్రామిరెడ్డి, దారెడ్డి ప్రభాకరరెడ్డి, దోర్నాల సాంబిరెడ్డి, చల్లా ప్రసాద్, వేముల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఫస్ట్ ర్యాంకు



కారంపూడి, మే 1 ప్రభాతవార్త: స్థానిక మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షల్లో మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి బిట్రా రిత్విక్ శ్రీనివాస్ 84 మార్కులతో మండల ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు విద్యాకమిటీ ఛైర్మన్ బండ్ల అప్పారావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి రిత్విక్‌శ్రీనివాస్‌ను మండల విద్యాశాఖ అధికారులు టి.రవికుమార్, కాంతారావులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా మేడే వేడుకలు

కారంపూడి, మే 1 ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 138వ మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. కారంపూడి బస్టాండ్ సెంటర్లో కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా జెండా ఆవిష్కరణ చేశారు. ఆదినారాయణ కాలనీలో స్థూపం ఎసెంటర్లో కారంపూడి పట్టణ




కార్యదర్శి సూర్య హనుమంతరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఆదినారాయణ కాలనీలో మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకటశియ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ గత 37 సంవత్సరాల నుంచి కార్మికులు తమ శ్రమను వెచ్చించి సాధించుకున్న కార్మిక హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికేలా కార్మికులందరూ ఐక్యమై అలాంటి ప్రభుత్వాలను గద్దె దించాలన్నారు. కార్మిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మేకపోతు మేకపోతు చిన్నకోటిరెడ్డి, ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, లెనిన్‌బాబు, శ్రీను, నూనె వెంకటేశ్వర్లు, సైదాబీ, శశిదేవి, కొమురకొండ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పుట్టిన పార్టీ వైసీపీ : రామకృష్ణారెడ్డి

వెల్దుర్తి, మే 1 ప్రభాతవార్తః పేద ప్రజల కోసమే పుట్టిన పార్టీ వైసీపీ అని మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండాది గ్రామంలో బుధవారం ఆయన ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమాన గౌరవాన్ని ఇస్తూ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించారన్నారు. కార్పోరేషన్లు ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాలకు ప్రత్యేకంగా మహిళలకు పెద్ద పీట వేసిన వైసీపీని ప్రజలు ఆదరించాలని, ముఖ్యమంత్రి అభీష్టం మేరకు 175కు 175 స్థానాలను 25కు 25 ఎంపీ స్థానాలను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. టీడీపీ నేత చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ఏనాడూ నిలబెట్టుకున్న పాపాన పోలేదని, ప్రతి విషయంలో అబద్ధాలతో కాలం గడుపుతూ అందలం ఎక్కాలని ప్రయత్నిస్తుంటాడన్నారు. టీడీపీ మోసపూరిత వాగ్దానాలను నమ్మకుండా జగన్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల



13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని మంచి మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులి త్రినాథ్‌రెడ్డి, శీలం సైదారెడ్డి, ఎంపీటీసీ పేరిపోగు కాంతారావు, వైసీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సులో ఉచిత శిక్షణ

వెల్దుర్తి, మే 1 ప్రభాతవార్తః యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యాన ఉచిత బ్యూటి పార్లర్ కోర్సును అందిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ జీవీ కుమార్ తెలిపారు. ఈ శిక్షణకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతులు, మహిళలకు అవకాశం ఉందన్నారు. కోర్సులో భాగంగా 30 రోజులపాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. 19 నుంచి 45 సంవత్సరాల వయో పరిమితి గల వారు ఈ శిక్షణకు అర్హులని, ఆసక్తి ఉన్న వారు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, నాలుగు పాసుపోర్టు సైజు ఫోటోలను యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, 14-1-14, ఓల్డ్ బ్యాంకు స్ట్రీట్, కొత్తపేట, గుంటూరుకు పంపించాలని, సంప్రదింపుల కోసం ఫోన్ః 08632336912, సెల్ః 9700687696 నంబర్లకు కాల్ చేయాల్సిందిగా కోరారు. ఈనెల 17 నుంచి ఈ కోర్సు ప్రారంభమవుతున్నట్లు చెప్పారు.

## పవన్ కల్యాణ్‌ను ఓడించలేరు: 'ముద్రగడ'పై జనసేన నేతల ఆగ్రహం

మాచర్ల, మే 1 ప్రభాతవార్తః మీ నాయన వచ్చినా పవన్ కల్యాణ్‌ను ఓడించలేరు.. పేరు మార్చుకొని రాజకీయ సన్యాస తీసుకోవడానికి రెడీగా ఉండాలని ముద్రగడ్డ పద్మనాభంపై జనసేన నేతలు విరుచుకుపడ్డారు. బుధవారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు.



కాపు ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాల్లో తన ఉనికి కోసమే పనిచేస్తున్న పద్మనాభం ఆనాడు ప్రజారాజ్యం పార్టీకి, ఇప్పుడు జనసేనకు మద్దతు తెలపకుండా పవన్ కల్యాణ్‌ను ఓడించకపోతే పేరు మార్చుకుంటా అనడం విచారకరమన్నారు. ముద్రగడ్డను కాపులు తరిమే రోజులు దగ్గరపడ్డాయన్నారు. పులి హరి, నక్షత్రపు ప్రసాదరావు, కూరాకుల కోటేశ్వరరావు, తోటకూర శ్రీనివాసరావు, రామిశెట్టి సైదారావు, జక్కా నరసింహారావు, గబ్బూరి ఏడుకొండలు, సంచుల శ్రీనివాసరావు, నార్ల అంకారావు, గొబ్బూరి శివప్రసాద్, కూరాకుల హరీష్, గోపి పాల్గొన్నారు.

## 'ఓటు హక్కు వినియోగించుకోవాలి'



మాచర్ల, మే 1 ప్రభాతవార్తః ఎన్నికల్లో ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టణ ఎస్ఐ గోపాల్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో బుధవారం పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం పట్టణ వాసులతో మాట్లాడారు. ఘర్షణలకు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 'కూటమి'కి కుట్రలే తెలుసు: పీఆర్కేకు అభివృద్ధి చేయడమే తెలుసు: రమా రామకృష్ణారెడ్డి

మాచర్ల, మే 1 ప్రభాతవార్తః కుట్రలు, కుతంత్రాలు పన్నడం తప్ప కూటమికి అభివృద్ధి అంటే ఏంటో తెలియదు.. తన భర్త పీఆర్కేకు నియోజకవర్గ ప్రజలకు మంచి చేయడం, అభివృద్ధి చేయడం మాత్రమే తెలుసునని, కుట్రలు తెలియదని వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమా రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి పేద బిడ్డకు బంగారు భవిష్యత్ వైసీపీతోనే



సాధ్యమన్నారు. పట్టణాభివృద్ధి తన భర్త పీఆర్కేతోనే జరుగుతుందన్నారు. రెండు దశాబ్దాలుగా పిన్నెల్లి కుటుంబం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ వచ్చిందని గుర్తు చేశారు. పట్టణంలోని ప్రతి వార్డులో కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, వీధిదీపాలు, తాగునీటి వసతి కల్పించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పదవులు అందించారన్నారు. పీఆర్కే వంటి సమర్థవంతమైన నాయకుడ్ని ప్రజాప్రతినిధిగా ప్రతి నియోజకవర్గం కోరుకుంటుందన్నారు. ఆ అదృష్టం మనకు మాత్రమే దక్కిందని, దాన్ని జారవిడుచుకోకూడదని అన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పీఆర్కే వెంట నిలిచామని సగర్వంగా చెప్పాలన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా స్థానికంగా ఉంటూ ప్రజలకు అండగా నిలిచామన్నారు. నాలుగుసార్లు తన భర్తకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, మరో మారు కూడా ఆదరించి ఆశీర్వదించాలన్నారు. తన భర్త పీఆర్కేను అఖండ మెజార్టీతో గెలిపించి మాచర్ల నియోజకవర్గాన్ని జగనన్నకు కానుకగా అందించాలన్నారు. వార్డుకు చేరుకున్న రమారామకృష్ణారెడ్డికి వార్డు వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటా కుటుంబసభ్యురాలిగా ఆదరించారు. పీఆర్కే గెలుపే తమ లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## ప్రజలను ఆకట్టుకునేలా 'ఉమ్మడి' మేనిఫెస్టో: 'యరపతినేని'

పిడుగురాళ్ల, మే 1 ప్రభాతవార్తః ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకునేలా ఉందని కూటమి గురజాల నియోజకవర్గ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక్కో పథకం ఒక్కో రీతిన ప్రజలను



ఆకర్షించేలా ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం మేనిఫేస్టోలో పెన్షన్‌ను రూ. 3500కు చేరిస్తే కూటమి ప్రభుత్వం రూ. 4 వేలను ప్రకటించిందని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే రూ. 4 వేల పెన్షన్ ఏప్రిల్ నెల నుంచే అమలు చేస్తామన్నారు. దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తి వికలాంగులకు రూ. 10 వేలు పెన్షన్ అందిస్తామన్నారు. పెన్షన్ పెంపుదల వైసీపీకి పెద్ద షాక్ అన్నారు. అనంతరం మైనార్టీ రాష్ట్ర నేత ఇక్బాల్‌తో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కూటమి నేతలు పాల్గొన్నారు.

## ముస్లింలకు మేలు జరిగేలా ఉమ్మడి మేనిఫెస్టో

పిడుగురాళ్ల, మే 1 ప్రభాతవార్తః కూటమి విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోలో ముస్లింలకు ఎంతో మేలు చేసేలా ఉందని ముస్లిం నేతలు అన్నారు. గురువారం వారు పట్టణంలో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ఉపయుక్తంగా మేనిఫెస్టో ఉందన్నారు. ప్రధానంగా హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ. లక్ష కేటాయించడం, ఎటువంటి షరతులు లేకుండా దుల్హన్ పథకం, ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజానాలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనాలు, మసీదుల మరమ్మతులకు రూ. 5 వేలు, పండుగ కానుకలు నూరుబాష్, దూదేకుల ప్రతియేటా రూ. 100 కోట్లు కేటాయించి సంక్షేమం



అందించడం ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలమంతా ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలిచి గెలిపించుకుంటామన్నారు. యరపతినేని హజ్ యాత్రకు వెళ్ళిన ఒక్కో ముస్లింకు రూ. లక్ష చొప్పున 48 మందికి అందించారని గుర్తు చేసుకున్నారు. కూటమి అందించే రూ. లక్షతోపాటు యరపతినేని రూ. లక్ష కలిపి రూ. 2 లక్షలు అందించడం మైనార్టీల పట్ల యరపతినేనికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, యరపతినేనికి మైనార్టీలమంతా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ బాజాబాజీ, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌అలీ, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ మదీనా, నస్సేసా, దూదేకుల ఖాసిం, ఉపాధ్యక్షుడు వాహిద్ బుడే, షేక్ జానీ, ముస్తఫా, టీఎన్ఎస్‌యూసీ మున్నా, దస్తగిరి, మహ్మద్ రఫి, ఖాసిం, అమీర్, టిపి సుభాని, ఇమ్రాన్, బాజీ, అఫీసాబ్, అబ్దుల్, కృష్ణ్, కరిముల్లా, రహీం అఫిసాబ్, ముస్తాపా అఫిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

గురజాల, మే 1 ప్రభాతవార్తః పట్టణంలోని మందపాటి నాగిరెడ్డి భవన్‌లోని సీపీఐ కార్యాలయంలో గురువారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్,



శ్రీఆంజనేయ స్కూల్, కాలేజీ బస్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు ఆరికట్ల ఆదిరెడ్డిలు కార్మిక జెండాను ఎగురవేశారు. హుస్సేన్ మాట్లాడుతూ ఎంతో మంది కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా మేడే వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. కార్మికులంతా 8 గంటలు మాత్రమే పనిచేస్తున్నారంటే దీని వెనుక కార్మికుల ఎంతో మంది కష్టం దాగుందన్నారు. కార్మిక హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పిచ్చయ్య, ఏఐటీయూసీ నాయకులు నాగేంద్రం, జక్కా శ్రీను, షేక్ ఇబ్రహీం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం రావాలంటే వైసీపీని గెలిపించాలి: మురళీధరరెడ్డి

గురజాల, మే 1 ప్రభాతవార్తః ప్రతి ఇంటికి, పేదవాడికి సంక్షేమం రావాలంటే వైసీపీని గెలిపించుకోవాలని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి అన్నారు. గురజాల పట్టణంలో బుధవారం సాయంత్రం రెండు, మూడు వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారంపూడి రోడ్డులోని స్టేట్ బ్యాంకు వెనుక లైను, వెంకటరమణ కాలనీ, శ్రీరాంపురంలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంగా ఉన్న గురజాలను పట్టణంగా మార్చడం, దాచేపల్లిని నగరపంచాయతీ చేయడం, సుందరీకరణ, నడిమావలు, వాలంటరీ వ్యవస్థ, పింఛన్ల పెంపుదల, మరెన్ని వైద్య సేవలతో ఆరోగ్యశ్రీ అందుబాటులోకి తెచ్చి కార్పొరేట్ వైద్యం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలు వసన్నయ వీరారెడ్డి, వైస్ ఛైర్మన్ బడేజాని, కౌన్సిలర్ సుభాని, నాగులు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటింగ్ యంత్రాలను కేటాయించాం

బాపట్ల, మే 1, ప్రభాతవార్త: పోలింగ్ కేంద్రాలకు అత్యంత పారదర్శకంగా ఓటింగ్ యంత్రాలను కేటాయించామని జిల్లా ఎన్నికల అధికారి పి. రంజిత్‌బాష తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో



భాగంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళసింగ్, ఖాజాన్‌సింగ్ సమక్షంలో బుధవారం రెండవవిడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ పరిదిలోని 1766 పోలింగ్ కేంద్రాలకు 2166 బ్యాలెట్ యూనిట్లు, 2166 కంట్రోల్ యూనిట్లు, 2528 వివిప్యాడ్స్ యంత్రాలను ర్యాండమైజేషన్ ద్వారా కెటాయించామన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు ఆన్‌లైన్ ద్వారా ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు చెపట్టిన ర్యాండమైజేషన్‌ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సిత్తిబాబు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అభ్యర్ధులు తదితరులు పాల్గొన్నారు.

## సంకీర్ణ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

బాపట్లరూరల్, మే1, ప్రభాతవార్త: సంకీర్ణ కూటమితోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని టిడిపి. బిజెపి, జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలో వేగేశన స్వగృహంలో బుధవారం నల్లమోతువారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు నరేంద్రవర్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త సైనికుల వలే పనిచేసి పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు. నల్లమోతువారిపాలెం గ్రామ వైసిపి ఇన్‌చార్జ్ కుంటా రత్నబాబు అద్వర్యంలో ఆయన తోపాటు సుమారు 30 మందికి పైగా టిడిపిలో చేరారు. గ్రామ వైసిపి ఇన్‌చార్జ్ కుంటా రత్నబాబు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. టిడిపిలో చేరిన వైసిపి నాయకులు మార్కెట్ యార్డు డైరెక్టర్ కుంటా సూరయ్య, ఇకుమర్తి రావునాగాంజనేయులు, సాయి, రంగారావు, మాడా శేషగిరిరావు, మాడా రాంబాబు, ఇక్కుర్తి సాంబయ్య, ఇక్కుర్తి పూర్ణచంద్రరావు, తాండ్ర అధినారాయణ, తాండ్ర సుబ్బారావు, మాడా సాంబయ్య, తిరుపతిరావు, మాడా నాగాంజనేయులుకు వేగేశన పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు.

## శ్రమ దోపిడీ నియంత్రణ ఫలితమే మేడే

పొన్నూరు, మే 1, ప్రభాతవార్త: శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాట ఫలితమే మే డే అని వైకాపా జిల్లా వాణిజ్య విభాగం మాజీ అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా అన్నారు. మే డే దినోత్సవాన్ని



పురస్కరించుకొని కసుకర్రు రోడ్డులో జరిగిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. లెనిన్ కారల్ మార్క్స్ వంటి పోరాటయోధుల ఫలితమే మేడే అని చెప్పారు. బూర్జువా పెత్తందారిలకు వ్యతిరేకంగా శ్రమ దోపిడీని అరికడుతూ శ్రమకు తగిన ఫలితాన్ని కార్మికులు, శ్రామికులు చేసిన పోరాట పటిమకు ప్రతిఫలమే కార్మిక దినోత్సవం అని చెప్పారు. తొలుత మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రోశయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## వలంటీర్ల రాజీనామా

పొన్నూరు, మే 1, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మళ్ళీ గెలుపొంది రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగించాలని కోరుతూ పలువురు వాలంటీర్లు రాజీనామాలు చేశారు. మండల పరిధిలోని మునిపల్లె సచివాలయం పరిధిలోని 14మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను సర్పంచి కూచిపూడి స్వరూపరాణికి అందజేశారు. జగన్మోహనరెడ్డి గెలుపుకు కాంక్షిస్తూ ఎన్నికల్లో జగన్‌కు మద్దతుగా ఉండేందుకు రాజీనామాలను చేసినట్లు వారు చెప్పారు. సర్పంచి స్వరూపరాణి మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్ళల్లో అందించి పేదల హృదయాలను గెలుచుకున్నారని చెప్పారు.

## 'మందపాటి'ని కలిసిన గూడవల్లి



పొన్నూరు, మే 1, ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన మందపాటి శేషగిరిరావును పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ గూడవల్లి గంగాధరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడిగా నియామకమవడం పట్ల అభినందనలు తెలిపారు. మందపాటి ఆధ్వర్యంలో వైకాపా మరింత అభివృద్ధిని చాటుకొంటుందని ఆకాంక్షించారు. రానున్న కాలంలో మందపాటి వైకాపా పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారని తెలిపారు.

## చిదంబరంను కలిసిన పొందుగల



పొన్నూరు, మే 1, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నూతనంగా ఎన్నికైన హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిదంబరంను పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని పొందగలకు చిదంబరం సూచించారు. అవసరమైన సలహాలు, సూచనలకు ఎప్పుడైనా తనను కలవవచ్చని చిదంబరం చెప్పినట్లు పొందుగల చెప్పారు.

## కమత్యంతోనే సమస్యల పరిష్కారం

పొన్నూరు, మే 1, ప్రభాతవార్త: కార్మికులంతా ఐకమత్యంతో ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని పౌరహక్కుల సంఘం నేత డాక్టర్ టి. రాజారావు అన్నారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులంతా ఏకమై పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ళు తప్ప అన్న నినాదంతో ముందుకు సాగాలన్నారు. అనేక



పోరాటాల ద్వారానే ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎఐటియుసి నాయకుడు ఆరేటి రామారావు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆర్టీసి డిపో వరకు కార్మికుల ర్యాలీజరిగింది. ఎఐబేగ్, షేక్ కరిముల్లా, గోగినేని పరశురామయ్య, సత్యనారాయణ, రోశయ్య, రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చును పరిశీలకులకు చూపించాలి



పొన్నూరు, మే 1, ప్రభాతవార్త: సాధారణ ఎన్నికల్లో పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రతి ఒక్కరూ వారి ఎన్నికల ఖర్చులను రిజిష్టరులో మోదు చేయాలని రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి ఆదేశించారు. ఆ విధంగా నమోదు చేసిన ఖర్చుల రిజిష్టరును, బిల్లులను మే 3,7,12వ తేదీలలో ఎన్నికల వ్యయ పరిశీలకుల తనిఖీకి హాజరు కావాలని కోరారు. అభ్యర్థులు ఆయా తేదీలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు తప్పకుండా అభ్యర్థి కానీ, అతని తరుపు ఏజెంట్ ద్వారా కానీ ఎన్నికల ఖర్చుల రిజిష్టరును వ్యయ పరిశీలకులతో తనిఖీ చేయించుకోవాలన్నారు. ఆ విధంగా జరగని పక్షంలో 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్10(ఎ) ప్రకారం అనర్హతకు గురవుతారని తెలిపారు.

## 'ఎన్నికల నిబంధనలను పాటించాలి'



రేపల్లె, మే 1, ప్రభాతవార్త :ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పాటించాలని ఆర్వో హేలా షారోన్ అన్నారు. బుధవారం మండలంలోని పేటేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలకు అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నామని ఆర్వో హేలా షారోన్ అన్నారు. నియోజకవర్గంలోని 264 పోలింగ్ బూతులకు సంబంధించి ప్రెసిడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రెసిడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.


## ఘనంగా మేడే వేడుకలు



రేపల్లె, మే 1, ప్రభాతవార్త : మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యపోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు, సిపియం నాయకులు సిహెచ్ మణిలాల్ అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ వద్ద ఆర్టీసి బస్టాండ్, గవర్నమెంట్ హాస్పటల్ వద్ద అరుణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతార్జతీయ కార్మిక దినోత్సవం మేడే ద్వారా కార్మికులు సాధించుకున్న 8 గంటల పనిని నేడు కార్పొరేట్ కంపెనీలు స్వార్థం కోసం కేంద్ర ప్రభుత్వం 12 గంటలుగా మారి ్చందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, లక్ష్మణ్‌రావు, రమేష్, బాబు, ధర్మరాజు, సాయి ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'కార్మిక హక్కులను పరిరక్షించాలి'

రేపల్లె, మే 1, ప్రభాతవార్త : కార్మిక హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మేడేను పురస్కరించుకొని సిపిఐ కారా ్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేసేలా



ఉండాలని, చేయి చాచే విధానాన్ని విడనాడాలని ఆయన సూచించారు. పిల్లలను విద్యాబుద్దలను నేర్పించి దాన గుణం నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగాంజనేయులు, బాలాజి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి మునిసిపల్ మాజీ చైర్మన్ 'నరాలశెట్టి'

బాపట్ల, మే 1, ప్రభాతవార్త: బాపట్ల మున్సిపల్ మాజి చైర్మన్, వైసిపి మాజి పట్టణ అదృక్షులు, కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ నరాలశెట్టి ప్రశాషరావు బుధవారం వేగేశన నరేంద్రవర్మ అధ్వర్యంలో మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. వైసిపి పట్టణ అధ్యక్షుడుగా గత పది సంవత్సరాలుగా పార్టీలో క్రీయాశీలంకంగా పనిచేస్తూ పార్టీ



బలోపేతానికి విశేషంగా కృషి చేసిన నాయకుడు నరాలశెట్టి ప్రకాషరావు, ఆయన పార్టీలో జరుగుతున్న పరిణామాలకు ఆయన పార్టీలో ఇమడలేక గత కోన్ని నెలల క్రితం పట్టణ అద్యక్ష పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి పార్టీకి, రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. అయితే పట్టణంలో కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రకాషరావు కు అన్ని వర్గాలలో ప్రత్యేక గుర్తింపు ఉన్న నాయకుడిగా మంచి పేరు ఉంది. ఆయన పయనం ఎటువైపు అంటూ పట్టణ ప్రజలు గత కొంత కాలంగా చర్చించుకుంటున్నారు. ఆయన తిరిగి మరళా వైసిపిలో కొనసాగుతారా లేక కాంగ్రెస్ పార్టీలో చేరతారా అనేది నేటి వరకు ప్రజల్లో ఉన్న అలోచన. కాని అనూహ్యాంగా ఉమ్మడి అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ నాయకత్వంలో పనిచేయాలనే ఉద్ధేశ్యంతో ఆయన కోరిక మేరకు తెలుగుదేశం పార్టీ తీర్ధ పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నరాలశెట్టి ప్రకాషరావు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు తాను ఎంతగానో కష్టపడ్డానన్నారు. అయినా వైసిపిలో తనకు తగిన ప్రాదాన్యత, గుర్తింపు ఇవ్వకపోవడ వలననే తాను పార్టీ మారానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే ద్యేయంగా పనిచేసి వేగేశన నరేంద్రవర్మను అత్యదిక మెజార్టీతో గెలిపించడానికి పని చేస్తానన్నారు. వేగేశన నరేంద్రవర్మ అధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మాజి కౌన్సిలర్‌లు టిడిపి కండువా కప్పుకున్నారు. వారిలో పట్టణ మాజి కౌన్సిలర్ తిరుమలశెట్టి సాంబశివరావు, దగ్గుమళ్ళ దర్మారావు, బోగిరెడ్డి రమేష్‌రెడ్డి, కొటికల పూడి సురేష్, అవినాష్ నాయుడు, తదితరులు పార్టీ కండువా కప్పుకున్నారు.

## సముద్రంలో ఇద్దరి యువకుల ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బంది

బాపట్లరూరల్, మే 1, ప్రభాతవార్త: సూర్యలంక సముద్ర తీరంలో కొట్టుకుపోతున్న ఇద్దరు యువకుల ప్రాణాలకు జిల్లా పోలీసులు కాపాడిన సంఘటన బుధవారం సముద్రతీరంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలం సెలవులు కావడంతో సముద్రతీరప్రాంతానికి యాత్రికులు, పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున జిల్లాలోని ఓడరేవు, సూర్యలంక సముద్రతీరంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విహారానికి తీరానికి వచ్చే యాత్రికులు తప్పని సరిగా పోలీస్ సూచనలు పాటించాలన్నారు. గుంటూరు జిల్లా



మంగళగిరి పట్టణానికి చెందిన బానుప్రకాష్, కిరణ్‌బాబు స్నేహితులతో పాటు సూర్యలంక సముద్రతీరానికి విహారానికి వచ్చారన్నారు. సముద్రంలో సరదాగా స్నానమాచరిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి ఇద్దరు యువకులు సముద్రంలో కొట్టుకుపోతుండగా అక్కడ విదులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు తమప్రాణాలను సైతం లేక్క చేయకుండా ఇద్దర్ని సురక్షితంగా రక్షించారు. యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ నాగరాజు, హెజిలు నరసింహామూర్తి, శ్రీనివాసరావు, నాగరాజు, గజ ఈతగాళ్ల సత్యనారాయణ నాగేశ్వరరావు, ఆంజనేయులు, శివకోటేశ్వరరావులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు పనిచేయాలి

బాపట్లరూరల్, మే1, ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు పనిచేయాలనిరాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు ఎంఎస్ నీనా నిగం సూచించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోవ్యయ పర్యవేక్షణ కమిటి, అనుభంద విభాగాలతో బుధవారం జిల్లా కలెక్టర్‌తో కలిసి అమె సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభపెట్టె మద్యం, నగదు, బహుమతుల పంపిణిని అధికారులు పూర్తిగా అరికట్టాలన్నారు. నగదు చేతులు మారకుండా పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. అక్రమ రవాణా తరలింపులను అరికట్టడానికి జిల్లా సరిహద్దులలో నియమించిన టీమ్‌లు 24గంటలు పనిచేయాలన్నారు. అధికారులంతా ఎన్నికలు జరిగే వరకు నిబద్దతతో విదులు నిర్వహించాన్నారు. ఆరోగ్య కరమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లా సరిహద్దులో ప్రయాణించే అవాహనాలన్నింటిని తనీఖీ చేయాలన్నారు. ఒక వ్యక్తి నుంచి 10 మందికి యూపిఐ ద్వారా నగదు బదిలీ చేసినప్పటికి



బ్యాంకుఅధికారుల సహాకారంతో వివరించాలన్నారు. హో టల్స్, బార్‌లలో మద్యం విక్రయాలు అధికంగా నమోదైతే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీ చేయాలన్నారు. ఎన్నికల నిర్వహాణ వ్యవస్థను పకడ్బందిగా అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాష తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో రూ. 4.80కోట్ల విలువైన మద్యం, అభరణాలు, నగదు ప్రచార సామగ్రి బహుమతులను సీజ్ చేయడం జరగిందన్నారు. నోడల్ అధికారులు ప్రత్యేక టీమ్‌లు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయన్నారు. సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలమన్నారు. ఎన్నికల ప్రవర్తానా నియమావళి ఉల్లంఘనపై జిల్లాలోని పలు ప్రాంతాలలో కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జాతీయ రహదారుల వెంట అక్రమంగా తరలిస్తున్న మద్యం, నగదు, మాదక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో అరికట్టామన్నారు. సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బలగాలను నియమించామన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ఎస్ అరుణ్‌కుమార్, వ్యయ పరిశీలకులు స్వప్నిల్ సాహెబ్‌రావ్, కనహాయ్య పద్దార్, డిఆర్ఓ సత్తిబాబు, నోడల్ అధికారి హారికృష్ణతదితరులు పాల్గొన్నారు.

## బిసివై పార్టీ అధ్యక్షుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం


మంగళగిరి, మే 1, ప్రభాతవార్త : పుంగనూరులో బిసి నేత రామచంద్రయాదవ్ పైన ఎన్నికల ప్రచారంలో జరిగిన దాడిని బిసివై పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామని మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచార సమన్వయకర్త తోట శివరామ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మంగళగిరి బిసివై పార్టీ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిసివై పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ పుంగనూరులో కేవలం పెద్దిరెడ్డి



రామచంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులు మాత్రమే పోటి చేయాలా ఇతరులు ఎవరూపోటీ చేయకూడదా అని నిలదీశారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి పౌరుడికి పోటీచేసే హక్కు ఉంటుందని అది మన రాజ్యాంగం కల్పించిన హక్కు అంతేకాని ఎన్నికలు కేవలం కొన్ని కుటుంబ పార్టీలకు మాత్రమే పరిమితం కావని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారం సమన్వయకర్త తోట శివరామ్ ప్రసాద్ యాదవ్, చాముండేశ్వరీ, దానబోయిన శంకర్రావు, బిసివై నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ఐకమత్యమే హక్కుల రక్షణకు మార్గం'

కొల్లిపర, మే 1 ప్రభాతవార్త: ఐకమత్యమే హక్కుల రక్షణకు మార్గమని, అన్ని రంగాల కార్మికులు సంఘటితమై తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ పంచాయతీ



కార్యాలయం సమీపంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండాను గోదా సుందరరావు సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆనంతరం జరిగిన సభలో శివసాంబిరెడ్డి మాట్లాడుతూ శ్రమజీవుల ఏకైక పండుగ మేడే అని, ఆ స్ఫూర్తే శ్రమ దోపిడికి విముక్తి మార్గమని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.. ఉద్యోగ భధ్రత కల్పించాలని.. పంచాయతీ కార్మికులకు టెండర్ విధానం రద్దు చేసి పర్మినెంట్ చేయాలని సీఐటీయూ పోరాడుతుందన్నారు. కార్మికవర్గ ఐక్యతతోనే హక్కులు సాధ్యపడుతుందని చెప్పారు. సిఐటియు మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక.. కర్షక ఐక్యత కోసం సీఐటీయూ కృషి చేస్తుందన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించిన హక్కుల రక్షణకు కార్మికులందరూ అప్రమత్తమై పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో షేక్ జానీ భాషా, మల్లో రమేష్, బత్తుల సుబ్బారావు, మల్లో వీరకుమారి, మల్లీశ్వరి, కొల్లిపర వీరయ్య, పొత్తూరి ఏసుపాదం, గోదా ధనమ్మ, ఊతపల్లి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# 'పుష్ప-2' నుంచి నేడు పుష్ప... పుష్పరాజ్.. లిరికల్ వీడియో

ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న చిత్రం 'పుష్ప-2' ది రూల్... పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవటమే ఇందుకు కారణం. ఈచిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇక ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సీక్వెల్ పుష్ప-2 ది రూల్ గురించి తాజాగా అప్‌డేట్ వచ్చింది.. గురువారం సాయంత్రం 5.04 గంటలకు పుష్ప.. పుష్ప... పుష్ప... పుష్పరాజ్ అనే తొలి లిరికల్ వీడియోను రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో కూడ విడుదల కానుంది. ఇందుకు సంబంధించిన పోస్టర్ మేకర్స్ రిలీజ్ చేశారు. ఐకాన్‌స్టార్ పూర్తి మాస్‌గెటప్‌లో నడుస్తూ కన్పించారు.. ఈచిత్రంలో భారీ అంచనాలు ఏర్పడాయనే సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు 1న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈచిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా విడుదల చేస్తున్నారు.




న్యూ ఫొటో లుక్: రాశీసింగ్

# 'దేవకీ నందన వాసుదేవ'



హీరో.. చిత్రంతో సక్సెస్‌ఫుల్‌గా ఎంట్రీ ఇచ్చిన సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రస్తుతం గుణ369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో 'దేవకీ నందన వాసుదేవ' చేస్తున్నారు. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి కథ అందించారు.. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలా గులు రాస్తున్నారు.. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు.. ఫస్ట్‌సింగిల్ ఏమయ్యిందే.. ప్రోమోను విడుదల చేశారు.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈపాటలో అశోక్ గల్లా, వారణాసి మానస అందంగా కన్పించారు..

కామెడీ కింగ్ 'అల్లరి' నరేష్ తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. అల్లరి నరేష్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావటంతో ఈసినిమాపై ఆసక్తి పెరిగింది. మే 3న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో డైలాగ్‌రైటర్ అబ్బూరి రవి మీడియాతో మాట్లాడారు.



## 'ఆ ఒక్కటీ అడక్కు' అందరికీ కనెక్ట్ అవుతుంది:

**ఇలాంటి కథ చేయటానికి స్ఫూర్తినిచ్చి అంశాలేంటి?**
ఈ కథ దర్శకుడు మల్లి గారిది. ప్రతి ఒక్కరి జీవితంలో సెటల్ అవ్వటం అంటే ఉద్యోగం రావటం, పెళ్లి కావటం, అయితే ఇపుడు పెళ్లి విషయంలో యావరేజ్ ఏజ్ మారిపోయింది.. ఒక పుడు 20 ఏళ్లు వచ్చినతర్వా చేసుకునేవారు. ఇపుడు ఎపుడు చేసుకుంటారో ఎవరికీ తెలియదు.. అందరూ సెటిల్‌మెంట్ గురించే మాట్లాడతారు.. ఈసినిమా లో ఒక మాట ఉంటుంది.. సెటిల్‌మెంట్ అంటే ఉద్యోగం పెళ్లికాదు. మనకి ఒక అవసరం వచ్చినపుడు పక్కవాడి దగ్గర చేయి చాచకపోవటం.. ఇపుడు కొన్నిటికి అర్థాలు మారిపోయాయి. పెళ్లి అనేది పూర్తిగా శాస్త్రోక్త మైంది.. పెళ్లిలో జీలకర్ర, బెల్లం పెట్టటం వెనుక సైన్స్ ఉంది. జీలకర్ర బెల్లంలో ఎలక్ట్రసిటీ ప్రవహిస్తుంది. ఇద్దరి ఎనర్జీని బ్యాలెన్స్ చేసే ప్రక్రియ అది.. సమయలో ఆత్మస్థానాన్ని చూడమని చెబుతారు.. శాస్త్రం ఉన్న పెళ్లిని లెక్కలేకుండా చేసుకునే పరిస్థితులు చూస్తున్నాం.

**ఇందులో పెళ్లి గురించి ఎలాంటి అంశాలు చెప్పబోతున్నారు?** పెళ్లి పవిత్రమైంది.. ఒకపుడు ఇంట్లో పెళ్లిచూపులు జరిగేవి.. ఇట్లో సాంఘిక పరిస్థితులు తెలిసేవి.. కుటుంబం గురించి అర్థమవుతుంది. ఇపుడు చాలా వరకు హోటల్స్‌లో పెళ్లిచూపులు జరగటం, సోషల్‌మీడియా రీల్స్ చూసి పెళ్లిచూపులు చూసుకునే సందర్భాలు రావంతో అసలు పరిస్థితులు అర్థం కావటం లేదు.

**హీరో అల్లరి నరేష్ గురించి?** నరేష్‌గారు అన్నీఅద్భుతంగా చేయగలరు.. కాకపోతే మనంఎక్కువ ఆయనలో అల్లరిని ఇష్టపడ్డాం.. ఈసినిమా నరేష్‌గారి జోనర్.

**నిర్మాత గురించి చెప్పండి?** రాజీవ్‌గారికి పెద్ద యానిమేషన్ కంపెనీ ఉంది. దాదాపు 600 పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయం. ఆయన ఆఫీస్‌కి వెళ్లి చూశాను. చాలాసింపుల్‌గా ఉంటారు. ఆయన బ్యానర్‌కు మంచి జరగాలని ఎపుడూ కోరుకుంటాను. ఆయన మనిషిని మనిషిలా ట్రీట్ చేస్తారు. అలాంటి వ్యక్తులు పరిశ్రమలో నిలబడాలని కోరుకుంటున్నాను.

# 'ప్రసన్నవదనం' యూనిక్ కాన్సెప్ట్ మూవీ



సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్‌థ్రిల్లర్ 'ప్రసన్నవదనం'. సుకుమార్ వద్ద అసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వైకె దర్శకత్వం వహిస్తున్నారు. జె ఎస్ మణి కంఠ, టిఆర్ ప్రసాదరెడ్డి నిర్మిస్తున్నారు.పాయల్ రాధాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం మే3 విడుదలకానుంది. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది..హీరో సుహాస్ మాట్లాడుతూ, ఫస్ట్ కాపీ చూశామని, సినిమావెయ్యి రెట్లు బ్లాక్‌బస్టర్.. అన్నారు. ఇందులో అనుమానం లేదన్నారు. చాలా నమ్మకంతో ఉన్నామని చెప్పారు. ప్రేక్షకులకుమంచి అనుభూతి నిచ్చే సినిమా అన్నారు.. పాయల్ రాధాకృష్ణ, నిర్మాత ప్రసాద్‌రెడ్డి, నిర్మాత జెఎస్ మణికంఠ మాట్లాడుతూ, మే3న విడుదల చేస్తున్నామని అన్నారు..

# భర్త బర్త్‌డేకు అద్భుత కానుక



కోలీవుడ్ స్టార్ జోడీ అజిత్-షాలిని.. వీరి ప్రేమైక జీవనంతో అభిమానులకు ఎంతో స్ఫూర్తిదా యకంగా నిలిచారనే సంగతి తెలిసిందే. అజిత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు షాలిని అద్భుతమైన డుకాటీ కార్ బహుమతిగా అందించారు..ఈ కానుకకు సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి. సోషల్‌మీడియాలో దీనిపై చర్చ సాగుతోందఇ. ఇదిలా ఉండగా అజిత్ నటించిన తాజా చిత్రం 'తునివు' బాక్సాఫీసువద్ద భారీ ఓపెనింగ్‌లు సాధించిన సంగతి విదితమే. ప్రస్తుతం విదా ముయార్చి చిత్రాల్లో బిజీగా ఉన్నారు.

# ఆర్ట్ మేకర్స్ ప్రొడక్షన్ నెం.1 ప్రారంభం

ఇండస్ట్రీలో నూతన దర్శకులు, నిర్మాతలు తీస్తున్న చిత్రాలు విజయం సాధిస్తున్నాయి. కాన్సెప్ట్,కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలు ఎక్కువుగా సక్సెస్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్ట్ మేకర్స్ సమర్పణలో మద్దుల మదన్‌కుమార్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. సౌజన్య కావూరి నిర్మిస్తున్న ఈ మొదటి ప్రాజెక్టు ప్రొడక్షన్ నెం.1కు సంబంధించిన పూజా కార్యక్రమాలు



ఇటీవల మణికొండులోని శివాలయంలో జరిగాయి. ప్రముఖ రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్, విరాజ్‌అశ్విన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలో పూరణాపండ శ్రీనివాస్ మాట్లాడుతూ, కొత్తతరంలో కూడ ఎందరో ప్రతిభా సామర్థ్యాలతో అద్భుతాలను ఆవిష్కరిస్తున్నారని అన్నారు. ముహూర్తపు సన్ని వేశానికి హీరో రవితేజ మహా దాస్యంపై 'బేబీ' ఫేమ్ విరాజ్ అశ్విన్ క్లాప్ ఇచ్చారు. పురాణ పండ కెమెరా స్విచ్చాన్ చేశారు. దియా, సంజీవ్ కోనేరు, వెంకట్ రమణారెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# బ్యూటీ లైవ్ పెర్ఫామెన్స్



హాట్ బ్యూటీ ఆండ్రియో జర్మేనియా... నటిగా తెరపై వచ్చినప్పటి నుంచి తనలో హాట్ యాంగిల్ వెండితెరపై హైలెట్‌గా ఉంటూ వచ్చింది. తాజాగా ఈ భామ ఊహించని రీతిలో లైవ్ పెర్ఫామెన్స్ ఇచ్చింది. దీనికి సంబంధించిన ఒక స్నాప్ ఇపుడు అంతర్జాలంలో వైరలై కూర్చుంది.. ఆండ్రియో హాట్ పెర్ఫామెన్స్‌కు అంతా ఫిదా అయ్యారు.. ఓ రేంజ్‌లో అమ్మడు వలపులబాణం వేసి కుర్రకారును ఒకింత లాక్ చేసేసింది. ఆకుపచ్చఫ్రాక్‌లో మ్యాచింగ్ టాప్‌లో పింక్ రంగు బ్లౌజ్‌లో మెరిసింది.. మైకు పట్టుకుని పాడుతుంటే కుర్రకారు రచ్చరచ్చ చేసేశారు.

చెలి

# మహిళలకు రక్షణ కల్పిస్తూ..



చెన్నై డాక్టర్ ఎం.జి.రామచంద్రన్ సెంట్రల్ మెట్రో స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. ప్లాట్‌ఫాంపై అప్పటివరకు నిలబడి ఉన్న ఓ అమ్మాయి. ఆగిన రైల్లోకి ఎక్కింది. ఆమెనే అనుసరిస్తున్న ఒక ఆకతాయి కుర్రాడు ఊహించనంత వేగంగా ఎక్కాడు. ఆ తరవాత ఆ అమ్మాయిని వేధింపులకు గురిచేయడం మొదలుపెట్టాడు. అంతగా జనం ఎక్కని ఆ పెట్టెలో ఆ అమ్మాయికి భయంతో ఏం చేయాలో తోచలేదు. అంతలో నలుపు రంగు యూనిఫాం, స్పోర్ట్స్ క్యాప్, చేతిలో లాఠీతో వేగంగా ఒకామె అక్కడికొచ్చింది. క్షణాల్లో ఆ ఆకతాయి చేతులు రెండింటినీ వెనక్కిలాగి పట్టా, పోలీసులకు సమాచారాన్నిచ్చింది. ఆమె మరెవరో కాదు. దేశంలోనే తొలిసారిగా చెన్నై మెట్రో ప్రారంభించిన పిక్ స్క్వాడ్ సభ్యురాలు. తమిళనాడులోని చెన్నై మెట్రోస్టేషన్లలో ఈ విమెన్ స్క్వాడ్ నిఘా చేపడుతూ.. మహిళలకు రక్షణ కల్పిస్తోంది. పింక్ స్క్వాడ్‌లోని 23 మంది మహిళలు మార్షల్‌ఆర్ట్స్‌లో ఆరితేరారు. ఆత్మరక్షణతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌లోనూ వీరంతా శిక్షణ పొందారు. సెంట్రల్, అరిజ్ఞర్ అన్నా ఆలందూర్, ఎయిర్‌పోర్ట్ మెట్రో స్టేషన్లలో మహిళలపట్ల ఎటువంటి అవాంఛిత సంఘటనలు జరగకుండా, ఈవ్ టీజింగ్‌కు గురికాకుండా ఈ స్క్వాడ్ కాపలా కాస్తోంది. గృహిణిగా ఉన్న నేను ఇలా స్క్వాడ్‌లో ఒకరినవుతానని కలలో కూడా అనుకోలేదు. మెట్రో రైళ్లు, స్టేషన్లలో పెట్రోలింగ్ చేయాల్సిన బాధ్యత తీసుకోవడం సంతోషంగా ఉంది అంటుంది. ఈస్క్వాడ్‌లో ఒకరైన గోమతి. మహిళా ప్రయాణికులకు రక్షణగా మేమున్నామనే ధైర్యాన్నిస్తున్నాం అంటుంది మరొక సభ్యురాలు 21 ఏళ్ల అనిష్ నిషా. కరాటేలో బ్యాక్ బెల్ట్ తీసుకున్నా. ఎవరికి ఏ ఆపద వచ్చినా కాపాడటానికి సిద్ధంగా ఉంటా. రైలు పెట్టెలోకి అడుగుపెట్టిన వెంటనే నన్ను నేను పరిచయం చేసుకుంటా ఎవరిపైనైన అనుమానం వచ్చినా, ఆపద అనిపించినా తక్షణం మాకు సమాచారవివ్వాలని సంబంధిత ఫోన్ నంబరు చెబుతా. మహిళలపట్ల ఎవరైనా అమానుష ప్రవర్తన, టీజింగ్ వంటివి జరగకుండా నిత్యం కాపలా కాయడం నా బాధ్యత అంటోందీమె. అలాగే ఈ స్క్వాడ్‌లోని మరో సభ్యురాలు మోనిషా కరాటే శిక్షకురాలు. చెన్నై నుంచి 54 కిలోమీటర్ల దూరం వరకూ ప్రయాణించే మెట్రో రైళ్లు నిత్యం రద్దీగా ఉంటాయి. నగరానికి దూరంగా ఉండే ఆలందూర్, ఎయిర్‌పోర్ట్ మెట్రోస్టేషన్ల వరకూ వెళ్లే మహిళా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడటమే మా బాధ్యత. వాళ్ల కోసం మేమున్నామనే నమ్మకం అమ్మాయిలకు కలిగితే చాలు. వారంతా ఆత్మవిశ్వాసంతో తమ గమ్యానికి చేరుకుంటారు. అదే మా లక్ష్యమని చెబుతోంది మోనిషా. రోజూ లక్షలమంది ప్రయాణించే మెట్రోలో మహిళలకి తమకు రక్షణపరంగా ఇబ్బదులెదురవుతున్నాయని ఒక సర్వేలో తేలడమే ఈ పింక్‌స్క్వాడ్ ఏర్పాటుకు కారణమైంది. ఈ తరహా మేలు దేశావ్యాప్తం చేస్తే మహిళలంతా ధైర్యంగా ప్రయాణం చేయొచ్చు కదూ.. □

## చెలి చిట్కా

★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు

★. పాలలో పుదినా ఆకులు వేస్తే విరగవు.

# ఉన్నది చాలును..



ఒకసారి బొంబాయి నుండి మే, 1917లో కాకా సాహెబ్ దీక్షిత్, తన భార్య షిరిడీలోని సాయి సన్నిధికి వెళుతున్నారని తెలుసుకున్న సాయి శరణానంద రైల్వేస్టేషన్‌కు వెళ్లి వారి ద్వారా సాయికి పూల మాల, పండ్లు, కొంత దక్షిణ పంపదలచి తన బావతో స్టేషన్‌కు వెళ్లాడు. ఆయన మనసంతా ఆధ్యాత్మిక విషయాలతోనే నిండిపోయింది. తానే స్వయంగా వెళ్లి, సాయిబాబాకు సమర్పిస్తే బాగుండును అనిపించింది. సాయిబాబాకు అర్పించిన వెంటనే తిరిగి రావచ్చనే ఆలోచనతో, వారితో షిరిడీకి బయలు దేరాడు. కాని, ఆయన చాల రోజులు సాయి సన్నిధిలో ఉండిపోయాడు. ఇక బయలుదేరదామనే సంకల్పం సాయి భక్తులు చేసుకోలేరు. నిర్ణయించేది సాయియే. ఆయన అలా షిరిడీలో 21 రోజులు ఉన్నాడు. ఆ సమయంలో అనేక అమూల్య అనుభవాలను సాయి కలిగించారు సాయి శరణానందకు.

అందులో ఒక అనుభవం:
ఒకసారి సాయి శరనానంద శనగపప్పు, మసాలా, కొబ్బరి మొదలైన వాటితో చేసిన పచ్చడి తిన్నారు. అది చాలా కారంగా ఉంది. అందువలన ఆయన శరీరంలో వికారం కలిగి, అది వమనం ద్వారా బయటకు వెళ్లిపోయింది. మరునాడు సాయి దర్శనానికి వెళ్ళగా ఏ వస్తువు మన వాటాలో లేదో, దాన్ని తింటే ఇలాగే తెరలు, తెరలుగా బయటకు వస్తుంది అన్నారు సాయి. మనది ఏదో మన వద్దనే ఉంటుంది. మనది కానిది మన నుంచి దూరంగా వెళ్లిపోతుంది. ఇది ఆహారానికే పరిమితం కాదు. అన్నిటికి వర్తించే సూత్రం. ఈ సూత్రం గ్రహిస్తే, ఉన్నది పోతుందేమోనన్న భయము, అనుకున్నది రాదేమో అనే ఆందోళన కలుగవు. దీనినే సాయి శ్యామారావ్ జయకర్‌కు కూడా తెలిపారు అనుభవం ద్వారా. ఒకసారి జయకర్ ఒక మహమ్మదీయ స్త్రీకి నాలుగు వేల రూపాయలిచ్చాడు అప్పుగా, ఎంతకూ ఆమె ఆ డబ్బును ఇవ్వటం లేదు. బాబాను అడిగారాయన పాపిష్టి సొమ్ము కొరకు కష్టపడనేల అన్నారు సాయి. ఆయనకు సాయి మాటలు అర్థం కాలేదు. 2,3 సంవత్సరాలు గడిచాయి. ఆమె సంపదంతా పోగొట్టుకుంది. అప్పుడు అర్థమైంది జయకర్‌కు. తాను ఒకవేళ ఆ సొమ్మును పొందినా, అది తన వద్ద నిలవదని. ఉన్నదానితో సంతృప్తి చెందితే చాలు అనేది సాయి బోధ.

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

# కుండ నీళ్లే శ్రేష్ఠం !

ఎండలు మండుతున్నాయి కదూ! ఈ వేడి నుంచి సేద తీరాలి. డీహైడ్రేషన్ బారిన పడకూడదంటే కుండీనళ్లు తాగాలి! ఎందుకంటారా..



- ◆ కుండ నీళ్లలో సహజసిద్ధంగా పొటాసియం,కాల్షియం, మెగ్నీషియం, మొదలైనవి విడుదలై శరీరానికి మేలు చేస్తాయి.
- ◆ వేసవిలో వడదెబ్బ సాధారణ సమస్య. మట్టి కుండలోని ఖనిజాలు వడదెబ్బను నిరోధిస్తాయి.
- ◆. మనం తినే ఆహారం ఆమ్లంగా మారి శరీరంలో విషాన్ని సృష్టిస్తుంటుంది. ఆల్కలిన్ స్వభావం కలిగిన కుండ నీళ్లు దాన్ని నివారిస్తాయి. ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.
- ◆ ప్లాస్టిక్ బాటిళ్లలోని ఫ్రిజ్ నీళ్లు హాని చేస్తాయి. రసాయనాల్లేని కుండనీరే శ్రేష్ఠం. ఈ నీటితో నాలుక తడారిపోవడం, కడుపులో మంట, అజీర్ణం లాంటి సమస్యలు తలెత్తవు.
- ◆ కుండ నీరు శరీరంలో సమతులనయతకు దోహదం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. కుండలో నీళ్లు కొద్దికొద్దిగా ఆవిరవడం వల్ల చుట్టూ వాతావరణం కొంత చల్లబడుతుంది. కరెంట్ సాయంతో గాక.. సహజంగా చల్లబడే కుండనీరు దాహం తీర్చి, ఉపశమనం కలిగిస్తుంది. తాజాగా ఉండే ఈ నీటికి ప్రత్యేక రుచి,వాసన తోడవుతాయి కదా. □

# వివేకంతో వ్యామోహం తగ్గుతుంది !




ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మా అమ్మాయి ప్రేమ పేరుతోజీవితాన్ని పాడు చేసుకుంటున్నది. చిన్నప్పటి నుంచి డాక్టరు కావాలన్న లక్ష్యంతో బాగా చదువుతూ వచ్చింది. పదవతరగతిలో మంచి మార్కులు సాధించింది. ఇంటర్‌లో బైపిసి గ్రూపు తీసుకున్నది మెదటి ఏడాది బాగానే చదివింది. రెండవ సంవత్సరం ఒక అబ్బాయితో స్నేహం చేసింది. అతనితో తిరుగుతూ చదువులో వెనకబడింది. అయితే ఎలాగోలా ఇంటర్ పాస్ అయ్యింది. అయితే నీట్‌లో తగిన మార్కులు రాకపోవడంతో మెడిసిన్‌లో సీటు రాలేదు. ఈ దశలో ఆ అబ్బాయి మా అమ్మాయిని ఆదరించినట్టు నటించి ప్రేమలో దింపాడు. ఆమె అతని మోజులో పడి రెండు లక్షలవిలువైన బంగారు ఆభరణాలు ఇచ్చింది. ఆ విషయం తెలుసుకుని నిలదీయడంతో ఏదో కాకమ్మ కథలు చెప్పింది. మా కళ్ళుకప్పి అతనితో వెళ్లిపోవడానికి సిద్ధపడింది. అయితే సకాలంలో మేము మేల్కోనడంలో ఇద్దరిని రైల్వేస్టేషన్‌లో పట్టుకున్నాము. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు స్టేషన్‌కు తీసుకెళ్ళి కౌన్సిలింగ్ చేశారు. మా అమ్మాయి మారినట్టు నటించింది. అయినా ఫోన్ చేసి మాట్లాడటం మెసేజ్‌లు చేయడం చేసేది. మా అబ్బాయి ఆ విషయం పసికట్టి ఫోన్ లాగేసుకున్నాడు అందరం కలిసి తీవ్రంగా మందలించడంతో తిరిగి నీట్‌కు ప్రిపేర్ కావడానికి ఇష్టపడింది.మే నెల 5 వ తేది పరీక్షలు ఉన్నాయి. పరీక్షలు రాసిన తరువాత అతనితో వెళ్ళిపోవడానికి సిద్ధపడుతున్నట్టు, అబ్బాయి మిత్రుల ద్వారా తెలిసింది. ఆ అబ్బాయి ఉత్తరప్రదేశ్, అక్కడ గంజాయి స్మగ్లింగ్ చేస్తు పట్టుబడి ఇక్కడికి వచ్చేశాడు. ఇప్పటికీ ఇద్దరు అమ్మాయిలను మోసం చేశాడని తెలిసింది. అయినా అతన్ని మంచి వాడని మా అమ్మాయి నమ్ముతోంది. ఈ దశలో ఆమె మనసుమార్చే మార్గం చెప్పండి.

- ఒక సోదరి విశాఖపట్నం.

**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో వ్యామోహ లక్షణాలు ఉన్నాయి. సహజంగా కొందరిలో ఇంటి ప్రవర్తన కనిపిస్తుంది. పరిసరాల ప్రభావం, హార్మోన్ల ప్రేరణ ఇందుకు కారణంగా భావించాలి. కోర్కెలు స్థాయి పెరిగినపుడు వివేక విజ్ఞానం నశిస్తుంది.



దీనివల్ల లక్ష్యాన్ని కూడ విస్మరించి దారి తప్పి ప్రవరిస్తుంటారు. అయితే జీవితం పట్ల అవగాహన కల్పించి సామాజిక స్పృహ పెంచితే వివేకం కలుగుతుంది. వివేకం వ్యామోహానికి విరుగుడుగా పనిచేస్తుంది. అయితే హార్మోన్ల ప్రభావం ఎక్కువ అయితే మళ్ళీ వివేకం నశిస్తుంది.కాబట్టి మీ అమ్మాయి మానసిక, శారీరక పరిస్థితులు, దృక్పథం, ప్రవర్తనను గమనించి సరైన సలహాలు ఇవ్వాలి. భయం, అనుబంధం కూడా ఒక్కోసారి ఉపయోగపడుతుంది. తల్లిదండ్రులు అన్ని గమనించి సున్నితంగా మట్లాడటం కష్టం. కాబట్టి అనుభవం ఉన్న మానసిక నిపుణుని ద్వారా కౌన్సెలింగ్ చేయించడం మంచిది. సైకాలజిస్టు కొన్ని పద్ధతుల ద్వారా వివేకం కల్పించి ప్రవర్తనలో మార్పు తీసుకుని వస్తారు. మీ అమ్మాయి పట్ల తీవ్రంగా స్పందించడం మాని, సానుకూలంగా మార్చడానికి ప్రయత్నించండి. □

# వ్యథ

# మామిడి పండు ఇడ్లీలు



వేసవిలో మాత్రమే లభించే మామిడి వీటి కోసం ఏడాదంతా ఎదురుచూస్తుంటా. అయితే వీటిని నేరుగా, జ్యూస్ చేసుకొని తీసుకోవడం కాకుండా.. వీటితో నోరూరించే ఇడ్లీలు కూడా తయారుచేసుకోవచ్చని మీకు తెలుసా?

**కావాల్సినవి :.** మామిడి పండు గుజ్జు - రెండు కప్పులు, నెయ్యి-రెండు టేబుల్ స్పూన్లు , ఇడ్లీ రవ్వ పొడి- అర కప్పు, యాలకుల పొడి- అర టీస్పూను, మిరియాల పొడి-పావు టీ స్పూను, పెరుగు -అర కప్పు, పాలు - అర కప్పు, ఉప్పు- రుచికి తగినంత, జీడిపప్పు-గార్నిష్‌కి సరిపడా.

**తయారీ :** ★బాణలిలో రెండు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పుని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే ఇడ్లీ రవ్వను సన్నని మంట మీద వేయించుకోవాలి. ★ ఒక పెద్ద బౌల్‌లో మామిడి పండు గుజ్జు, చక్కెర పొడి, ఉప్పు, పెరుగు యాలకుల పొడి, మిరియాల పొడి, వేయించిన ఇడ్లీ రవ్వ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని రెండుగంటలపాటు నానబెట్టాలి. ★. రెండు గంటల తర్వాత ఈ పిండిలో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి.★ ఇడ్లీ పాత్రకు నెయ్యి రాసుకుని పండి వేయాలి. దోరగా వేయించిన జీడిపప్పు పలుకులను ఇడ్లీ పిండిపైన గార్నిష్ చేసుకోవాలి. 6. 20 నిమిషాల పాటు సాధారణ మొంటపై ఇడ్లీలను ఉడకనిస్తే ఎంతో రుచిగా ఉండే మామిడి పండు ఇడ్లీ రెడీ! ఐదు నిమిషాల తర్వాత సర్వ్ చేసుకుంటే సరిపోతుంది .□




# కందనూలు గడ్డపై జెండా ఎగరేసేది ఎవరు?

(ప్రభాతవార్త / మహబూబ్‌నగర్ బ్యూరో)

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందడి ఊపందుకున్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులు విమర్శనాస్త్రాలతో రంగంలో దూకుతున్నారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో ఆయా పార్టీల్లో జోష్ పెంచాయి. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మూడు ప్రధాన పార్టీలు అయిన కాంగ్రెస్ నుంచి మల్లురవి, బీఆర్‌ఎస్ నుంచి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ నుంచి పోతుగంటి భరత్ ప్రసాద్ బరిలో ఉన్నారు. మల్లురవి పార్లమెంట్ సీటు కోసం ముమ్మర ప్రయత్నాలు సాగించి తనకు పార్టీ అధిష్టానం కేటాయించిన ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి పదవికి రాజీనామా సమర్పించి పంతంతో ఎంపీ సీటు పొందారు. సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు బీఆర్‌ఎస్‌ను వీడి బీజేపీలో చేరి తన





కుమారుడు భరత్‌ప్రసాద్‌కు ఎంపీ టికెట్‌పొందారు. దేశంలో పాలమూరులో మోడీ మానియా కొనసాగుతుండడం భరత్‌కు కలిసి వస్తున్నట్లు చెప్పవచ్చు. మొదట బీఆర్‌ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఎంపీ టికెట్ కేటాయించినా ఆయన తదనంతరం బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

**2014, 2019పార్లమెంట్ ఎన్నికలు..**

2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావడంతో రాష్ట్రంలో టీఆర్‌ఎస్ హవా కొనసాగింది. అయినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి నంది ఎల్లయ్య సమీప అభ్యర్థి టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మందా జగన్నాథంపై 17,828ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. నంది ఎల్లయ్య 4,19,040 ఓట్లు పొందారు. 2019పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థి పోతుగంటి రాములు గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిపై 1,89,696 ఓట్ల ఆధిక్యం పొంది మొత్తం 4,99,428 ఓట్లు సంపాదించారు. రాములు సుమారు లక్షా తొంభైవేల ఓట్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. రాములు అచ్చంపేట ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలుపొంది నలమల్ల ప్రాంతానికి సేవలందించారు. సౌమ్యుడిగా, అజాత శత్రువుగా పేరు పొందిన రాములు ఈ సారి బరిలో తన కుమారుడు భరత్‌ప్రసాద్‌ను దించారు.

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థులు

| సంవత్సరం | సభ్యుడు | పార్టీ |
|---|---|---|
| 1962 | జే రామేశ్వరరావు | కాంగ్రెస్ |
| 1967 | జెబీ ముత్యాలు | కాంగ్రెస్ |
| 1971 | ఎం భీష్మదేవ్ | టి.ప్రజాసమితి |
| 1977 | ఎం భీష్మదేవ్ | కాంగ్రెస్ |
| 1980 | ఏఆర్ మల్లు | కాంగ్రెస్ |
| 1984 | వి తులసీరాం | టీడీపీ |
| 1989 | ఏఆర్ మల్లు | కాంగ్రెస్ |
| 1991 | మల్లురవి | కాంగ్రెస్ |
| 1996 | మందా జగన్నాథం | టీడీపీ |
| 1998 | మల్లురవి | కాంగ్రెస్ |
| 1999 | మందా జగన్నాథం | టీడీపీ |
| 2004 | మందా జగన్నాథం | టీడీపీ |
| 2009 | మందా జగన్నాథం | కాంగ్రెస్ |
| 2014 | నందిఎల్లయ్య | కాంగ్రెస్ |
| 2019 | పోతుగంటి రాములు | బిఆర్ఎస్ |

**నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్..**

17లక్షల34వేల773 ఓటర్లున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్‌లో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, వనపర్తి, జోగుళాంబ గద్వాల, అలంపూర్.ఇందులో రెండు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు (అలంపూర్ -విజయుడు, గద్వాల -బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి) గెలుపొందగా మిగతా ఐదు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే (వనపర్తి- మేఘారెడ్డి, అచ్చంపేట- చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి - కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్- రాజేశ్వర్ రెడ్డి, కొల్లాపూర్- జూపల్లి కృష్ణారావు) విజయఢంకా మోగించారు. నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు తనయుడు భరత్‌కు కేటాయించారు. కల్వకుర్తి జెడ్పీటీసీగా ఉన్న భరత్‌కు రెండు సార్లు నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్మన్ అవకాశం వచ్చినా అప్పటి అధికార పార్టీ భరత్‌కు కేటాయించలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే పోతుగంటి రాములుకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో పేరుప్రతిష్టలు ఉన్నాయి. బీఆర్‌ఎస్‌లో తన కేడర్‌కు తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా పార్టీ అధిష్టాన కావాలనే దూరం పెడుతుందని భావించినా ఎంపీ రాములు ఇటీవలే ఢిల్లీలో అమిత్‌షా సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.




వీరితోపాటు వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి బీజేపీలోచేరారు. వీరి చేరికతో పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీకి బలంపెరిగిందని చెప్పవచ్చు. తండ్రిబాటలో నడిచిన తనయుడు కావడంతో భరత్ ఉమ్మడి జిల్లాకు సుపరిచతుడు. భరత్‌కు బీజేపీ ఎంపీటికెట్ కేటాయించడంతో ప్రచారంలో తనదైనశైలిలో దూసుకుపోతున్నారు. నాగర్ కర్నూల్‌లో నిర్వహించిన ప్రధానిమోడీ సభ కూడా భరత్‌కు మంచి మైలేజ్ తెచ్చిపెట్టిందని చెప్పవచ్చు. మొన్న జరిగిన నామినేషన్ ర్యాలీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపిం ది. బీఆర్‌ఎస్ నుంచి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌కు టికెట్ కేటాయించగా, తాను బీఎస్పీకి రాజీనామా చేసి కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌తో చేరారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవితోపాటు ఏఐసీసీకార్యదర్శి సంపత్‌కుమార్ కూడా టికెట్ ఆశించడంతో అధిష్టానం సీఎం రేవంత్‌రెడ్డి సంపత్ కుమార్‌కు నచ్చజెప్పి సీనియర్ నేత మల్లురవికి టికెట్ కేటా యించారు. తనకు పార్లమెంట్ టికెట్ కావాలంటూ ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి పోస్టును కూడా వద్దనుకున్నారు మల్లురవి. సీనియర్ నాయకుడిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా మల్లురవి ప్రజలకుసేవలందించారు. దీనికితోడుపార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఐదు నియో జకవర్గాలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందడం పార్టీకి కలిసి రానున్నట్లురాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మదనపల్లె మైనార్టీ మొనగాడు ఎవరో..

(ప్రభాతవార్త / మదనపల్లె)

అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోకవర్గం సార్వత్రిక ఎన్నికల్లో మైనార్టీ మొనగాడు ఎవరోనంటూ నియోజకవర్గమంతా చర్చించుకొంటున్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు రెండూ మైనార్టీ అభ్యర్థులకే ఎమ్మెల్యే టికెట్లు కేటాయించడం జరిగింది. వైకాపా తరపున పదవీవిరమణ పొందిన పంచాయితీరాజ్ ఇంజనీర్ నిస్సార్‌అహ్మద్ పోటీలోఉండగా, టిడిపి తరపున మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఒకే సామాజికి వర్గానికి చెందిన ఇద్దరూ ఎన్నికల బరిలో హోరా హోరీగా తలపడుతుండడంతో గెలుపు ఎవరిని వరిస్తుందోనంటూ పలువురు చర్చించుకొంటున్నారు. మైనార్టీ వర్గంలో ఇద్దరూ సమ ఉజ్జీలుగా ఉండడం గమనార్హం. టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొంది ఐదేళ్ళు పాటు నియోజకవర్గానికి సేవలు అందించారు. వైకాపా అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ పంచాయితీరాజ్ శాఖలో 20ఏళ్ల పాటు ఇంజినీరుగా నియోజకవర్గంలో పనిచేసి అందరికి సుపరిచితులుగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఇద్దరూ నువ్వా..నేనా అంటూ ఎన్నికల ప్రచారాల్లో దూసుకుపోతున్నారు. వీరిద్దరి మధ్యలో కాంగ్రెస్ పార్టీ తరపున మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చే ఓట్లు ఏ పార్టీకి నష్టం కలిగిస్తాయోనంటూ నియోజకవర్గంలో చర్చించుకోవడం జరుగుతోంది. మూడు పార్టీల అభ్యర్థులతో పాటు నియోజకవర్గంలో మరో 13మంది ఎమ్మెల్యే ఎన్నికల బరిలో ఉంటున్నారు. వీరందరికి ఎన్నికల అధికారి గుర్తులు కేటాయించడం జరిగింది.





ఉమ్మడి చిత్తూరుజిల్లాలో మదనపల్లెకు ఓ ప్రత్యేక ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో మదనపల్లెలో హోమ్‌రూల్ ఉద్యమం చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో 1952లో జరిగిన ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి దొడ్డా సీతారామయ్య స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. 1955లో కాంగ్రెస్ అభ్యర్థి టి.గోపాల్‌క్రిష్ణయ్య గుప్తా, 1962లో సిపిఐ అభ్యర్థి దొడ్డా సీతారామయ్య, 1967లో కాంగ్రెస్ అభ్యర్థి ఎ.నరసింగారావు, 1972లో మళ్ళీ కాంగ్రెస్ అభ్యర్థి నరసింగారావు, 1978లో కాంగ్రెస్ అభ్యర్థి వెంకట నారాయణ రెడ్డి, 1983లో స్వతంత్ర్య అభ్యర్థి రాటకొండ నారాయణరెడ్డి, 1985లో టిడిపి అభ్యర్థి రాటకొండ నారాయణరెడ్డి, 1989లో ఆవుల మోహన్‌రెడ్డి, 1994లో టిడిపిఅభ్యర్థి ఆర్.సాగర్ రెడ్డి, 1999లో టిడిపి అభ్యర్థి రాటకొండ శోభ, 2004లో టిడిపి అభ్యర్థి దొమ్మలపాటి రమేష్, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి షాజహాన్‌బాషా, 2014లో వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, 2019లో వైఎస్‌ఆర్ సిపి అభ్యర్థి నవాజ్‌బాషాలు గెలుపొందడం జరిగింది. 2024 ఎన్నికల్లో ఇద్దరి మైనార్టీ అభ్యర్థుల మధ్య హోరాహోరీ నెలకొంది. నియోజకవర్గంలో 2.59,780లక్షల ఓట్లు ఉన్నాయి. వీటిలో పురుషులు 1,27,324లక్షలు ఓట్లు ఉండగా, మహిళలు 1,32,399ఓట్లు ఉన్నాయి. ఇతరులు 57మంది కలరు. నియోజవర్గ పరిధిలో మదనపల్లె మున్సిపాలిటితో పాటు రూరల్ మండలం, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాలు ఉన్నాయి. వైకాపా అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ ఐదేళ్ళు పాలనలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయంటూ ప్రచారం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు తనను గెలిపిస్తాయంటూ ప్రచారం చేస్తున్నారు.

# పిఠాపురం ఎవరి పరం!

(ప్రభాతవార్త బ్యూరో / తూర్పుగోదావరి జిల్లా)

ఒకప్పుడు జమిందారులు పాలించిన పిఠాపురం సంస్థానంకు ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. సంగీత, సాహిత్య, ఆధ్యాత్మిక పోషణలో పిఠాపురం సంస్థానం ప్రత్యేకతను చాటుకుంది. కాకినాడకు కేవలం 26 కిలోమీటర్లు దూరంలో ఉండే పిఠాపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలోనే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రతీ ఎన్నికల్లోనూ విభిన్న తీర్పునిచ్చే ఇక్కడి ఓటర్లు ఈసారి ఏ పార్టీకు జై కొడతారో అని ఆసక్తి నెలకొంది. పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు, కొత్త పల్లి మండలాలు కలబోసిన ఈ నియోజకవర్గం లో కాపు సామాజిక వర్గ ఓట్లు అత్యధికం. ఈ నేపథ్యమే ఇప్పుడు పిఠాపురం నియోజకవర్గంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టి పడి ఆయన పోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గంపై అన్ని పార్టీలు చూపు పడింది. ఈ నియోజకవర్గ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది. జనసేనాని అభ్యర్థిత్వాని కంటే ముందే వైసిపి కాకినాడ ఎంపి వంగా గీతను పిఠాపురం నియోజకవర్గంనుంచి బరిలోకి దింపింది.

**జనసేన అధ్యక్షుడు పోటీ ఇందుకేనా..**

కాకినాడ జిల్లాలో కాపులు అత్యధికంగా ఉన్న నియోజక వర్గాల్లో పిఠాపురం, రాజోలు, అమలాపురం, కొత్తపేట నియోజక వర్గాలున్నాయి. అయితే ఇందులో జనసేనకు పట్టున్న నియోజక వర్గాలుగా పిఠాపురం, అమలాపురం, రాజోలు కనిపిస్తున్నాయి. ఇందులో పిఠాపురం మినహా అమలాపురం, రాజోలు రెండూ ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గాలే. 2019 ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పోటీ చేసిన రెండు నియోజక వర్గాలు అంత అనుకూలం కాక పోవడంతో ప్రతికూల ఫలితాన్ని చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సారి ఆ తప్పు జరక్కుండా ఉండేందుకు జనసేన సర్వేవిభాగం పిఠాపురంలో సరైన స్థానంగా నిర్ణయించింది. కాపు ఓట్లు అత్యధికంగా ఉండటంతో పవన్ కళ్యాణ్‌ను పిఠాపురంనుంచే పోటీ చేయాలని పార్టీ కేడర్ ప్రోత్సహించింది. దీంతో ఆయనే పిఠాపురం నుంచి పోటీకి దిగారు.



**విభిన్న తీర్పులిచ్చిన నియోజకవర్గం..**

పిఠాపురం నియోజకవర్గంలో ప్రతీ ఎన్నికల్లోనూ ఇక్కడి ఓటర్లు విభిన్నమైన తీర్పునే ఇచ్చారు. 2004లో రాష్ట్రమంతా దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస పార్టీ విజయ ఢంకా మ్రోగిస్తే ఇక్కడ బీజేపీ తరుపున పోటీ చేసిన ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2009లో ప్రజారాజ్యం పార్టీ తరుపున పోటీ చేసి ప్రస్తుత కాకినాడ ఎంపీ వంగా గీత గెలుపొందారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 సార్వత్రిక ఎన్నికల్లో 2009లో టిడిపి తరుపున పోటీ చేసి ఓడిపోయిన ఎస్వీఎస్ఎన్ వర్మను కాదని పోతుల విశ్వంకు టిడిపి టిక్కెట్టు ఇచ్చింది. వైసిపి తరుపున ప్రస్తుత ఎమ్మెల్యే పెండెం దొరబాబు పోటీ చేశారు. టిడిపి రెబల్ అభ్యర్థిగా పోటీలో దిగిన ఎస్వీఎస్ఎన్ వర్మ 47,080 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. టిడిపి, కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2019లో ఒకప్పుడు బిజెపి తరుపున పోటీ చేసి ఎమ్మెల్యే అయిన పెండెం దొరబాబు వైసిపి తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు.

**భగ్గుమన్న పిఠాపురం.. శాంతించిన వర్మ..**

జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పిఠాపురం నుంచి తాను పోటీ చేస్తున్నానని పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో పిఠాపురంలో టిడిపి నాయకులు, కార్యకర్తల నుంచి ఆగ్రహావేశాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దీంతో పార్టీ కార్యాలయం వద్ద టిడిపి కరపత్రాలు, ఫ్లెక్సీలు, ఇతర సామాగ్రికి నిప్పు పెట్టారు. పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో టిడిపి కార్యకర్తలు విరుచుకుపడ్డారు. ఈ వీడియోలు నెట్టింట తెగ వైరల్‌గా కూడా మారాయి. ఈ క్రమంలోనే టిడిపి అధిష్టానం వర్మను పిలిపించుకుని బుజ్జగించింది. ఎమ్మెల్సీ ఆఫర్‌ను చేసి ఆయన కేడర్‌ను చల్లార్చింది. పిఠాపురం బరిలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పోటీలో ఉండడంతో జనసేన పార్టీ నాయకులు, కేడర్ అంతా ఇక్కడే ఉండి తమ నాయకుడ్ని ఎలాగైనా నెగ్గించుకోవాలన్న కసితో పనిచేస్తున్నారు. ఇదిలా ఉంటే వైసిపి నుంచి బరిలో ఉన్న వంగా గీతకు కూడా ఈ నియోజకవర్గంలో మంచి పట్టు ఉంది. గతంలో ప్రజారాజ్యం తరుపున ఆమె ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఈ ఈక్వేషన్స్‌తోనే ఆమెను పిఠాపురం నుంచి వైసిపి బరిలో దింపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబును కాదని వంగా గీతకు టిక్కెట్టు ఇవ్వడం వైసిపి ఓటుబ్యాంకు కొంతవరకు పక్కకు మళ్లే అవకాశాలు లేకపోలేదని పలువురు చెబుతున్నారు. అదే సమయంలో వర్మకు కాదని పవన్ కళ్యాణ్‌కు టిక్కెట్టు కేటాయించడం టిడిపి శ్రేణుల ఓట్లు చెదిరిపోయే అవకాశం లేకపోలేదని మరికొందరు చెబుతున్నారు. పిఠాపురం నుంచి తాను పోటీ చేస్తుండడంతో తనను ఎలాగైనా ఓడించాలని వైసిపి నాయకులు.. కోట్లు కుమ్మరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఓ సందర్భంలో మాట్లాడారు. తనను ఓడించేందుకు రూ.100కోట్లు బడ్జెట్లు అట అంటూ సెటైర్లు వేశారు. వైసిపి అవినీతి సొమ్ము ఎంత కుమ్మరించినా తన గెలుపును ఆపలేరని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతిష్టాత్మకంగా కర్నూలు పార్లమెంటు

(ప్రభాతవార్త / కర్నూలు)

కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో హోరాహోరీ పోరు సాగుతోంది. విజయం ఎవరిని వరిస్తుందనే విషయం అంచనాలకు అందడంలేదు. ప్రధాన ప్రత్యర్థులైన వైకాపా, తెదేపాలు అభ్యర్థుల ఎంపికలోనే తడబడ్డాయి. సీనియర్‌లను కాక సాధారణనేతలను బరిలో దింపాయి. వారు పార్టీ బ్రాండ్‌పై ఎక్కువగా నమ్ముకున్నారు. అంతేకాక అసెంబ్లీ బరిలో ఉన్న సీనియర్‌లపై ఆధారపడ్డారు. గెలవడం కష్టమేనని తెలుస్తున్నా మేకపోతు గాంభీర్యంతో ప్రచారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న తాజా ఎన్నికలు అంచనాలకు అందని టఫ్‌ఫైట్‌గా మారాయి. కర్నూలు లోక్ సభ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. మొదటి నుంచి ఇది జనరల్ కేటగిరి నియోజకవర్గం. 2009 పునర్విభజనలో శాసనసభ నియోజకవర్గాల సంఖ్యలో మార్పు లేకపోయినా డోన్ స్థానంలో నూతనంగా ఆవిర్భవించిన మంత్రాలయం వచ్చి చేరింది. కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదొని, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు శాసనసభస్థానాలు కర్నూలు పార్లమెంటుపరిధిలో ఉన్నాయి. తాజా గణాంకాల ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 16 లక్షలా 93 వేల 5 వందలా 97. వీరిలో పురుష ఓటర్లు 8 లక్షలా 39 వేలా 33మంది కాగా, మహిళలు 8 లక్షలా 54 వేలా 3 వందలా 27 మంది. ట్రాన్స్ జెంటర్ ఓట్లు 237వరకు ఉన్నాయి. 1952లో కర్నూలు లోక్ సభకు జరిగిన మొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతారాంరెడ్డి గెలుపొందారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆరుసార్లు విజయం సాధించారు. ఆయన కేంద్ర మంత్రిగానూ పని చేశారు. ఆయన కుమారుడు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి మూడు సార్లు గెలుపొందారు. కేంద్ర సహాయమంత్రిగా పనిచేశారు. కర్నూలు పార్లమెంట్‌లో ఎక్కువసార్లు కాంగ్రెస్ విజయం సాధించగా.. టీడీపీ రెండుసార్లు, వైసీపీ రెండు సార్లు గెలిచాయ్. 1984లో ఏరాసు అయ్యపురెడ్డి, 1999లో కేఈ కృష్ణమూర్తి టీడీపీ అభ్యర్థులుగా కోట్ల విజయభాస్కర రెడ్డిపై గెలుపొందారు. ఇప్పటి వరకు 17 సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 సార్లు విజయం సాధించగా తెలుగు దేశం రెండు సార్లు, వైకాపా రెండు పర్యాయాలు, స్వతంత్రులు ఒకసారి విజయం సాధించారు.2019 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలనూ వైసీపీ గెలుపొందింది. ఈ సారి అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలని టీడీపీ పావులు కదుపుతోంది. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్, వైసీపీ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ పోటీ పడుతున్నారు. ఎస్సీ నియోజకవర్గమైన కోడుమూరు నుంచి టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, వైసీపీ తరపున డాక్టర్ ఆదిమూలపు సతీష్ బరిలో నిలిచారు. ఎమ్మిగనూరులో టీడీపీ తరపున బీవీ జయనాగేశ్వరరెడ్డి, వైసీపీ నుంచి బుట్టా రేణుక నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు. మంత్రాలయంలో టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, వైసీపీ నుంచి బాలనాగిరెడ్డి పోటీలో ఉన్నారు. ఆదొనిలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారధి, వైసీపీ అభ్యర్థి సాయిప్రసాద్ రెడ్డి బరిలో నిలిచారు. ఆలూరులో టీడీపీ నుంచి వీరభద్రగౌడ్, వైసీపీ నుంచి విరూపాక్షి పోటీ చేస్తున్నారు. పత్తికొండ నుంచి టీడీపీ తరపున కేఈ శ్యామ్ బాబు, వైసీపీ నుంచి కంగాటి శ్రీదేవి తలపడుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను ఓట్లుగా మార్చుకోవాలని తెదేపా పావులు కదుపుతోంటే మరోసారి 7 అసెంబ్లీ, కర్నూలు పార్లమెంటును నిలబెట్టుకోవాలని అధికార ఫ్యాను పార్టీ ఎత్తులు వేస్తోంది. ఇరుపార్టీల అభ్యర్థులు ప్రచారాలతో దూసుకుపోతున్నారు.కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. జిల్లాలో ఏటా కరవు తాండవిస్తూనే ఉంది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. వలసలు సర్వసాధారణంగా మారాయి. గత ఐదేళ్లలో ప్రభుత్వం వలసల నివారణకు ఎలాంటిచర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. కర్నూలు జిల్లాకు తాగు, సాగునీరు అందించే గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం పునాదిరాళ్లు వేసినా ప్రభుత్వం వీటి నిర్మాణానికి ఒక్క అడుగూ ముందుకు వేయలేదు. హంద్రీనీవా ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లాలో సుమారు 80వేల ఎకరాలు ఉన్నా డిస్ట్రిబ్యూటరీలు లేకపోవటంతో పొలాలకు నీరు అందని దుస్థితి నెలకొంది. పారిశ్రామిక ప్రగతి గత ఐదేళ్లలో ఎక్కడ వేసిన గొంగడి అన్న చందంగా మారింది.వైఎస్సార్సీపీ ప్రభుత్వం కర్నూలును న్యాయరాజధానిగా చేస్తామని, హైకోర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా మాటలకే పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అమృత్ పథకాలు అటకెక్కాయి. రహదారుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. 2019లో ఏడు అసెంబ్లీ, కర్నూలు పార్లమెంటు స్థానంలో గెలుపొందిన వైఎస్సార్సీపీ అభ్యర్థులు ప్రజల సమస్యలను గాలికి వదిలేశారన్న ఆరోపణలు ఉన్నాయి. లోక్‌సభ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు నివారించాలని, ప్రాజెక్టులు నిర్మించి తాగు, సాగు నీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చేవారికే ఓటు వేస్తామని ఓటర్లు చెబుతున్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో, అంతర్గత విభేదాలు, ఆధిపత్య పోరు వైసీపీని ఇబ్బంది పెడుతున్నాయ్. దీంతో కేడర్‌లో అయోమయం కనిపిస్తోంది. అంతర్గత విభేదాలను చక్కబెట్టేందుకు అధిష్టానందూతలను పంపినా, ఫలితం కనిపించడంలేదు. వైసీపీలో ఈపరిస్థితులను క్యాష్ చేసుకోవాలని టీడీపీ ప్లాన్‌చేస్తోంది. ఐతే అనుకున్నస్థాయిలో దాన్ని అందుకోవడంలో సైకిల్ పార్టీ విఫలం అవుతుందనే చర్చ జరుగుతోంది. వైసీపీతో కంపేర్‌చేస్తే టీడీపీలో వర్గపోరుతక్కువగానేఉన్నా, అది కూడా పార్టీకి నష్టం కలిగించే ప్రమాదం లేకపోలేదనే చర్చజరుగుతోంది.





# పీలేరులో ఉనికి కోసం ఒకరు..పట్టుకోసం మరొకరు

(ప్రభాతవార్త / పీలేరు)

పీలేరు నియోజక వర్గ రాజకీయం రసవత్తరంగా మారింది. పట్టు కోసం ఒకరైతే ఉనికి కోసం మరొకరి పోటీ పడతున్నారు. ఈ ఎన్నికలు గెలుపుపై ప్రధాన పార్టీ ఎవరి అంచనాలపై వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కోవంలోనే ప్రచారం జోరుగా సాగిస్తూ ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ మాత్రం అధికార వైఎస్సార్, కూటమి తరఫున తెదేపా మధ్యనే పోటీ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల బరిలో ఉన్న ప్రభావం చూపే పరిస్థితి లేదు. ఈఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తానని కాంగ్రెస్ అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు. తండ్రి చింతల సురేంద్రరెడ్డి గతంలో ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. ఈయన వారసత్వంగా బరిలో నిలిచిన చింతల రామచంద్రారెడ్డి 8వ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు. ఈయనపై నమ్మకంతో పార్టీ అధిష్టానం పీలేరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఎన్నికల పోటీలో నిలిపింది. రాజకీయంగా సొంత కేడర్ ఈయనకు అసలైన బలం, దీనికి తోడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని పేరు సంపాదించుకున్నారు. వైఎస్సార్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా మరోసారి హ్యాట్రిక్ విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని ధీమాగా ఉన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి కషిచేశామని మరి మరో అవకాశం ఇస్తే మరింత అభివద్ధి సంక్షేమం అందిస్తామని ఓటర్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు. తండ్రి నల్లారి అమరనాథరెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసి మంచిపేరు సంపాదించుకున్నారు. ఆయన సోదరుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి చీఫ్‌విప్, స్పీకర్‌గా పనిచేసి మూడన్నర సంవత్సరాలు కాలం పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేశారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వీరి వారసత్వంగా రాజకీయం ఆరంగేట్రం చేసిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెదేపాలో చేరి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటు పైనే ఈయన గెలుపుపై ఆశలు పెట్టు కున్నారు. ఒకసారి సమైఖ్యాంధ్ర, మరోసారి తెదేపా తరఫున పోటీలో నిలబడి ఓడిపోయారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే గట్టి పట్టుదలతో ఉన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి గా తన సోదరుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలబడడంతో ఆయన కేడర్ తిరిగి కూటమికి మద్దతు ప్రకటించారు. నియోజకవర్గ మండలాల్లో గ్రామాలకు గ్రామాలు కూటమి తరఫున మద్దతు తెలిపి ప్రచారం చేస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండుసార్లు ఓడిపోయారని సానుభూతి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు తను గెలిపిస్తాయని ఈయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా గెలుపు ఎవరనేది జూన్ 5 వరకు వేచి చూడాల్సిందే. కాంగ్రెస్ తరఫున బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పీలేరు నియోజకవర్గంలో తొలి నుంచి కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలుస్తుంది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ తరఫున పోటీచేసిన వ్యక్తులే ఎమ్మెల్యేలుగా గెలుపొందుతూ వస్తున్నారు. రాష్ట్రం విభజన అనంతరం మారిన రాజకీయ నేపథ్యంలో ఈపార్టీకి ఉనికి లేకుండా పోయింది. కలికిరి నుంచి బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తానని తనను గెలిపిస్తారని నమ్మకం ఓటర్లపై ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చక్కటి అవకాశాలు కల్పించి పేదరికం నిర్మూలనే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఈపర్యాయం విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



2-5pg6exHMNWJQE.qxd:2-5pg6exHMNWJQE.qxd 01/01/01 6:35 AM Page 1




## మహిళా సర్పంచ్ హేమకుమారికి యుఎన్‌లో ప్రసంగించే అవకాశం

**పశ్చిమగోదావరి జిల్లా పేకేరు సర్పంచ్‌గా ఉన్న హేమకుమారి**



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి చెందిన మహిళా సర్పంచి హేమకూమరికి అరుదైన అవకాశం లభించింది. అమెరికాలో న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో నిర్వహించే అంతర్జాతీయ వేదికపై ప్రసంగించే అవకాశం దక్కింది. ఈ నెల 3న 57వ మకిషన్ ఆన్ పాపులేషన్ అండ్ డెవలప్‌మెంటు సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత అయిదేళ్ళలో సాధించిన ప్రగతిని ,స్థానిక సంస్థలల్లో మహిళల పాత్ర.స్త్రీ సాధికారతకు మార్గాలకు గురించి ఆమె ప్రసంగిస్తారు. త్రిపుర రాష్ట్రంలో సెపాహిజాల జెడ్పీ చైర్మన్ సుప్రియ దాస్‌దత్తా,రాజస్థాన్ నుంచి ఝుంజున్ జిల్లా లంబిఅహిర్ సర్పంచి నీరు యాదవ్‌లతో పాటు హేమకుమారి ఈ సదస్సులో పాల్గొంటున్నారు.తమ,తమ రాష్ట్రాల్లోను,దేశంలోను స్థానిక సంస్థల పరిధిలో చోటు చేసుకున్న అభివృద్ధిని వివరిస్తారు.వీరితో పాటు కేంద్రపంచాయతీరాజ్ కార్యదర్శి వివేక్ భరద్వాజ్, సహాయ కార్యదర్శి అకోక్ ప్రేమకుమార్ న్యూయార్క్ సదస్సులో పాల్గొంటారు.మన రాష్ట్రం నుంచి సదస్సుకు హాజరవుతున్న హేమకుమారి పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం పేకేరు గ్రామ సర్పంచిగా ఉన్నారు. ఈ సదస్సులో సీఎం జగన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి నుంచి చోటు చేసుకున్న అభివృద్ధి,రాజకీయ,ఇతర కీలకరంగాల్లో మహిళలకు 50శాతానికిపైగా భాగస్వామ్యం కల్పించడం తదితరంశాలపై అంతర్జాతీయ వేదికపై వివరిస్తారు.ఇక హేమకుమారి జెఎన్‌టియు(కాకినాడ) నుంచి ఎంటెక్ పట్టాపొందారు.ఐదేళ్ళ పాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ లెక్చరర్‌గా పనిచేసారు.

## ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు



**- రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ**
**- అన్నివర్గాల డ్రైవర్లకు ప్రమాదబీమా, ఆరోగ్యబీమా, విద్యారుణాలు - చంద్రన్న బీమా పునరుద్ధరణ..**
**అసంఘటిత కార్మికులకూ వర్తింపు -'మేడే' సందేశంలో టిడిపి అధినేత చంద్రబాబు**

**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ కష్టంతో ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూత నిచ్చేశ్రామికుల హక్కులను కాపాడటంలో టిడిపి ఎల్లప్పుడూ ముందుంటుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రమదోపిడీని ఎదిరించి శ్రమశక్తి గెలుపొందిన మహోజ్వల చారిత్రాత్మక దినం మేడే అని పేర్కొన్నారు. తాజాగా తాము విడుదల చేసిన 2024 ఎన్నికల కూటమి మేనిఫెస్టోలో కూడ కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్నివర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు రూ.4లక్షల వరకు పొందే రుణాలపై 59శాతం పైబడిన వడ్డీ సబ్సిడీని ఇస్తామన్నారు. బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్‌కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15వేలు ఆర్థికసాయం అందజేసామని తెలిపారు.

గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ చేత్తో సాయం ఇచ్చి ఆ చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు మేం చేయమని అన్నారు. అందుకే జీఓ21 రద్దు చేసి సెస్‌ల భారం తగ్గిస్తామని తెలిపారు. అలాగే వాహనాలపై వైసిపి ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్‌ను రద్దు తగ్గించటానికి కృషిచేస్తామన్నారు.

గత టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన చంద్రన్నబీమా పథకాన్ని పునరుద్ధరించి, అసంఘటిత కార్మికులందరికీ వర్తింపజేస్తామని, సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10లక్షల బీమా సౌకర్యం కల్గిస్తామని తెలిపారు. భవననిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తామని,ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు తెలిపారు.

## కూటమి మేనిఫెస్టోలో వాగ్దానాలను అమలు చేయడం సాధ్యం కాదు:

**ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు ఐవైఆర్ కృష్ణారావు**



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు,పవన్ కల్యాణ్ అమలుగాని వాగ్దానాలతో రూపొందించిన ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను సమర్ధించలేమని ఏపీ ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి,బిజెపి నాయకులు ఐవైఆర్ కృష్ణారావు వ్యాఖ్యానించారు.దీనిని స్వాగతిస్తోందోమోగాని, సమర్ధించదన్నారు.ఇది ఉమ్మడిగాని ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక అన్నారు.దీనిని అమలు చేయడం సాధ్యం కాదన్నారు.నిన్న కూటమి నాయకుల నడుమ చంద్రబాబు,పవన్ కల్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టోపై బిజెపి నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఎన్నిక ప్రణాళికను స్వాగతిస్తాంగాని సమర్ధించమని పార్టీ నాయకులు జీవీఎల్ నరసింహరావు,నందమూరి పురందేశ్వరి వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి,బిజెపి నాయకులు ఐవైఆర్ కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీనేత సిద్దార్ నాథ్‌సింగ్ సమక్షంలో చంద్రబాబు.పవన్ విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలో పలు అంశాలు అమలు చేయడానికి సాధ్యం కానివన్నారు.అంతేకాకుండా కొన్ని అంశాల్లో స్పష్టత లేదన్నారు.టీడీపీ.జనసేన ఇచ్చిన హామీలకు, బిజెపి విధానాలకు సారూప్యత లేదన్నారు.అనేక అంశాల్లో బిజెపి జాతీయ విధానం అమలు చేస్తోందన్నారు.ఈ విధానాలను మేనిఫెస్టోలో గౌరవించిన పరిస్థితి లేదన్నారు.,అందుకే ఏపీలో మేనిఫెస్టోకు దూరంగా ఉంటామన్న వైఖరిని బిజెపి కన్వర్చిందన్నారు.ఇది జనసేన,టీడీపీ మేనిఫెస్టోగానే భావించాలన్నారు.ఇందులో కొన్ని వాగ్దానాలు బిజెపి విధానాలకు భిన్నంగా ఉండటాన్ని గమనించాలన్నారు. పార్టీ నాయకత్వం ఈ ప్రణాళికను సమర్ధించబోదన్నారు.తమ పార్టీ ఈ విషయంలో ఒక స్పష్టతతో ఉందన్నారు.

## జగన్‌ను చంపేందుకు కుట్ర జరుగుతోంది, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తా- పోసాని కృష్ణమురళి



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రెడ్డికి ప్రాణహాని ఉందని ఏపీ చలనచిత్ర,టీవీ.నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి ఆరోపించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన వీడియో విడుదల చేసారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం జగన్‌ను నిన్ను చంపితే దిక్కెవ్వరు అని బహిరంగంగా వ్యాఖ్యలు చేసినా పట్టించుకునేవాడే లేరని ఆవేదన వ్యక్తం చేసారు.ఈసీగాని, రాష్ట్రపోలీసు యంత్రాంగాలు గాని ఈ విషయంపై స్పందించలేదన్నారు. అందుకే సీఎం వైఎస్ జగన్‌కు ప్రాణహానీపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) చంద్రచూడ్‌కు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కి ఒక రోజు రండి తిరిగి చూడండి. వైఎస్ జగన్ ను కాపాడండి అని లేఖలో సీజేఐను కోరనున్నట్టు పోసాని వెల్లడించారు .వైఎస్ జగన్‌ను కాపాడండి అని సీజేఐకి రాసే లేఖలో విజ్ఞప్తి చేస్తా అన్నారు. ఇక, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తు పెట్టుకుని ఏదైనా చేస్తా అన్నట్టుగా చంద్రబాబు ఉన్నారని మండిపడ్డారు. భారత్ దేశంలో నెంబర్ వన్ డాన్ చంద్రబాబు అన్నారు.ఆయన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు నమ్మాలని విజ్ఞప్తి చేశారు ప్రతి యుగానికి ఒక రాక్షసుడు ఉంటాడు. ఈ యుగంలో చంద్రబాబు రాక్షసుడు అంటూ ధ్వజమెత్తారు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే. ఆ పార్టీలో చేరితే ఎవరు ఏం చేసినా నడుస్తుందా అన్నారు.వారితో కలిస్తే చంద్రబాబు చేసిన అవినీతి కూడా కనిపించదా అని పోసాని కృష్ణమురళి అన్నారు. ఫేక్ వీడియోపై వెంటనే స్పందించి వెంటవెంటనే కేసులు పెడుతున్నారు. మరి బహిరంగంగా సీఎం వైఎస్ జగన్‌పై చంద్రబాబు నాయుడు చంపుతానంటూ చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడంలేదు. చంద్రబాబు కామెంట్లను రాష్ట్రపతి, ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా..ఇతర నేతలు ఎవరూ వినలేదా.. ఈ ఘటనపై అసలు చర్యలు తీసుకోరా..అని ఆగ్రహం వ్యక్తం చేశారు పోసాని కృష్ణమురళి.

## కార్మికులే సౌభాగ్య ప్రదాతలు: పవన్‌కళ్యాణ్

**అమరావతి, మే1, ప్రభాతవార్త ప్రతినిధి:** కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకునే ఏకైక పండుగ మే.డే అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం మేడే సందర్భంగా ఆయన స్పందిస్తూ, కష్టే ఫలి అంటారని, ఎక్కడకష్టం ఉంటుంటో , ఎక్కడ స్వేదం చిందుతుందో అక్కడ సౌభాగ్యం విలసిల్లుతుందనేది జరగమెరిగిన సత్యమని అన్నారు. కార్మికులు, కర్షకులు లేనిఇ దేశం ఉండదని, కార్మికులు లేని దేశం మనజాలదు అని పేర్కొన్నారు. వారే దేశానికి రథసారధులు అన్నారు. ఎండనక, వాననక, అన్నికాలాలు, ప్రతికూల పరిస్థితుల్లో సైతం తమ రక్తాన్ని స్వేదంగా మార్చి దేశానికి, ప్రజలకు సంపదను సమకూర్చేది కార్మికులే అని అన్నారు. శ్రమైక జీవనంలో తరలించే ప్రతిఒక్కరికీ నమస్కారాలు అని పవన్ పేర్కొన్నారు.

## జగతికి మూలమైన కార్మిక ప్రపంచం: లోకేష్

**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం, జాలరి పగ్గం, సాలెల మగ్గం.. శరీర కష్టం, స్ఫురింపజేసి గొడ్డలి,రంపం, కొడవలి, నాగలి, సహస్ర వృత్తుల, సమస్త చిహ్నాలతో జగతికి మూలమైన కార్మిక, కర్షక, శ్రామిక ప్రపంచానికి మేడే శుభాకాంక్షలు అంటూ లోకేష్ తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల నుంచి తమిళనాడు.. అసోంలకు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 1 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి తమిళనాడు, అస్సాం రాష్ట్రాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం రల్వేశాఖ మే 1 నుంచి వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి తమిళనాడులోని రామనాధాపురం వెళ్లే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి తమిళనాడులోని రామనాధపురం వెళ్లే నెంబర్ 07695 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు మే 01 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారాల్లో బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో రామనాధాపురం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07696 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 03 నుంచి జూన్ 28 వరకు ప్రతిశుక్రవారాల్లో బయల్దేరుతుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి అస్సాంలోని డిబ్రుఘర్ టౌన్ వెళ్లే నెంబర్ 07046 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో డిబ్రుఘర్ టౌన్ ను ంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07047 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23 నుంచి జూన్ 27 వరకు ప్రతి గురువారాల్లో బయల్దేరుతుంది.

## నేటి నుంచి రాష్ట్రంలో తిరిగే పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మే 1 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రైల్వే మౌలిక సదుపాయాల క ల్పన పనుల కారణంగా బెళగావి-భద్రాచలం-భద్రాచలం మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేయడంతోపాటు, తిరుతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్ య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి స్టేషన్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశామన్నారు. బెళగావి నుంచి భద్రాచలం వెళ్లే నెంబర్ 07335 రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 01 నుంచి, భద్రాలం నుంచి బెళగావి వెళ్లే నెంబర్ 07336 రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ( ఈ నెల 02 న ఉంచి ) తదుపరి ఉ త్తర్వులు జారీ చేసే వరకు రద్దు చేశామన్నారు. అలాగే నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ బళ్లారి-రాయదుర్గం సెక్షన్లఓని సిద్దాపూర్, కారఠగే, కదిరిదేవరపల్లి స్టేషన్లలో జరుగుతున్న యార్డ్ విస్తరణ పనుల కారణంగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను, మరో మూడు మాసాలపాటు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లుల మధ్య పాక్షికంగా రద్దు చేశ్శారు. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 07589 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును మే 01 నుంచి జులై 31 వరకు, కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్07589 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును మే 01 నుంచి జులై 31 వరకు, కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07590 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 02 నుంచి ఆగస్టు 01 వరకు మూడు మాసాలపాటు రద్దు చేశామన్నారు.

## లోకేష్‌ను సిఎం చేయాలనే చంద్రబాబు తాపత్రయం

**- వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి**

**- రేవంత్‌రెడ్డి..సుజనా..సిఎం రమేష్..పురందేశ్వరిలు బాబు కోవర్టులు !!**



. కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న లక్ష్మీ పార్వతి

**కుప్పం, మే 1 ప్రభాతవార్త** తన తనయుడు నారా లోకేష్‌ను సిఎం చేయాలనే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తాపత్రయపడుతున్నారని గతంలో వీరిద్దరూ రాష్ట్రాన్ని లూటీ చేశారని ఎన్టీఆర్ సతీమణి, వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ పార్వతి విమర్శలు చేశారు. బుధవారం కుప్పంలో జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, కుప్పం అభ్యర్థి భరత్‌తో కలసి ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె ప్రసంగించారు. తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి, సుజనాచౌదరి, సిఎం రమేష్, పురంధేశ్వరిలు చంద్రబాబు కోవర్టులు అని విమర్శించారు. గతంలో చంద్రబాబునాయుడు అధికార దాహంతో తనమామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబుకు జీ హుజూర్ అనే పవన్ కళ్యాణ్ లీడర్, హీరో కాదని సిఎం జగన్ రియల్ హీరో అని ఆమె ప్రశంసల్లో ముంచెత్తారు. విజనరీ అంటే సిఎం జగన్ దే నన్నారు. 25 కేసులున్న చంద్రబాబు న్యాయ వ్యవ స్థల్ని సైతం పక్కదారి పట్టించారని ఆరోపించారు.

దివంగత ఎన్టీఆర్ ప్రజలకు మేలు చేయాలని తొమ్మిది నెలల్లోనే అధికారంలో వచ్చారని ఆ సమయంలో చంద్రబాబు ఎక్కడున్నారని ప్రశ్నించారు. తాను,ఎన్టీఆర్ కలసి 1994 ఎన్నికల్లో 258సీట్లు గెలిచామన్నారు.

## రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో అభివృద్ధి జాడ ఎక్కడ

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**విజయవాడ,మే1, ప్రభాతవార్తప్రతినిధి:** అస్పష్టమైన హామీలతో ప్రజల్ని మభ్యపెడుతున్న బీజేపీ, టీడీపీ, జనసేన మేనిఫెస్టోలో అభివృద్ధి జాడ ఎక్కడ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు ప్రశ్నించారు. ఉమ్మడి మేనిఫెస్టోలో విభజన హామీలు, ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితుల ప్రస్తావనే లేకపోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఆయన అన్నారు. మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన కూటమి ఎన్నికల ప్రణాళిక ప్రజలను మోసగించేదిగా ఉందన్నారు.కేజీ టు పీజీ సిలబస్‌ని రివ్యూ చేయడం అంటే బీజేపీ మతోన్మాద ఎజెండాకి మద్దతిచ్చి విద్య కాషాయికరణకి అంగీకరించడమేనన్నారు. బీజేపి మాయలోపడి ముస్లింలకి నష్టం చేస్తున్న సీఏఏపై మాటమాత్రం ప్రస్తావించకపోవడం మైనార్టీలను వంచించడమేనని విమర్శించారు. సీపీఎస్ రద్దుపైన, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై అస్పష్టమైన హామీలు ఇచ్చారన్నారు. సంపద పెంచుతామని చెబుతున్నారు తప్ప మేనిఫెస్టోలో ఎలా సంపద పెంచుతారో ఎక్కడా పేర్కొనలేదన్నారు.

## పుష్పగిరి మఠంలో గురుసంక్రమణ హోమాలు

**శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో విరాలజిల్లుతుంది. ఈ నేపధ్యంలో సామాజిక సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తిలోని తేరువీధిలో వెలసిన పుష్పగిరి మఠంలో ఆదివారం జయనిధి సేవా సంఘం సారధ్యంలో గురు సంక్రమణ హోమాలు నిర్వహించారు.వరదగురుకుల్ సారధ్యంలో కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించారు. నవగ్రహాల్లో పంచమగ్రహమైన గురు గ్రహం మేషరాశి నుంచి వృషభరాశిలోకి ప్రవేశించిన సందర్భంగా పూజలు హోమాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా గురుకుల్ వివరిస్తూ నేడు గురుగ్రహ సంక్రమణ పూజలు హోమాలు నిర్వహించామన్నారు. ఆ తరువాత శతృబాధ నివారణకు, రుణ విమోచనకు కాలభైరవ హోమం నిర్వహించినట్లు తెలిపారు. గురు దక్షిణామూర్తి చిత్రపటానికి పాలు, పెరుగు, గంధం, కుంకుమ, సికాయ, పంచామృతం వివిధ రకాలు అభిషేకాలు నిర్వహించినట్లు వివరించారు. తరువాత స్వామి వారికి వివిధ పుష్పాలతో అలంకరణ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పంచహారతులు అందించారు. భక్త జనానికి తీర్థ ప్రసాదాలు అందించారు.

# తిరుమల సమాచారం

## భవిష్యత్ తరాలకు 'నాలెడ్జ్ బ్యాంక్'గా వేదసమ్మేళనం సదస్సు

**- వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉంది :టిటిడి ఇఒ ధర్మారెడ్డి**



**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ వైదిక ధర్మంలో దాగివున్న విజ్ఞాన బీజాలను అన్వేషించడమే లక్ష్యంగా నాలుగురోజులు జరిగే వేదసమ్మేళనం సదస్సు భవిష్యత్ తరాలకు "నాలెడ్జ్‌బ్యాంక్"గా ఉపయోగపడుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉందన్నారు. ఆధునిక శాస్త్రాలను వేదశాస్త్రాలను కలపడం ద్వారా పరిమితులకు మించి, వినూత్న ఆవిష్కరణలను తీసుకురావడానికి ఈ సమ్మేళనం ఒక వేదికగా పనిచేయాలని ఆకాంక్షించారు. మానవజాతి శ్రేయస్సు కోసం వేద,ఆధునిక శాస్త్రాలను అధ్యయనం చేయాలన్నారు.వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వేదాలు, ఆధునిక శాస్త్రాలను మిళితం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ, భారతీయ విజ్ఞాన వ్యవస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో నాలుగురోజుల విజ్ఞాన సమ్మేళనం బుధవారం ప్రారంభమైంది. ఈ సమ్మేళనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. శాస్త్రోక్తమైన,ధార్మిక విధానాలు రెండింటిని మేళవించి పదిరోజులుపాటు దాదాపు 8లక్షలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనాన్ని కల్పించినట్లు ఆయన చెప్పారు. తిరుపతిలో శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం స్థాపనలో వైదిక ధర్మ పరిరక్షణ, ప్రచారంతోబాటు భవిష్యత్ తరాలకు మానవాళికి ఉపయోగపడే నూతన ,సుస్థిర పద్దతులను స్థాపించడం కోసం వేద, ఆధునిక శాస్త్రాలు రెండింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే టిటిడి ప్రధాన లక్ష్యమని ఇఒ అన్నారు. ప్రపంచ వేదవిజ్ఞానకేంద్రంగా శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం తయారవుతుందన్నారు. న్యూఢిల్లీలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య శ్రీనివాస వరఖేడి ,ప్రఖ్యాత సంస్కృత పండితులు చంద్రశేఖర సరస్వతి, విశ్వమహా విద్యాలయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుటుంబశాస్త్రి, తిరుపతి ఐఐటి డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ, న్యూఢిల్లీకి చెందిన ఐకెఎస్ డివిజన్ జాతీయ కో ఆర్డినేటర్ ఆచార్య జిఎస్ ఎన్ మూర్తి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, డీన్‌లు పాల్గొన్నారు.

## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనం, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులపై తమ సూచనలు,సలహాలు తెలిపేందుకు 3వతేదీ శుక్రవారం (రేపు) "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు తమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## 18,19తేదీల్లో మొగలిచెర్ల దత్తాత్రేయ ఆరాధన మహోత్సవాలు



**తిరుపతి,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో నెల్లూరుజిల్లా లింగ సముద్రం మండలం మొగలి చెర్లలో కొలువైన దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవాలు రెండురోజులు వేడుకగా జరగనున్నాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ ఆరాధన మహో త్సవాల్లో మేనలె 18వతేదీ శనివారం సాయంత్రం కలశ ఉత్సవం,రాత్రికి అభిషేకాలు, 19వతేదీ ఆదివారం దత్తదీక్షాపరులచే పండరీ భజనలు, సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం ఉంటుందన్నారు. ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. భక్తులు దత్తాత్రేయస్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆరాధన మహోత్సవాలకు సంబంధించి 9908973699నంబర్‌కు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

## భక్తులు తగ్గినా వందకోట్లుదాటిన ఏప్రిల్ నెల వెంకన్న హుండీ ఆదాయం !

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వరుసగా నాల్గవనెల ఏప్రిల్‌లోనూ హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డుచేకూరింది. గడచిన నెలలో దాదాపు 101.63కోట్ల రూపాయల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది.భక్తుల సంఖ్య తగ్గినా కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గలేదు. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడునెలలు వేసవిసెలవుల నేపధ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కుబడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. దీనికి నిదర్శనంగా ఏప్రిల్ నెలకుసంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే 16వతేదీ హుండీ ద్వారా 4.28కోట్లు రూపాయలు, 2వతేదీ 4.04కోట్లు రూపాయలు, 29న 4.10కోట్లు, ఏప్రిల్ 30న 3.59కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 3కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరింది. గతనెలలో 24వతేదీ తక్కువగా 2.66కోట్లు రూపాయలు, 9న 2.71కోట్లు రూపాయలు, 25న 2.72కోట్లు రూపాయలు ఇలా 3కోట్లకంటే తక్కువ చేకూరింది. సరాసరి 30రోజులకు సంబంధించి 101.63కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసులవెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.17లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ నెల 27న 86,241మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 29న 77,673మందికి, 30న 72,310మందికి, 20న 77,366మంది, 26వతేదీ 81,212మంది, 13న 82,139మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేయించారు.

## నేటి నుంచి ఉత్తరాంధ్రలో బాలకృష్ణ 'స్వర్ణాంధ్ర సాకార యాత్ర'

**అమరావతి, మే1, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా టిడిపి నాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం నుంచి ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యటించనున్నారు. ఈమేరకు షెడ్యూల్ విడుదలైంది..గురువారం సాయంత్రం 4.30గంటలకు చీపురుపల్లి, అనంతరం 6 గంటలకు విజయనగరంలో జరిగే సభల్లో బాలకృష్ణ ప్రసంగిస్తారు. మే3వ తేదీ శుక్రవారం సాయంత్రం 4.30గంటలకు భీమిలి, అనంతరం 6 గంటలకు శృంగవరపుకోట, తదుపరి వైజాగ్ రోడ్‌షోలో ఆయన పాల్గొనున్నారు.

2-5P7exHMNWJQE.qxd:2-5P7exHMNWJQE.qxd 01/01/01 7:44 AM Page 1



# 'జనసేన' పోటీ చేయని ప్రాంతాల్లో గాజు గ్లాసు గుర్తును ఫ్రిజ్ గుర్తుగా చేయాలి

**- హైకోర్టు ఆదేశాలను తప్పుగా అర్థం చేసుకున్న ఎన్నికల కమిషన్ - ఓటర్లపై బెదిరింపులకు పాల్పడుతున్న విశాఖ ఎంపి ఎంవివి, ఉదయగిరి అభ్యర్థి 'మేకపాటి'పై చర్యలు తీసుకోవాలి - ఎన్నికల కమిషన్‌కు టిడిపి సీనియర్ నేత వర్ల రామయ్య వినతి**



బుధవారం ఎన్నికల ప్రధానాధికారికి వినతిపత్రం అందజేస్తున్న వర్ల రామయ్య తదితరులు

**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** హైకోర్టు ఆదేశానుసారం జనసేన పార్టీ పోటీ చేయని స్థానాల్లో గాజు గ్లాసు గుర్తును ఫ్రిజ్ గుర్తుగా చేయాలని ఎన్నికల కమిషన్‌కు టిడిపి నేతలు విజ్ఞప్తి చేశారు.. గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎన్నికల కమిషన్ తప్పుగా అర్థం చేసుకుందని పేర్కొన్నారు. జనసేన పార్టీ పోటీ చేయని స్థానాల్లో గాజు గ్లాసు గుర్తును ఎవరికీ కేటాయించకుండా ఫ్రిజ్ గుర్తు కేటాయించాలని కోరారు. ఓటర్లపై బెదిరింపులకు పాల్పడుతున్న విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార వైఎస్సార్సీ పార్టీ నాయకులకు అండగా ఉంటూ, అనంతపురం ఎమ్మెల్యేకు తొత్తులా వ్యవహరిస్తున్న డిఎస్పీ వీరరాఘవరెడ్డిని ఎన్నికల విధులకు దూరంగా పెట్టాలని విజ్ఞప్తి చేశారు.. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగితే వైకాపా నాయకులు పెట్టిపేడ సర్దుకుని శంకరగిరి మాణ్యాలు పలకటం తథ్యమని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా శాంతియుత వాతావరణంలో జరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తదితరులు పేర్కొన్నారు.

**గాజు గ్లాసు గుర్తును ఫ్రిజ్ చేయాలి:** జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును ఎన్నికల సంఘం తప్పుగా అర్థం చేసుకుందన్నారు. ఎక్కడైతే జనసేన పార్టీ పార్లమెంట్‌కు పోటీ చేస్తుందో ఆ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులెవ్వరికీ, గాజు గ్లాసు గుర్తు కేటాయించకూడదని హైకోర్టు ఆదేశాలిచ్చిందని తెలిపారు. ఒక పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ స్థానాల్లో ఒక్క స్థానంలోనైనాన జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్లైతే మిగిలిన 6 స్థానాలతోపాటు పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడా గాజు గ్లాసు గుర్తు కేటాయించకూడదని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు.. కానీ ఎన్నికల సంఘం మాత్రం కోర్టు ఆదేశాలను తప్పుగా అర్థంచేసుకుని జనసేన పోటీ చేయని ఏ స్థానంలోనైనా గాజు గ్లాసు గుర్తును ఎవరైనా కోరితే ఇస్తామని ఎన్నికల కమిషన్ చెబుతుందన్నారు. ఈ విధానం సరైంది కాదని అన్నారు. మా అభ్యర్థలను ఎన్నికల కమిషన్ అర్థం చేసుకోవటం లేదన్నారు. కూటమి విజయాన్ని ఆపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. తప్పని పరిస్థితుల్లో మేం కోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని అన్నారు.

పోలీసుల అధికారిగా ఉండేందుకు డిఎస్పీ వీరరాఘవరెడ్డి అనర్హుడు: అనంతపురంలో పనిచేస్తున్న డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.. ఎమ్మెల్యేకు బంధువు కావటంతో వైకాపాకు ఓటు వేయండని బహిరంగంగా ప్రచారం చేస్తున్నారని , ఈ రకంగా డిఎస్పీ వ్యవహరిస్తుంటే. స్థానిక ఎన్నికల అధికారులు ఏంచేస్తున్నారో తెలియటం లేదన్నారు. ఆయన పోలీసు అధికారిగా ఉండటానికి అనర్హుడు అని, ఎన్నికల విధుల్లో ఆయన ఉండకుండా తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

**ఓటర్లను భయంబ్రాంతులకు గురిచేస్తున్న వైఎస్సార్సీ నాయకులపై కేసు నమోదు చేయాలి:** విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ నేటికీ అడ్డుఅదుపులేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. రాజకీయ లబ్ధిపొందాలని, ఏదో రకంగా తిరిగి అధికారంలోకి రావాలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఉదయగిరి నియోజక వర్గంలో ఎవరైనా టిడిపికి ఓటు వేస్తే ఊరునుంచి బహిష్కరిస్తామంటూ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఓటర్లను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని, ఆయనపై వెంటనే కేసు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ పునరుద్ధరిస్తాం

**యువతకు 20లక్షల ఉద్యోగాలు, ఎ-2 విజయిసాయిరెడ్డి జాగ్రత్త , ప్రజారంజకపాలన కొనసాగిస్తాం: నారా లోకేష్**



బుధవారం నెల్లూరు విర్సీ కళాశాల మైదానంలో యువతతో లోకేష్ ముఖాముఖి

**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిప్పులాంటి మనిషని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నాడు. బుధవారం నెల్లూరు నగరంలోని విర్సీ కళాశాల మైదానంలో యువగళం కార్యక్రమంలో భాగంగా యువతతో లోకేష్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు, మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలన్నా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో అన్ని స్థానాల్లో గెలిపించాలన్నారు. యువతీ, యువకులు అభివృద్ధి, సంక్షేమం, ఐటీ, లా అండ్ ఆర్డర్, ఉద్యోగావకాశాలు తదితరాలపై అడిగిన అనేక ప్రశ్నలకి లోకేష్ సరైన సమాధానాలు చెప్పి యువతని సంతృప్తి పరిచాడు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో చంద్రబాబు ఎలాంటి అవినీతికి పాల్పడలేదు కాబట్టే, కోర్టు కూడా ఆ కేసు తీసుకోలేదన్నాడు. అలాంటి చంద్రబాబుని ఈ సైకో జగన్ తప్పుడు కేసులో 53రోజులు జైలుపాలు చేసి సరిదిద్దుకోలేని తప్పు చేశాడన్నాడు. దానికి ఈ జగన్ రానున్న రోజుల్లో శిక్ష అనుభవించక తప్పదన్నాడు. ఎన్నో లక్షల మంది యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అత్యంత నాణ్యమైన శిక్షణ అందించి వారికి బంగారు బాటను వేసిన ఘనుడు చంద్రబాబని కొనియాడాడు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నూరు రోజుల్లోనే తిరిగి స్కిల్ డెవలప్‌మెంట్ పథకాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి యువతకు బంగారు భవిష్యత్తు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చాడు. జిల్లాలో అనేక పరిశ్రమలు స్థాపనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నాడు. టీడీపీ అధికారంలోకి రాగానే విమానాశ్రయాన్ని ఏర్పాటు చేస్తామన్నాడు. జిల్లాకు భారీగా పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చాడు. ఉద్యోగులను అన్ని విధాలా ఆదుకుంటామని, సీపీఎస్‌పై కమిటీ వేసి ఉద్యోగులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపాడు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేసేలా కృషి చేస్తానని చెప్పాడు. ఆక్వా రైతన్నలను ఆదుకుంటామని అన్నాడు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను పాత పద్ధతిలో అమలు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తానని తెలియచేశాడు. అలాగే తిరిగి విదేశీ విద్యని పునరుద్ధరిస్తాడన్నాడు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పేమెంట్ సీట్ల విధానాన్ని పరిశీలిస్తామని చెప్పాడు. ఉద్యోగులకు మెరుగైన ఫిట్‌మెంట్ ఇవ్వడంతోపాటు 1వ తారీఖున జీతాలు అందిస్తాని తెలిపాడు.

## నేడు రాయచోటి, కడప

### నియోజకవర్గాల్లో చంద్రబాబు 'ప్రజాగళం'

**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చేపట్టిన 'ప్రజాగళం' సభలు నిరాటంకంగా జరుగుతున్నాయి. తాజాగా చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌ను పార్టీ అధిష్ఠానం విడుదల చేసింది. ఈనెల 2వ తేదీన (నేడు) రాయచోటి, కడప నియోజకవర్గాల్లో 'ప్రజాగళం' రోడ్‌షో సభల్లో చంద్రబాబు ప్రజల నుద్దేశించి ప్రసంగించనున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉమ్మడి కూటమికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులు, పార్టీల నాయకులు పాల్గొననున్నారు.

# వేసవి నుండి రక్షణకు భక్తులకు పలు సౌకర్యాల కల్పన

**ఇంద్రకీలాద్రి, మే 1, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కల్గించడానికి పలు సౌకర్యాలను దుర్గమ్మ ఆలయంలో ఏర్పాటు చేశారు. దేవదాయ శాఖ కమీషర్ ఎస్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇఒ కెఎస్ రామారావు బుధవారం ఆలయ ప్రాంగణంలో, క్యూలైన్లలో చలువ పందిళ్ళు,

కూలింగ్ పెయింట్లు వేయించారు. అలాగే పలు ప్రాంతాల్లో కూలింగ్ మినరల్ వాటర్ సౌకర్యాలను కల్పించారు. చల్లని మజ్జిగను భక్తులకు పంపిణీ చేయిస్తున్నారు. ఘాట్‌రోడ్డు నుండి శివాలయం వరకు పలు ప్రాంతాల్లో పక్షులు, జంతువులు ఇబ్బంది పడకుండా పలు



మజ్జిగ, మంచినీరు పంపిణీ చేస్తున్న దృశ్యం

చోట్ల ఆహారం, 200 పైగా వాటర్ ప్లాంట్‌లు తదితర ఏర్పాట్లు చేశారు.

# హృద్రోగ బాధితుని ఆదుకున్న ఐదుగురు రక్తదాతలు

**- విజయవంతమైన గుండె శస్త్రచికిత్స**

**జగ్గయ్యపేట, మే 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఐదుగురు విజయవాడ ఆసుపత్రికి సకాలంలో చేరుకుని రక్తదానంచేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడారు. జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి అత్యవసరంగా గుండె శస్త్రచికిత్స చేయాల్సి వుంది. అయితే ఏ పాజిటివ్ రక్తం ప్యాకెట్లు ఐదు అవసరమైఉండగా వాటి కోసం బాధిత వ్యక్తి కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు. దీంతో వారు జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ గ్రూపులోని వారు ఆపదలోవున్న వారిని ఆదుకుంటారనే సమాచారం తెలుసుకుని సదరు బ్లడ్ డోనర్స్ గ్రూపును మంగళవారం సాయంత్రం సంప్రదించారు. బుధవారం ఉదయం శస్త్రచికిత్స చేయాల్సి వుండటంతో వారు కలతచెందారు. సమాచారం తెలుసుకున్న గ్రూపు సభ్యులు స్పందించి మానవత్వాన్ని చాటుకుంటూ విజయవాడ వెళ్ళి రక్తదానం చేశారు. ఇప్పటికి 91 సార్లు రక్తదానం చేసివున్న ఉపాధ్యాయులు నేలవెల్లి రమేష్‌బాబు,
18 సార్లు రక్తదానం చేసిన మైనేని గోవర్ధన్, 9 సార్లు రక్తదానం చేసివున్న అంచె పూర్ణ, ఒక పేరుపొందిన కంపెనీలో హెచ్‌ఆర్‌గా పనిచేస్తున్న నెట్టెం హనుమ, 8 సార్లు రక్తదానం చేసిన విజయ్‌కుమార్, 4 సార్లు రక్తదానం చేసిన మోడిబోయిన మహాలక్ష్మి నాయుడు సకాలంలో విజయవాడ చేరుకుని రక్తదానంచేశారు. ఆపదలోవున్న వారిని నిస్వార్థంగా ఆదుకునేందుకు సహృదయత ఉంటే చాలునని నిరూపిస్తూ, మనుషుల్లో మానవత్వం ఇంకా సజీవంగా ఉందని సుస్పష్టంచేస్తూ ప్రాణాపాయ స్థితిలోవున్న వారికి సకాలంలో రక్తదానంచేస్తూ జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ సభ్యులను విజయవాడ వైద్యులు అభినందించారు. 2021 ఆగస్టు 29న ఏర్పాటైన జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ప్రతినిత్యం రక్తం కావల్సిన వారికి లేదనకుండా ఏర్పాటుచేస్తూ ఎందరో రోగులకు ఆయుష్షునందించారు.

జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన ఎన్‌ఆర్ఐ జూనెబోయిన అర్జునరావు సింగపూర్‌లో ఉద్యోగం చేస్తూ జగ్గయ్యపేట ప్రాంత సమస్యలపై ప్రధానంగా కాలుష్యనివారణ,
రక్తదానం, రోడ్డు ప్రమాదాల విషయాల్లో పలు గ్రూపులను సోషల్‌మీడియాలో ఏర్పాటుచేసి ఈప్రాంత యువతను సంఘటిత పర్చారు. వందలాది మంది సేవచేసేందుకు ముందుకు వచ్చి ఈగ్రూపులో పేర్లు నమోదుచేసుకుని ఆపద సమయాల్లో సహాయపడుతున్నారు.

# ఆవకాయ పెట్టాలన్నా, ఐటీ కంపెనీ నడపాలన్నా మహిళలకే సాధ్యం

**-పై కేర్ డేటా సెంటర్ ఐటి ఉద్యోగులతో నారా బ్రాహ్మణి ముఖాముఖి**




**మంగళగిరి,మే 1,ప్రభాతవార్త :** కష్టపడే తత్వం,పట్టుదలతో సాధించడం వంటి లక్షణాలు మహిళలను సమాజంలో ప్రత్యేకంగా నిలుపుతాయని నారా బ్రాహ్మణి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఆటోనగర్‌లోని పై కేర్ డేటా సెంటర్‌ను ఆమె సందర్శించారు.2017లో ఐటి మంత్రిగా నారా లోకేష్ ఆహ్వానం మేరకు పై కేర్ కంపెనీ మంగళగిరికి వచ్చింది.ఈ కంపెనీలో ప్రస్తుతం 635మంది యువతీయువకులు ఉద్యోగం చేస్తున్నారు.ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ సరైన ప్రోత్సాహం ఇవ్వాలేకాని మహిళు అద్భుతాలు సృష్టిసారు.ఒక ఐటి కంపెనీలో ఇంతమంది మహిళలు పనిచేయడం నేను మొదటిసారి చూస్తున్నా, నేనివ్వాళ హెరిటేజ్ ఫుడ్స్,బసవతారకం క్యాన్సర్ హాస్పటల్,ఎన్టీఆర్ ట్రస్టు నిర్వహణలో భాగస్వామిని అయ్యానంటే అందుకు నా భర్త లోకేష్,మా అత్తమామల సహకారమే కారణం ,గడిచిన ఐదేళ్ళుగా రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వెళ్ళి పోయాయి.కొత్త కంపెనీల జాడలేదు.యువత ఉద్యోగాలు లేక పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్ళాల్సిన పరిస్థితులు తలెత్తాయి.నేను మీ యువతను కోరేది ఒక్కటే.జాగ్రత్తగా ఆలోచించి ఓటేయండి. అభివృద్ధికి పట్టం కట్టండి,మన ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగం అనే మాట వినబడదు.అలాగే రాబోయే కాలంలో ఈ పై కేర్ కంపెనీ 10వేల మందికి ఉపాది కల్పిస్తుందనే నమ్మకం నాకుంది. పై కేర్ కంపెనీ చైర్మన్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ 2014-19మధ్య ఏపికి వచ్చిన మొట్టమొదటి ఐటి కంపెనీ మా ఈ పై కేర్ డేటా సెంటర్,యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని నారా లోకేష్ ఎంతో తపన పడేవారు.ఆయన ప్రోత్సాహంతోనే మంగళగిరిలో కంపెనీ ప్రారంభించాం.ఈ ఐదేళ్ళలో ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి సహకారం అందలేదు.అయినప్పటికీ మేము ధైర్యంగా కంపెనీ నడుపుతున్నాం.భవిష్యత్‌లో మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.నారా బ్రాహ్మణీతో మాట్లాడేందుకు ఐటీ ఉద్యోగులు ఉత్సాహం కనబరిచారు.భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు.కార్యక్రమం జరిగినంతసేపు కంపెనీ ప్రాంగణమంతా జై బాలయ్య నినాదాలతో హోరెత్తింది.

# ట్రాన్స్‌కో సిఎండి పేరుచెప్పి మోసాలు చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు

**విజయవాడ, మే 1, ప్రభాతవార్త :** ఇంధనశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఏపిట్రాన్స్‌కో సియండి విజయానంద్ పేరుచెప్పి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిపై ఏపిట్రాన్స్‌కో విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసారు. సతీష్(సుబ్బారావు) అనే వ్యక్తి సియండి విజయానంద్ ఫోటోను వాట్సప్ ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకుని తాను విజయానంద్ పిఎస్‌నంటూ ఆయనతో ఏపని ఉన్నా చేయిస్తానంటూ జనం దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదు అందిందని విజిలెన్స్ జెయండి బి.మల్లారెడ్డి బుధవారం ఒప్రకటనలో తెలిపారు. దీనిపై ఇప్పటికే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసామన్నారు. ఇటువంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండటంతోపాటు, ఎవరైనా విజయానంద్‌తో పనలు చేయిస్తామని, ఫైల్స్ క్లియర్ చేయిస్తామని ఎవరైనా నమ్మపలికితే అటువంటి వారి వివరాలు తమకు ఇవ్వాలని ఆయన కోరారు.

# 'నవ సందేహాలు'కు జగన్ సమాధానం చెప్పాలి: వైఎస్ షర్మిల డిమాండ్



**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధిపాతాళానికి దిగజారిపోయిందని రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల దుయ్యబట్టారు.. తాజాగా ఎస్సీ,ఎస్టీల అభివృద్ధిపై సిఎం జగన్‌కు ఆమె లేఖ రాశారు. ఎస్సీ, ఎస్టీఅ అభివృద్ధిపై తాము అడుగుతున్న 'నవ సందేహాలు'కు సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీలపై దాడులు పెరిగిపోయాననిమండిపడ్డారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించారని ఆరోపించారు. సిఎంకు షర్మిల సంధించిన 'నవ సందేహలు' ఇలా ఉన్నాయి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించిన విషయం వాస్తవం కాదా? , సాగుభూమి ఇచ్చేకార్యక్రమాన్ని ఎందుకు నిలిపివేశారు?, 28 పథకాలను అర్థాంతరంగా ఎందుకు ఆపేశారు?, ఎస్సీ, ఎస్టీ పునరావాస కార్యక్రమం ఎపిలో ఎందుకు నిలిచిపోయింది?, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకోసం ప్రవేశ పెట్టిన విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు ఎందకు తీసేశారు?, దళిత, గిరిజన సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి ఎందుక సీట్లు నిరాకరించారు?, ఎస్సీ, ఎస్టీలపై రాష్ట్రంలో దాడులు పెరిగాయి.. ఇది మీ వివక్ష కాదా?, దళిత డ్రైవర్‌ను చంపి సూట్‌కేసులో డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని మీరు ఎందుకు సమర్థిస్తున్నారు?, స్టడీ సర్కిల్స్ నిధులు ఇవ్వకుండా వాటిని ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు? అంటూ షర్మిల ప్రశ్నలు సంధిస్తూ సిఎం జగన్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రచారాన్ని ప్రజలు నమ్మరు: డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి హోదా స్థాయిని దిగజార్చేలా రేవంత్‌రెడ్డి మాట్లాడు తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ప్రచారాన్ని ప్రజలు నమ్మరన్నారు. ఆఖరికి ఫేక్ వీడియోలు సృష్టించే స్థాయికి రేవంత్‌రెడ్డి దిగాజారారన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఎక్కడికి ప్రచారానికి వెళ్లినా ప్రజలు ఛీత్కారానికి గురౌతున్నారన్నారు. అబద్దాలను ఆధారం చేసుకుని బిజెపిపై బురద రుద్దాలని చూస్తుందన్నారు. అబద్దాల ప్రచారంలో చివరికి ఆర్ఎస్ఎస్‌ని కూడా లాగడం జరి గిందన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్‌కూడా రిజర్వేషన్లు రద్దు చేసేదిలేదని అని బహిరంగ ప్రకటన చేశార న్నారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. రాజ్యాంగం అంటే మాకు పవిత్ర గ్రంథంగా భావోద్వేగంగా మోడి చెప్పారు. అబద్దపు విషప్రచారం వల్లే ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌ని గెలిపించారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని దోషిగా ప్రజలు నిలబెట్టబోతున్నారన్నారు.

# ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి బాటలువేసే ఉమ్మడి కూటమి మేనిఫెస్టో

**- ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం శ్రీరఘురామ్**



విలేకరులతో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం శ్రీరఘురామ్, దేశం పార్టీ నాయకులు.

**జగ్గయ్యపేట, మే 1, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ ఆమోదంతో ఉమ్మడి కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టో ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి బాటలువేస్తుందని, నిర్ధిష్టమైన ఒక విజన్‌తో రూపొందించిన ఈకార్యాచరణ రాష్ట్రంలో దెబ్బతిన్న రంగాలను, వ్యవస్థలను గాడిలో పెడుతుందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం శ్రీరఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, మున్సిపల్ కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధులు తాళ్ళూరు వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత నలజాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. శ్రీరఘురామ్ మాట్లాడుతూ గుడ్ గవర్నెన్స్ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే వినపడే మాట అని, అన్ని రంగాలుగా శాంతి భద్రతల పరిరక్షణ, అభివృద్ధి-సంక్షేమం విషయాలలో ఒక ప్రజాస్వామిక పంథాలో వాతావరణాన్ని తీసుకువచ్చే విధంగా కూటమి మ్యానిఫెస్టో విడుదల చేయటం జరిగిందన్నారు. గాడి తప్పిన పరిపాలన, వ్యవస్థలను సరిచేయగల సత్తా కేవలం చంద్రబాబునాయుడుకే ఉన్నదని, అధికారం చేపట్టిన వెంటనే నిరుద్యోగ యువత కోసం మెగా డిఎస్‌పి ఫైల్‌పై తొలిసంతకం పెడతామని చంద్రబాబు ప్రకటించటం నిరుద్యోగ యువతకు సంతోషం కలిగిస్తుందన్నారు.

గడచిన ఐదు సంవత్సరాల జగన్‌రెడ్డి పరిపాలనలో జరిగిన విధ్వంసాన్ని, అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు, వ్యవస్థలను నాశనం చేసినటువంటి విధానాలన్నింటిని పరిగణలోకి తీసుకుని ఒక స్పష్టమైన అవగాహనతో భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సుస్పష్టమైన అవగాహనతో అన్ని రంగాలను స్పృశిస్తూ మేనిఫెస్టోను తయారు చేయటం ముదావహమన్నారు. జర్నలిస్టులకు కూడా ఉచిత నివాస స్థలం, అక్రిడేషన్స్ కల్పిస్తూ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చామన్నారు. చంద్రబాబును సిఎం చేసుకోవటం రాష్ట్ర ప్రజలకు కూడా అత్యావశ్యమని అభిప్రాయపడ్డారు.

# ఐసెట్ దరఖాస్తు గడువు పెంపు

**అపరాధ రుసుం లేకుండా 7వరకు స్వీకరణ, అపరాధంతో మే 25 వరకు అవకాశం, జూన్ 4, 5 తేదీల్లో పరీక్ష**

**హైదరాబాద్, మే1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024కి సంబంధించి దరఖాస్తు గడువును పెంచుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. ఎటువంటి అపరాధ రుసుం లేకుండే మే 7 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఐసెట్-2024 ఛైర్మన్ ప్రొఫెసర్ టి రమేష్, ఐసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ నరసింహా చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్ నోటిఫికేషన్‌ను మార్చి 5న జారీ చేశారు. మార్చి 6 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఐ సెట్-2024ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 30 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నట్టు నోటిఫికేషన్‌లో ప్రకటించగా అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యర్థలన మేరకు అపరాధ రుసుం లేకుండా ఈ నెల7వరకు దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించారు. అపరాధ రుసుంతో మే 27వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవడానికి మే 17 నుంచి 20వరకు అవకాశం కల్పించారు. మే28నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశమిచ్చారు. పరీక్షలను జూన్ 4,5 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వర కు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5వరకు రెండు విడతలుగా నిర్వహించనున్నారు.

## రచయితల పుస్తకాల ముద్రణకు తెలుగువర్సిటీ ఆర్థిక సహాయం

**హైదరాబాద్ (నాంపల్లి), మే 1 ప్రభాతవార్త :** తెలంగాణ తెలుగు రచయితలకు తమ రచనలను ముద్రించుకోవడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యం ఆర్థిక సహాయం అందజేస్తుంది. దరఖాస్తును విశ్వ విద్యాలయంలోని విస్తరణ సేవావిభాగం నుండి లేదా విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తెలుగుయూనివర్సిటీ.ఎసి.ఇన్ నుండి పొందవచ్చు. దరఖాస్తును పూర్తిచేసి ఏదేని ముద్రణా సంస్థ నుండి పొందిన ఒక కొటేషన్‌ను తీసుకొని దరఖాస్తుకు జతపరచాలి. 31-05-2024 తేదీలోగా ఇన్‌చార్జి,

విస్తరణ సేవావిభాగం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పరిపాలనా భవనం, సాయినగర్, బాచుపల్లి ప్రాంగణం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500 118 చిరునామాకు పంపాలని విశ్వవిద్యాలయం కోరుతోంది.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఓఎంఆర్ విధానంలో నిర్వహణ

**జూన్ 9న పరీక్ష, స్పష్టం చేసిన టీఎస్‌పీఎస్‌సీ**

**హైదరాబాద్, మే1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించినున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) స్పష్టం చేసింది. ప్రిలిమినరీ పరీక్షను జూన్ 9న నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 563 గ్రూప్-1పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. గతంలో 560 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 4/2022ను రద్దు చేసి.. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం కొత్తగా నోటిఫికేషన్ నంబర్ 2/2024ను జారీ చేసింది. కొత్తగా 563 గ్రూప్-1పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసి.. కొత్త నోటిఫికేషన్‌కి సంబందించి దరఖాస్తులను ఫిబ్రవరి 23నుంచి మార్చి 16వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించారు. అనంతరం మార్చి 22 నుంచి 27 వరకు ఎడిట్ ఆప్షన్‌కి అవకాశం కల్పించింది. ప్రిలిమినరీ పరీక్షను ఆబ్జెక్టివ్ టైప్‌లో జూన్ 9న నిర్వహించాలని ముందుగానే ప్రకటించిన కమిషన్.. ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించనున్నట్టు ప్రకటించింది.మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21నుంచి నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో జరిగి రద్దయిన గ్రూప్-1 పరీక్షకి 3.80 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో సుమారు 2.90 లక్షల మంది ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరయ్యారు. ఇప్పుడు కొత్తగా జారీ చేసిన గ్రూప్-1కి 4.01 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

2-4pg10.qxd:2-4pg10.qxd 01/01/01 6:26 AM Page 1





## డేంజర్ జోన్‌లోకి కెప్టెన్ హార్దిక్ పాండ్యా

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజనులో హార్దిక్ పాండ్యాకు కష్టాలు వెంటాడుతున్నాయి. ముంబై ఇండియన్‌నజట్టు కెప్టెన్ హార్దిక్ డేంజర్ జోన్‌లోకి వెళ్లాడు. లక్నో సూపర్ కింగ్స్‌తో తాజాగాజరిగిన మ్యాచ్‌లో ముంబాయి ఇండియన్స్ ఓటమిపాలైంది. దీంతో ముంబయి ఇండియన్స్‌కు ప్లే ఆఫ్ అవకాశాలు దూరమయ్యాయి. ఈవిధంగా ఓటమితో పాటు, మరోవైపు ప్లే ఆఫ్ ఆశలు గల్లంతు అయిన బాధలో ఉన్న హార్ధిక్ పాండ్యాకు ఇప్పుడు మరో కష్టం వచ్చి పడింది. మార్గదర్శకలను ఉల్లంఘించినందుకు గాను పాండ్యాకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు భారీ జరిమానా విధించారు. ఈ మెగా ఐపీఎల్ టోర్నీలో రెండోసారి స్లో ఓవర్ రేట్ వేసినందుకు గాను 24 లక్షల రూపాయల మేర జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేవలం కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు మాత్రమే కాకుండా, ముంబై జట్టులోని ఇతర ప్లేయర్లకు కూడా ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు జరిమానా విధించారు. జట్టులోని ప్లేయింగ్ 11లో ఉన్న వారందరికీ 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25% జరిమానావిధించారు. ఈరెంటింటిలో ఏది తక్కువగా ఉంటే దానికి ఆటగాళ్లు ఎదుర్కొవాల్సి ఉంటుంది. కాగా హార్ధిక్ పాండ్యా మరోసారి స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్షకు గురైతే మరింత భారీ జరిమానా విధిస్తారు. ఈ లెక్కన దాదాపు 30 లక్షల రూపాయల జరిమానాతో పాటు, ఒక మ్యాచ్ నిషేధం కూడా పడుతుంది.

# టి 20లో బెర్త్ దక్కని కీలక ప్లేయర్స్




## అన్ లక్కీగా మిగిలిన యంగ్‌స్టార్స్

### విధ్వంసకర ఆటగాళ్లకూ సెలక్షన్ కమిటీ షాక్

**ఢిల్లీ:** ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ప్రతిభ చూపిన కీలక ప్లేయర్లకు వరల్డ్ కప్ టీ 20లో చోటు దక్క లేదు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు (బిసీసీఐ) చెందిన సెలక్షన్ కమిటీ ఎంపికలో మెరికల్లాంటి వారిని, విధ్వంసకర ఆటగాళ్లను సైతం పక్కన పెట్టారనే విమర్శలు ఉన్నాయి. బిసీసీఐ ప్రకటించిన ప్లేయర్లలో రోహిత్ శర్మ, ఆర్థిక పాండ్యాడ, విరాట్ కోహ్లీల స్థానం పదిలంగా ఉండగా, మరికొంత మంది ప్లేయర్లు అలవోకగా చోటు దక్కించుకున్నారు. మరి టాలెంట్ ఉన్నా టీమిండియా జట్టులోకి తీసుకోకుండా పక్కన పెట్టడంతో కొందరు అన్ లక్కీ ప్లేయర్లుగా మిగిలిపోవడం చర్చనీయాంశమైంది. అటువంటి వారిలో శుభ్‌మన్ గిల్ ఒకడు. టీ 20లో బెర్తు దొరుకుతుందని చివరి వరకూ ఎంతో నమ్మకంతో ఎదురు చూసిన టీమిండయా స్టార్, యంగ్ ఓపెనర్ శుభమన్ గిల్‌కు తీవ్ర నిరాశే ఎదురైంది. ప్రపంచ కప్ టోర్నీలో భారత్ తరపున ఆడే ప్రధాన జట్టులో చోటు దక్కలేదు. కేవలం అతిధి రోల్‌కే ( రిజర్వ్ ప్లేయర్ల లిస్ట్) ఆతడే పరిమితం కావాల్సి వచ్చింది. ఎవరైనా ఆటగాడు గాయపడితేనే తప్ప శుభమన్ గిల్‌కు టీ 20లో టీమిండియా తరపున ఆడే ఛాన్స్ దొరకని పరిస్థితిలో ఉన్నాడు. ఇక శుభమన్ భారత్ తరపున 14 టీ 20ల్లో 147 స్ట్రైక్ రేట్‌తో 335 పరుగులు చేశారు. అలాగే 100 ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ల్లో 3094 పరుగులు కొట్టాడు. అతడు ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నప్పటికీ పక్కన పెట్టారు. ఇక రుతురాజ్ గైక్వాడ్ విషయానికి వస్తే చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా నాయకత్వ బాధ్యతల్లో ఉన్నాడు. ఈ ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభమైనప్పటి నుండి బ్యాటింగ్‌లో చక్కటి ప్రదర్శన కనబరిచాడు. సెంచరీలతో జట్టుకు బలాన్నిచ్చేలా స్కోరును బలపరుస్తున్న గైక్వాడ్ టీ 20 ప్రపంచ కప్ కోసం పోటీ పడే టీమిండియా జట్టులో స్థానం దక్కక పోవడం షాకింగ్ కలిగించేదిగా తయారైంది. ఈ ఐపీఎల్ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగాను రుతురాజ్ కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శన చేసి 447 పరుగులు చేసినా వరల్డ్ కప్ జట్టులో మాత్రం చోటివ్వ లేదు. అలాగే లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ క్రికెట్ అభిమానులను అలరిస్తున్న కేఎల్ రాహుల్‌కు టీ 20లో చోటు ఇవ్వకుండా పక్కన పెట్టారు. ఈ సీజనులో అద్భుతంగా రాణిస్తున్నా సెలక్షన్ కమిటీ గుర్తించక పోవడం విమర్శల పాలవుతోంది. అయితే అతడికి పోటీగా ఉన్న సంజు శాంసన్‌కు మాత్రం స్థానం కల్పించడం విశేషం. కాగా చాలా కాలంగా ఇండియన్ జట్టులో కొనసాగుతున్న రవి బిష్ణోయ్‌ను టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా జట్టు తరపున తీసుకుంటారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. కుల్దీప్ యాదవ్‌తో కలిసి రవి బిష్ణోయ్ జోడీ కడతాడని ఊహించిన వాళ్లందరినీ సెలక్టర్లు నిరాశపరిచారు. అదేవిధంగా ముఖేశ్ కుమార్ జనవరిలో జరిగిన టీ 20 సిరీస్‌లో ఈ పేసర్ మంచి ప్రదర్శనే కనపరిచాడు. కానీ పేస్ బౌలింగ్ విభాగంలో కొన్నేళ్లుగా కొనసాగుతున్న వారికే సెలక్షన్ కమిటీ మొగ్గు చూపుతూ ముఖేశ్ కుమార్‌ను పక్కన పెట్టడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మార్గదర్శకాల మేరకు జట్లన్నీ ఈ నెల 25 లోపు తమ జట్లలో మార్పులు చేసుకునే వెసులు బాటు ఉంది. ఆతర్వాత జట్టులో ఏదైనా మార్పులు చేయాలని భావిస్తే క్రికెట్ కౌన్సిల్ ఈవెంట్ టెక్నికల్ కమిటీ నుండి అప్రూవల్ తీసుకోవాల్సి ఉంటుంది.




## ఉబర్ కప్‌లో భారత్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఊబర్ కప్ గ్రూప్ దశలో కెనడా, సింగపూర్‌ను మట్టి కరిపించ కార్వర్టర్స్‌లో బెర్త్ ఖాయం చేసుకున్న భారత యువ షట్లర్లు చైనాతో జరిగిన పోరులో మాత్రం ఓటమి పాలయ్యారు. చెంగ్డూలో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత్ 0-5 తేడాతో చైనా చేతిలో ఓటమిని మూటగట్టుకుంది. ఇది వరకే క్వార్టర్స్‌లో బెర్త్ ఖాయమైన ఈ టోర్నీలో భాగంగా చైనాతో పోరులో అష్మిత దాలిహా బరిలోకి దిగ లేదు. సింగిల్స్‌లో ఇషాణి బరువా 12-21, 10-21 తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్ చెన్ యు ఫీ చేతిలో చిత్తయింది. అన్మోల్ 9-21 ఒక సెట్ ముగియగానే కాలి గాయంతో వెనుదిరిగింది. తన్వీ శర్మను 7-21, 16-21 తేడాతో వాంగ్ జియు ఓడించింది. ఇక డబుల్స్‌లో ప్రియ-శృతి ద్వయాన్ని 13-21, 12-21 తేడాతో వరల్డ్ చాంపియన్స్ చెన్ కింగ్-జియా ఇ ఫాన్ జంట ఓడించింది.




## టి 20 వరల్డ్ కప్ ఆసిస్ కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

**హైదరాబాద్:** టీ 20 వరల్డ్ కప్-2024కు ఆస్ట్రేలియా తమ టీమ్‌ను ప్రకటించింది. క్రికెట్ ఆస్ట్రేలియా మొత్తం 15 మందితో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. కెప్టెన్‌గా మిచెల్ మార్ష్, అష్టన్‌అగర్, పాట్‌కమ్మిన్స్, టీమ్ డేవిడ్, నాథన్‌ఎల్లిష్, కామెరాన్‌గ్రీన్, జోష్‌హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మాక్స్‌ఎల్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిష్, మాథ్యూ వేడ్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపా ఉన్నారు. కాగా కొందరు సీనియర్లకు ఈ జట్టులో చోటు దక్కలేదు. ముఖ్యంగా స్వీఎన్ స్మిత్‌ను పక్కన పెట్టడంతో పాటు, మ్యాట్ షార్ట్, జేసన్ బెహ్రెన్‌డార్ఫ్, అరోన్ హార్డి, స్పెన్సర్ జాన్సన్, జేవియర్ బార్‌ట్‌లెట్‌నూ తప్పించారు. ప్రస్తుత ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున మ ఎరుపులు మెరిపిస్తున్న జెక్ ఫ్రేజర్ మైక్‌పైనా అంచనాలు తప్పాయి. అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ పాట్ కమ్మిన్స్ చేతికి పగ్గాలు ఇవ్వ లేదు. భారత్‌లో జరిగిన ఐసీసీ వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను ఛాంపియన్‌గా నిలిపిన పాట్ కమ్మిన్స్‌ను తప్పించి, క్రికెట్ ఆస్ట్రేలియా కెప్టెన్ డాషింగ్ మిచెల్ మార్ష్‌ను నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మహిళల టి 20లో భారత్ రెండో గెలుపు



**ఢిల్లీ:** బంగ్లాదేశ్ పర్యటనలో భారత మహిళల క్రికెట్ జట్టుకు రెండో విజయం లభించింది. బంగ్లాదేశ్‌తో రెండో టీ 20లో భారత మహిళల జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 19 పరుగులతో విజయం సాధించింది. బంగ్లాదేశ్‌లోని సిల్హాట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో హ్మాస్ ప్రత్ కౌర్ సేన 19 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బంగ్లా 20 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌట్ అయింది. రాధా యాదవ్‌కు మూడు, దీప్తి, శ్రుయాంకలకు రెండేసి వికెట్లు దక్కాయి. ముర్షిదా ఖాన్ 46 పరుగలతో టాప్ స్కోరర్ కాగా, భారత్ స్పిన్నర్లు రాధా యాదవ్ 3/19, శ్రీయాంక 2/24తో ప్రత్యర్థిని కట్టడి చేశారు. అనంతరం స్వల్ప ఛేదనలో భారత్ వర్షం వల్ల మ్యాచ్ ఆగిపోయే సమయానికి 5.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 47 పరుగులు చేసింది. అప్పటికీ ఇంకా భారీ వర్షం కురవడంతో మ్యాచ్ రద్దయింది. అప్పటికే రన్ రేట్ మెరుగ్గా ఉండడంతో భారత్‌ను విజేతగా నిర్వహకులు ప్రకటించారు.



## పారిస్ ఒలింపిక్స్‌కు ఏడుగురు భారత్ షట్లర్లు

**ఢిల్లీ:** మాజీ వరల్డ్ చాంపియన్ పీవీ సింధుతో సహా ఏడుగురు భారత్ షట్లర్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. మహిళల సింగిల్స్‌లో సింధు, పురుషుల్లోన హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్‌లు ఎప్పు డో తమ తమ బెర్తెలను ఖరారు చేసుకున్నా, కటాఫ్ డేట్ పూర్తి కావడంతో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) అధికారికంగా ప్రకటించింది. నిబంధనల ప్రకారం 2023 మే 1 నుండి 2024 ఏప్రిల్ 30 వరకూ సాగే ఒలింపిక్స్ సైకిల్‌లో డెడ్‌లైన్‌లోపు వరల్డ్ ర్యాకింగ్స్‌లో టాప్-16లో ఉన్న వారుపారిస్‌లో నిర్వహించే ప్రతిష్టాత్మక ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తారు. ఈ నేపథ్యంలో 12వ ర్యాంక్‌లో నిలిచిన సింధు, 9, 13 ర్యాంక్‌లు సాధించిన ప్రణయ్, లక్ష్య సేన్‌లు అర్హత సాధించారు. సూపర్ ఫామ్‌లో ఉన్న డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి జంట మూడో ర్యాంక్‌లో నిలిచి ఒలింపిక్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. కాగా, మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో జంట 13వ స్థానంతో జాక్‌పాట్ కొట్టేయగా, ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీకి నిరాశే ఎదురైంది. ఈ ఏడాది పేలవ ప్రదర్శన చేసిన కిడాంబి శ్రీకాంత్ కూడా అర్హత సాధించలేకపోయాడు. శ్రీకాంత్ గత టోక్యో ఒలింపిక్స్‌కూ దూరం కావడం, ఇప్పుడు కూడా ఒలిపిక్స్‌లో అర్హత సాధించక పోవడం విశేషం.

# వాణిజ్యం

# జిఎస్‌టి వసూళ్లు రూ.2.10 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, మే 1:** దేశంలో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల్లో ముఖ్యమైనదిగా జిఎస్‌టి పన్ను విధానం అని చెప్పుకోవచ్చు. వ్యాట్ స్థానంలో తీసుకురాబడిన జిఎస్‌టి వసూళ్లు ప్రతినెల పెరుగుతూ పోతున్నాయి. తాజాగా ఇది తన గత రికార్డులను తానే బద్ధలు కొట్టుకోవడం విశేషం. దేశంలోని వస్తు సేవల పన్ను వసూళ్లు తన గత అన్ని రికార్డులను బద్ధలు కొట్టి ఆల్ టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి. 2024 ఏప్రిల్ నెలలో జిఎస్‌టి వసూళ్లు తొలిసారిగా రూ.2 లక్షల కోట్ల మార్కును అధిగమించి రూ.2.10 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. దీంతో ఈసారి ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం చేకూరింది. పన్ను వసూళ్లలో ఇదొక కొత్త చారిత్రాత్మకమైనదిగా నిపుణులు చెబుతున్నారు. స్థూల ఆదాయం యేడాది ప్రాతిపదికన 12.4 శాతం పెరిగింది. రాబడుల తర్వాత నికర ఆదాయాన్ని పరిశీలిస్తే, యేడాది ప్రాతిపదికన 17.1 శాతం పెరిగి రూ.1.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇది గతయేడాది ఇదే నెలతో పోలిస్తే గణనీయమైన 12.4శాతం వృద్ధిని సాధించింది. దేశీయ లావాదేవీలు 13.4శాతం పెరగడం అద్భుతమైన పెరుగుదల కారణంగా చెప్పవచ్చు. కేంద్రవస్తువులు అండ్ సేవలపన్ను రూ.43,846 కోట్లుగా వెల్లడైంది. రాష్ట్ర వస్తువులు, సేవల పన్ను ,రూ.53,538 కోట్లుగా ప్రకటించబడింది. ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ దిగుమతి చేసుకున్న వస్తువులపై వసూలు చేసిన రూ.37,826 కోట్లతో సహా రూ.99,623 కోట్లుగా నమోదైంది. సెస్ దిగుమతి చేసుకున్న వస్తువులపై వసూలుచేసిన రూ.1008 కోట్లతో కలిపి రూ.13,260కోట్లుగా ఉంది. జిఎస్‌టి వసూళ్లు భారత ఆర్థిక వ్యవస్థ మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమైన హై-ఫ్రీక్వెన్సీ సూచికగా పరిగణించ బడతాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా కొనసాగుతున్న ప్రతికూలతల మధ్య దేశీయ ఆర్థిక వ్యవస్థ అంతర్లీన ఆర్థిక బలాన్ని రికార్డు స్థాయిలో పెరిగిన జిఎస్‌టి వసూళ్లు సూచిస్తున్నాయి.




## రూ.19 తగ్గిన వాణిజ్య సిలిండర్

**ముంబై, మే 1:** ప్రతి నెల మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు తమ గ్యాస్ విక్రయ ధరలను సవరిస్తుంటాయి. అంతర్జాతీయమార్కెట్లలో హెచ్చుతగ్గులకు అనుగుణంగా ఎల్‌పిజి సిలిండర్ల ధరలను మారుస్తుంటాయి. ఈ క్రమంలో ఎన్నికల వేళ వినియోగదారులకు స్వల్ప ఊరటను అందించే విధంగా తగ్గింపు ప్రకటన బుధవారం వచ్చింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర రూ.19 మేర తగ్గించబడింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో తగ్గిన రిటైల్ విక్రయ ధర రూ.1,745.50గా కొనసాగుతోంది. ఇదే క్రమంలో దేశంలోని ఇతర మెట్రో నగరాల్లో ధరలు గమనిస్తే, ముంబైలో రూ.1,698.50, చెన్నైలో రూ.1,911, కోల్‌కతాలో రూ.1,859గా కొనసాగుతున్నాయి. అమెరికాలో ముడిచమురు నిల్వలు పెరగడంతో పాటు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సంభావ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి పెరుగుతున్న ఆశావాదం కారణంగా వరుసగా మూడవ రోజు పడిపోయిన ప్రపంచ చమురు ధరల తాజా తగ్గుదలకు దోహదపడింది. గత నెలలో కూడా దేశంలోని చమురు కంపెనీలైన భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 19 కేజీల గ్యాస్ సిలిండర్లతో పాటు 5 కేజీల



ఫ్రీట్రేడ్ సిలిం డర్ల ధరలను తగ్గించాయి. వాస్తవానికి దేశంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ వ్యాపారులు వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌ల రేట్లు తగ్గడం కొంత సానుకూల అంశమని చెప్పుకోవచ్చు. దీనికి ముందు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ ప్రజలు రెండు విడతల్లో గృహ వినియోగ డొమెస్టిక్ సిలిండర్‌ల ధరలను తగ్గించింది. వాస్తవానికి ఇది చాలా కాలంగా సామాన్య ప్రజలు ఎదురుచూసిన తగ్గింపు.

## ప్రధాన రంగాల వృద్ధి 5.2శాతమే



**న్యూఢిల్లీ, మే 1:** భారత్‌లో మార్చి నెలలో ఎనిమిది ప్రధాన రంగాల వృద్ధి 5.2 శాతంగా నమోదైందని వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ఇది ఫిబ్రవరిలో 7.1శాతం నుంచి తగ్గడం విశేషం. అదే యేడాది ప్రాతిపదికన బొగ్గు, ముడి చమురు, ఉక్కు, సిమెంట్, విద్యుత్, ఎరువులు, రిఫైనరీ ఉత్పత్తులు, సహజ వాయువులతో కూడిన ఎనిమిది ప్రధాన రంగాల ఉత్పత్తి 2022-23లో 7.8శాతం నుంచి 2023-24లో 7.5శాతానికిచేరింది. ఉక్కు ఉత్పత్తి ఫిబ్రవరిలో 9.1శాతం నుంచి మార్చిలో 5.5శాతం తగ్గింది. అలాగే బొగ్గు ఉత్పత్తి 11.6శాతం నుంచి 8.7శాతానికి, సహజవాయువు 11.3 శాతం నుంచి 6.3శాతానికి తగ్గింది. ఫిబ్రవరిలో 9.1శాతంగా ఉన్న సిమెంట్ ఉత్పత్తి 10.6శాతం పెరిగింది. విద్యుత్ ఉత్పత్తి ఫిబ్రవరిలో 7.5శాతం నుంచి 8.0శాతం పెరగ్గా, రిఫైనరీ ఉత్పత్తుల ఉత్పత్తి ఫిబ్రవరిలో 2.6శాతం వృద్ధితో పోలిస్తే 0.3శాతం తగ్గింది. ఎనిమిది ప్రధాన రంగాలు దేశ పారిశ్రామికోత్పత్తి సూచి (ఐఐపి)కి 40.27 శాతం వాటా అందిస్తున్నాయి. మార్చిలో కోర్ సెక్టార్ అవుట్‌పుట్ నెమ్మదిగా పెరగడం వల్ల ఐఐపి సూచిక ప్రకారం, ఎనిమిది ప్రధాన పరిశ్రమల పారిశ్రామిక వృద్ధి కూడా తగ్గవచ్చని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

## ఫండ్స్ జాయింట్ ఖాతాలకు నామినీ తప్పనిసరి కాదు!

**ముంబై, మే 1:** సంయుక్తంగా నిర్వహించే మ్యూచువల్ ఫండ్ ఖాతాలకు నామినీ ఎంపికను కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఐచ్ఛికం చేసింది. ఈ పెట్టుబడి సాధనంలో ఇన్వెస్ట్ ప్రక్రియను మరింత సులభతరం చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే కమొడిటీ, విదేశీ పెట్టుబడుల పర్యవేక్షణకు ఒకే ఫండ్ మేనేజర్ ఉండడానికి ఫండ్ హౌస్‌లకు అనుమతించింది. సెబి ఏర్పాటు చేసిన వర్కింగ్ గ్రూప్ మ్యూచువల్ ఫండ్ నిబంధనలను సమీక్షించి, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ఇచ్చిన సిఫారుసనల ఆధారంగా ఈ నిర్ణయాలు వెలువడ్డాయి. పై రెండు సిఫార్సులపై సెబి విస్తృత సంప్రదింపులు జరిపింది. జాయింట్ హోల్డర్‌లకు నామినీ నిబంధనలసడలింపు ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు తెలిపారు. ఎవరైనా ఒకరికి జరగకూనిది జరిగిన సమయంలో నిధుల బదిలీ సహా ఇతర ప్రక్రియలు సులువవుతాయని వివరించారు. జీవించి ఉన్న సభ్యుడిని నామినీగా చేర్చడాన్ని ఈ నిబంధనల అవకాశం కల్పిస్తుందన్నారు. మ్యూచువల్‌ఫండ్ హోల్డర్లు నామినీని ఎంపిక చేయడం లేదా అవసరం లేదని తెలియచేయడాన్ని సెబి తప్పనిసరి చేసిన విషయం విదితమే. దానికి 2024 జూన్ 30ని గడువుగా విధించింది. లేదంటే గడువు తర్వాత నిధులను విత్‌డ్రా చేసుకోవడం కుదరదు. అయితే తాజా ఉత్తర్వుల్లో జాయింట్ అకౌంట్ హోల్డర్లకు మాత్రం మినహాయింపునివ్వడం వల్ల పై నిబంధనలను సడలించినట్లయింది. మరోవైపు గోల్డ్ ఇటిఎఫ్‌లు, సిల్వర్ ఇటిఎఫ్‌లు, కమొడిటీ మార్కెట్‌లో పాల్గొనే ఇతర ఫండ్‌ల వంటి కమొడిటీ మార్కెట్‌లో పాల్గొనే ఇతర ఫండ్‌ల వంటి కమొడిటీ ఆధారిత ఫండ్‌లకు ప్రత్యేక మేనేజర్‌ను నియమించడం ఐచ్ఛికం అని సెబి తెలిపింది. అలాగే ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్స్ నిర్వహణకు సైతం విధిగా ఫండ్ మేనేజర్‌ను నియమించడం తప్పనిసరి కాదని తెలిపింది. దేశీయ విదేశీ/కమొడిటీ ఫండ్ల కోసం ఒకే మేనేజర్ ఉండడం వల్ల నిర్వహణ వ్యయం తగ్గుతుంది.

## యుపిఐ లావాదేవీలు రివర్స్‌గేర్

**న్యూఢిల్లీ, మే 1:** దేశంలో వేగంగాపెరుగుతున్న యుపిఐలావాదేవీ ఈయేడాది ఏప్రిల్‌లో నెల ప్రాతిపదికన స్వల్పంగా తగ్గాయి. మార్చి నెలతో పోలిస్తే గతనెలలో యుపిఐ లావాదేవీలు సంఖ్యాపరంగా ఒకశాతం, విలువ పరంగా 0.7శాతం తగ్గాయి. సమీక్షించిన నెలలో మొత్తం రూ.19.64లక్షల కోట్ల విలువ లావాదేవీలు నమోదవగా, అంతకుముందు నెలలో 19.78 లక్షల కోట్లుగా ఉన్నాయి. సంఖ్యాపరంగా 1,330 కోట్ల లావాదేవీలు జరిగాయి. మార్చిలో 1,344 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. అయితే వార్షిక ప్రాతిపదికన యుపిఐ లావాదేవీలు పెరుగుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా డిజిటల్ వినియోగం వృద్ధ సాధిస్తుండడం, యుపిఐ నిర్వహణలో ఉన్న సౌకర్యం ఇందుకు కారణం. గతేడాదితో పోలిస్తే ఏప్రిల్‌లో యుపిఐ లావాదేవీలు సంఖ్యాపరంగా 50శాతం, విలువలో 40శాతం పెరిగాయి. ఐఎంపిఎస్ లావాదేవీలకు సంబంధించి మార్చితో పోలిస్తే ఏప్రిల్‌లో విలువపరంగా 7శాతం, సంఖ్యాపరంగా 5శాతం తగ్గాయి.

## కోటక్ బ్యాంకు డైరెక్టర్ రాజీనామా..

**ముంబై, మే 1:** దేశంలోని అగ్ర ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజంగా కొనసాగుతున్న కోటక్ మహీంద్రా బ్యాంకు ప్రస్తుతం ఊహించని చిక్కులతో సతమతమవుతోంది. గతవారం రిజర్వ్ బ్యాంకు ఐటి సెక్యూరిటీ విఫలంపై కఠిన చర్యలతో బ్యాంకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజాగా కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణన్ వెంకట్ సుబ్రహ్మణియన్ రాజీనామా చేశారు. బ్యాంకు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ తక్షణమే అమల్లోకి వచ్చేలా రాజీనామా చేసినట్లు స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్స్ ప్రకారం వెల్లడైంది. దాదాపు 30యేళ్లుగా బ్యాంకుతో కలిసి పనిచేసిన మణియన్ జనవరిలో మేనేజ్‌మెంట్ రీజిగ్‌లో ఎలివేట్ అయ్యారు. తాను ఫైనాన్స్ రంగంలో ఇతర అవకాశాలను అన్వేషిస్తున్నందున కోటక్ మహీంద్రా బ్యాంకు నుంచి వైదొలగాలని నిర్ణయించినట్లు, కంపెనీ బోర్డు నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మణియన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారణాసి పూర్వ విద్యార్థి, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ, ముంబైలోని జమ్నాలాల్ బజాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ నుంచి ఆర్థిక నిర్వహణలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అలాగే కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్ పూర్తి చేశారు. ప్రస్తుతం కోటక్ మహీంద్రా బ్యాంకులోని పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ బ్యాంకు షేర్లపై కనిపించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను రూ.1,800గా బ్రోకరేజ్ నిర్ణయించింది. బ్యాంకు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శాంతి ఏకాంబరం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీలను పర్యవేక్షిస్తారని, బ్యాంకు కొత్తగా




నియమితులైన ఎండి, సిఇఒ అశోక్ వాస్వానీ హోల్‌సేల్, కమర్షియల్ అండ్ ప్రైవేట్ బ్యాంకులను పర్యవేక్షించనున్నారని తెలుస్తోంది. బ్యాంకుతో కలిసి సుదీర్ఘంగా 29యేళ్ల మణియన్ పని చేయడాన్ని వాస్వానీ ప్రశంసించారు.

## క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ టాక్స్ తగ్గింపు

**ముంబై, మే 1:** ప్రతి 15 రోజులకు ఒకసారి కేంద్రప్రభుత్వం విండ్‌ఫాల్ టాక్స్ రేట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే నెల మొదటి తారీఖున ఎన్నికల తరుణంలో తగ్గింపుల ప్రకటన కార్పొరేట్ కంపెనీలకు పెద్ద ఊరటను ఇచ్చే అంశంగా కొనసాగుతోంది. దేశీయంగా ఉత్పత్తి చేసే ముడిచమురుపై విండ్ ఫాల్ టాక్స్‌ను కేంద్ర ప్రభుత్వం టన్నుకు రూ.9,600 నుంచి రూ.8,400కి తగ్గిస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. ఇది ప్రత్యేక అదనపు ఎక్సైజ్ డ్యూటీ రూపంలో దేశంలో విధించబడుతోంది. అంతకుముందు ఏప్రిల్ 16న ప్రభుత్వం ముడి చమురుపై విండ్‌ఫాల్ టాక్స్‌ను మెట్రిక్ టన్నుకు రూ.6,800 నుంచి రూ.9,600కి పెంచిన విషయం విదితమే. ఏప్రిల్ 4న ప్రభుత్వం పెట్రోలియం క్రూడ్‌పై విండ్‌ఫాల్ పన్నును మెట్రిక్ టన్నుకురూ.4,900నుంచి రూ.6,800కి పెంచింది. అంతకు ముందు మార్చి 15, 2024న దేశీయ ముడి చమురు అమ్మకాలపై విండ్‌ఫాల్ పన్నును ఆర్థిక మంత్రిత్వ శాఖ టన్నుకు రూ.4,900గా నిర్ణయించిన విషయంవిదితమే. ప్రస్తుత నోటిఫికేషన్ ప్రకారం డీజిల్, పెట్రోల్, విమానఇంధనం ఎగుమతిపై జీరో పన్నును కొనసాగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. కొత్త రేట్లు మే 1 నుంచి అమల్లోకి వచ్చాయి. జులై 1, 2022న భారత ప్రభుత్వం తొలిసారిగా విండ్‌ఫాల్ లాభాలపై పన్ను విధించే దేశాల జాబితాలో చేరింది. గత రెండు వారాల చమురు ధరల సగటు ఆధారంగా ప్రతి పదిహేను రోజులకు పన్ను రేట్లను కేంద్ర ప్రభుత్వం సమీక్షిస్తుందని తెలిసిందే.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14